ఆంధ్రభూమి

సర్వవిషయములను చర్చించు
సచిత్రాంధ్ర మాసపత్రిక.

స్థాపితము ౧౯౩౩.
సాలుచందా 1-8-0.

సంపాదకుడు :
ఆండ్ర శేషగిరిరావు, బి.ఏ.

సంపుట : ౭.　　బహుధాన్య, కార్తికము : నవంబరు, 1938.　　సంచిక : ౪.

ఆంధ్రరాష్ట్రము : ఆంధ్రరాష్ట్ర రాజధాని

శ్రీ కె. సంతానం సంతాపము

మద్రాసు ఆంధ్రరాష్ట్రరాజధాని కావలయునని మొన్నటి ఆంధ్ర మహాసభ తీరుమానించుటతో తమిళులకు గంగవెఱ్ఱులు ఎత్తియుండుట గతమాసపు సంపాదకీయమున తడివియుంటిమి.

ఈగంగవెఱ్ఱులు ఎత్తుట తమిళులలోని బాధ్యత ఎఱుగని సామాన్యులకేకాదు బాధ్యతగల మహానాయకులకు కూడ.

నిన్న మొన్నటి వరకును ఇండియన్ ఎక్స్ప్రెస్ పత్రికకు ప్రధాన సంపాదకులుగా ఉండినవారును - ప్రస్తుతము తంజావూరు, తిరుచనాపల్లి జిల్లాలతరఫున సెంట్రల్ అసెంబ్లీలో ప్రతినిధులుగా ఉన్న కాంగ్రెస్‌నాయకులును అయిన శ్రీ కె. సంతానమునకుకూడ ఈ రీతిని గంగవెఱ్ఱులు ఎత్తియుండుట శోచనీయము.

ఈ శ్రీ సంతానము 'ఇండియన్ ఎక్స్ప్రెస్' పత్రికకు సంపాదకులుగా ఉన్నంతకాలమును ఆ పత్రిక ఆంధ్రోద్యమమునకు ప్రతికూలముగానే ఉండినది. వారు సంపాదకత్వమును విరమించుకొనిన ఇటీవల ఆపత్రిక ధోరణి కొంతవరకు మారినది; ఇపుడు ఆపత్రిక కొంతకు కొంత ఆంధ్రోద్యమమునిన అనుకూలభావమునే ప్రదర్శించుచున్నది.

దీనినిబట్టి పైకి ఎన్నిచెప్పినను శ్రీ కె. సంతానము ఆంతర్యములో ఆంధ్రోద్యమప్రతికూలుడగుట ముమ్మాటికి నిశ్చయమగుచున్నది.

కాగా అతడు అక్టోబరు ౧౩-వ తేదీని తిరుచునాపల్లిలో ఉపన్యసించుచు 'ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రమును కోరుచున్నారు. వారి ఈ కోరికకు నేను అంగీకరించుచున్నాను; వారి ఈ కోరికను నేను బలపఱచియున్నాను కూడ.' అని పలికిన మాత్రమున వానిని ఏ ఆంధ్రుడు నమ్మగలుగును ?

నమ్మలేడు. ఏ ఆంధ్రుడును నమ్మలేని ఇట్టి పలుకులను చెప్పుట యేకాదు ఆతడు ఏయాంధ్రునకును --ఏయాంధ్రునకును అననేల--న్యాయప్రియుడైన ఏజాతివ్యక్తికిని సమ్మతము కాజాలని పలుకులను కూడ పలికినాడు :

'మద్రాసు ఆంధ్రరాష్ట్రభాగము కావలయునని ఆంధ్రులు కోరుచున్నారు. మద్రాసునగరమున విశేషప్రజలు తమిళులే కావున ఈ విషయమున ప్రజాసమ్మతి తీసుకొనవలయును.'

మద్రాసు నగరమున విశేష ప్రజలు తమిళులట !—

ఈమాట చెప్పుటకు అతనికిగల ఆధారము గవర్నమెంటువారి జనా

భాలెక్కలు. ఆలెక్కలు తయారుచేయుటలో అరవ ఆఫీసర్ల హస్తలాఘవ మెంతయుండినదో అతనికి అక్కరలేదు.

గుండారుకట్టు కట్టిన ఆంధ్రులను అందఱిని ఎన్యూమరేటర్లు అరవలలో జమకట్టుటకు పడిన తాపత్రయము అతనికి అక్కరలేదు.

ఎన్యూమరేటరు భోగట్టా అరవములో చేయగా మర్యాదకొఱకును, తెనుగు తెలియని ఎన్యూమరేటరు సౌకర్యముకొఱకును అరవములోనే జవాబుచెప్పిన దోషమునకు ఆంధ్రులను అరవలలో చేర్చిన ఎన్యూమరేటర్ల అవజ్ఞత, అన్యాయము అతనికి అక్కరలేదు.

అతనికి కావలసినది అంతయు మద్రాసుమందలో అరవలు విశేషముగా ఉండియుండుటయే. మద్రాసులో అరవమంద విశేషమను ధీమాతో అతడు ప్రజాసమ్మతిని కోరుచున్నాడు.

ఈప్రజాసమ్మతి అనునది హిట్లర్‌నియంత పొగరుబోతుతనముచే యూరప్‌లో ప్రబలముగా ఆచరణకు వచ్చిన అంటుజాడ్యము. దానిని మద్రాసుకు రప్పింప సంతానము వాంఛించుచున్నాడు.

ఆ అంటుజాడ్యమునకు ఆంధ్రులు అడలిపోవువారుకారని అతడు గుర్తింపవలసియున్నది. ఈవిషయమున అతనికి ఆంధ్రనాయకసత్తముడు శ్రీ వేమవరపు రామదాసుపంతులు సముచితమగు సమాధానము ఇచ్చియున్నాడు :

‘ఆంధ్రులు కోరునది ఉత్తర మద్రాసు భాగము. ఆభాగమున ఆంధ్రులే అధికసంఖ్యాకులుగా ఉన్నారు. అచ్చట ప్రజాసమ్మతికి ఏర్పాటు చేసినచో ఆంధ్రులకు ఎట్టి అభ్యంతరముకాని ఉండజాలదు.’

మద్రాసు అరవలది అనుటకు సంఖ్యాధిక్యమే కాక మరికొన్ని కారణములనుకూడ సంతానము ఎత్తిచూపుచున్నాడు :

‘మైలాపురమునందును, తిరువళిక్కేణి యందును గల దేవాలయములలో తమిళ శిలాశాసనములుగలవు. కావున ఆభాగములు అరవలవి. తమిళులు ప్రస్తుతము మౌనముగా ఉన్నంతమాత్రమున వారి వాదము పరాస్తమైనదని ఆంధ్రులు భావింపకూడదు. ఆంధ్రులకోరిక సబబైనదిగా నుండవలయును.’

ఆంధ్రులకోరిక సబబైనదిగానే ఉన్నదని శ్రీ సంతానము గుర్తింపవలసియున్నది. మద్రాసులో ఆంధ్రులు కోరుభాగమునకు తిరువళిక్కేణి, మైలాపూరు గ్రామములు అవతల ఉన్నవి. అవి వారు కోరిన ప్రదేశములోనివి కావు.

కాని ఈసందర్భమున శ్రీ సంతానమునకు ఒకసంగతిమాత్రము చెప్పవలసియున్నది. తమిళశిలాశాసనముల ఉనికిచేతనే తిరువళిక్కేణి, మైలాపురములు అరవవారివి అయితే దాదాపు రెండుశతాబ్దులు తంజావూరు, మధుర నగరములు రాజధానిగ తమిళదేశమును పరిపాలించిన ఆంధ్రనాయకరాజులు తమిళదేశమున ఆయాతావులయందు వెలయించిన ఆంధ్ర శిలాశాసనములను బట్టి ఆయాతావులు ఆంధ్రులవి అనవలసినదేనా ? ఈ విషయమును ఒకపరి గుర్తించినచో శ్రీ సంతానము తనవాదము ఎంత నిస్సారమైనదో, ఎంత నిలవచాలనిదో తెలిసికొనగలడు. ఇట్టి తాటోటువాదములతో, తాటదూటపు వాక్యములతో స్థిరమైనది, చిరంతనమైనది అయిన ఆంధ్రులకు మద్రాసుమీదగల హక్కును త్రోసిపారవేయజూచుట శ్రీ సంతానమువంటి బుద్ధిమంతునకు తగినదికాదు.

తిరుచనాపల్లిలో ఇట్లు వాదించి అతడు అంతతో ఆవిషయమును విరమించలేదు. అక్టోబరు 15-వ తేదీని తంజావూరులో ఉపన్యసించుచు మరల ఈ విషయముమీదికి తనదృష్టిని మరలించినాడు.

అక్కడి అతని సుభాషితములు :

‘ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్రవాంఛ సముచితమైనదే. కాని విభాగవిషయమున వారు పడుచున్న తొందర, చూపుచున్న ఆతురత నాకు సమ్మతముకాదు. ఆంధ్రులు ముందుగా విడిపోయి కేరళ, కన్నడ రాష్ట్ర విభాగవిషమసమస్య తమి

ళనాడు నెత్తిని రుద్దుట పాడికాదు. అదియునుగాక ఇప్పుడే ఆంధ్రరాష్ట్ర రాజధాని సమస్యను లేవనెత్తుట, అందును మద్రాసును ఆంధ్రరాష్ట్రరాజధానిగా కోరుట అన్యాయము !'

శ్రీసంతానమునకు ఆంధ్రులపై, ఆంధ్రసమస్యలపై, ఆంధ్రరాష్ట్ర నిర్మాణముపై, ఆంధ్రరాష్ట్రరాజధానిపై ఎట్టి భావములు ఉన్నవో ఇప్పటికైన ఎల్లరకు ఆకళింపునకు వచ్చినదా ?

ఆంధ్రరాష్ట్ర రాజధాని సమస్య ఇప్పుడప్పుడే లేవనెత్తకూడదట! దానికి ముహూర్తము ఎప్పుడు వచ్చునో? తమిళుల సౌరమాన పంచాంగము ప్రకారము తిథి వార నక్షత్ర యోగ కరణములు విచారించి— రాహుకాలములు సమీక్షించి ఆతడు ముహూర్త నిశ్చయము చేసి అప్పటినుంచి ఆంధ్రరాష్ట్ర రాజధాని సమస్య లేవనెత్తుడని ఆంధ్రులకు శ్రీముఖము పంపును కాబోలును! అంతవఱకు ఆంధ్రులు వేచియుండవలయునని శ్రీ సంతానము గిఱి.

ఇంతకును మద్రాసును ఆంధ్ర రాజధానిగ కోరుట మఱియు అన్యాయమట! ఆంధ్రులు ఏది కోరినను అన్యాయముగనే యుండును! ఉద్యోగపదవులన్నియు ఊచముట్టుగ దోచుకొనియున్న, దోచుకొనుచున్న అరవలకు ఆంధ్రులు ఏమి కోరినను అన్యాయముగనే ఉండును! వెంటనే విడిపోవకోరుట అన్యాయము, మద్రాసులో భాగము కోరుట అన్యాయము—మద్రాసులో భాగముకోరక, అరవలు పృథక్ చేయువఱకు విడిపోక ఉండుచో శ్రీ సంతానము ఆంధ్రులకు న్యాయపరులని యోగ్యతాపత్ర మీయగలడు. కాని ఆతని యోగ్యతాపత్రముకొఱకు ఆంధ్రులలో వెఱ్ఱివారుకూడ వేచియుండునట్లు కనిపించదు.

ఆంధ్రులు ముందుగా విడిపోయి కేరళ, కన్నడ రాష్ట్రవిభాగవిషమసమస్య తమిళనాడు నెత్తిని రుద్దుట పాడికాదట! తమిళుడైన శ్రీ రాజగోపాలాచారి తనను తండ్రితో పోల్చుకొని; ఆంధ్ర, కేరళ, కన్నడులను పిల్లలతో పోల్చియున్నాడు. పిల్లలలో మేజరైనవాడు సమష్టి కుటుంబమునుండి విడిపోదలంచినచో అభ్యంతరపెట్టుటకు తండ్రికి ఎట్టిహక్కును లేదు. చీమిడిముక్కు చిన్నపిల్లడు పెద్దవాడై పెళ్లాడువరకు పెద్దపిల్లవానినికూడ సమష్టి కుటుంబములోనే ఉండమనుట దురుద్దేశములకు కారణమగునదియే కాని అన్యముకాదు. అన్ని సుఖములు తండ్రియే అనుభవించుచు, ప్రాజ్ఞతవచ్చిన పిల్లల విడిపోవుటను నిరోధించుచు వ్యవహరించు కుటుంబమున పిల్లలకు సుఖమెక్కడనుండును ? పిల్లలకు సుఖములేక పోయినను సుఖసుఖాన ఆపిల్లలను తండ్రి వదలడు. మద్రాసురాజధానిలో అబ్బలస్థితిలోఉన్న అరవల విషయముకూడ నంతియే. కావుననే మద్రాసురాజధాని అబ్బలజాతికి చే
దిన శ్రీ సంతానము విభాగవిష
యమున ఆంధ్రుల తొందర అన
చితమైనదని, ఆంధ్రుల ఆతుర
అన్యాయమైనదని అనుచున్నాడు
కేరళ, కన్నడరాష్ట్రశిశువులు కళ్లు
తెఱచి ఉంగలుత్రావి ఒళ్లుచే
ప్రత్యేక రాష్ట్రముకొఱకు పోర
పెట్టువరకు ఆంధ్రులు అరవలతో
పాటు అఘోరించుచు జాయింట
కుటుంబములో జావడమై యుండుట
శ్రీ సంతానము ఈప్సితార్థము.

అబ్బలైయున్న అరవలు ఇ
లాగా రాజధానిలోని అన్ని అధిక
రములు తామే ఆపోశనముపట్టి
అన్ని ఉద్యోగములు తమకే ఊర్
తపఱచుకొని యథారీతిని కులుకుచ
సర్వసుఖములు, సమస్తసౌకర్య
ములు తామే అనుభవించవచ్చు
ను. విభాగదుర్దినమును ఎంత క
లము నెట్టివేయగలిగిన ఈ అర
అబ్బల కంతమంచిది.

కావుననే శ్రీరాజగోపాలాచా
ఒకవంక, శ్రీసంతానము ఒకవం
ఆంధ్రులకు వేగిరపడవద్దు, వేగి
పడవద్దు అనియు, సర్వమును స
జేయు కాలమూర్తియే సర్వమ
కలగజేయుననియు ఉపదేశము
వెంట ఉపదేశములు చేయ
చున్నారు.

ఆంధ్రులు ముందుగా విడిపో
యి కేరళ, కన్నడ రాష్ట్రవిభా
విషమసమస్య తమిళనాడు నెత్తి
రుద్దుట పాడికాదను ఉపదేశమున
శ్రీ సంతానము అక్టోబరు 15-

దీరాత్రి తంజావూరు తిలక్ మైదా ములో ఉద్గార మొనర్చినాడు.

ఆనాటి మధ్యాహ్నమే మద్రా లో బొబ్బిలిరాజావారి రాజభవ మున జస్టిస్ పార్టీ వారు సమావేశ ు మద్రాసు రాజధానిని భాషాప్ర యుక్తకములగు రాష్ట్రములక్రింద ంటనే విభజన చేయవలయునని ు, మద్రాసును ఆంధ్ర తమిళ ాష్ట్రములకు రాజధాని చేయవల యుననియు తీరుమానించిరి.

ఆంధ్రరాష్ట్రనిర్మాణవిషయము వేగిరపడవలదని ఉపదేశించు శ్రీ సంతానమ్మునకు—

ఆంధ్రులు మద్రాసును రాజ ాన్ని నగరముగ కోరుట అన్యాయ ను శ్రీ సంతానమునకు—

మైలాపూరు, తిరువళిక్కేణి ేవాలయములలోని తమిళశిలా ాసనములను బట్టి, నగరమునం తమిళుల సంఖ్యాధిక్యమును ట్టి మద్రాసు అరవలదని వాదిం ు సంతానమునకు—

జస్టిసుపార్టీవారి ఈ తీరుమా ము కొరడాదెబ్బ అయినది.

గుగ్గిలముపడ్డ అగ్నివలె ఒక్క ారి భగ్గుమని శ్రీసంతానము తిరు త్తురై పూండిలో అక్టోబరు 18-వ ేది మంగళవారమునాడు ఇట్లు ెండిపడినాడు :

'మద్రాసులో కాంగ్రెస్ గవ ్నమెంటు వచ్చిన తరువాతనే ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణవాంఛ ప్రబలము అగుట శోచనీయము. బొబ్బిలిరాజాయు, జస్టిస్‌పార్టీలోని ఇతర ఆంధ్రనాయకమహాశయులును రాజ్యాఖలీనము తమహస్తగతమై యుండగా ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణవిషయమై ప్రస్తావించనేలేదు. వారు వారి ఉద్యోగపదవులను అంటిపెట్టుకొనియుండిరి. ఇపుడు ఆ ఉద్యోగములు ఊడిపోగా వారు అతృప్తులు, అసూయాపరులు అయి ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణ విషయమై పట్టుపట్టుచున్నారు.'

దీని అర్థమేమి? ప్రధానామాత్యపదవి పోవుటచేతనే బొబ్బిలిరాజాయు, ఆంధ్రులకు ప్రధానామాత్యపదవి రాకపోవుటచేతనే ఆంధ్రప్రజలును ప్రస్తుతము ఆంధ్రరాష్ట్రాందోళన చేయుచున్నారని కదా!

ఉద్యోగవాంఛచేతనే ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రాందోళన ప్రస్తుతము లేపినారను భావము లోకమునకు కలిగింప తమిళనాయకులు తంటాలు పడుచున్నారు. తంటాలు పడుటయేకాదు – కలిగించియే యున్నారు. కలిగించియే ఉండకపోయినచో పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు పటేల్ అంతవాడు ఆంధ్రరాయబారులను మీకు ప్రత్యేక రాష్ట్రము హెచ్చు మంత్రిపదవులకొఱకా అని ఉపాలంభించునా? శ్రీ రాజగోపాలాచారి ఉపదేశము ఆంధ్రోద్యమును ఉద్యోగవాంఛాజుష్టముచేయవద్దని – శ్రీసంతానము నిర్దేశము ఆంధ్రోద్యమప్రస్తుతతీవ్రత ఉద్యోగభంగద్వేషముచేతనే అని.

ఇట్టి తప్పుడు ప్రచారముతో లోకులదృష్టిలో ఆంధ్రోద్యమమును లోకువపఱచు లోతైన ఆలోచన అరవనాయకులకు ఉన్నది. కావున ఆంధ్రులు జాగరితులై ఉండవలెను. అట్టు, పిట్టు కాజేయుచున్న ఆసాదివాడు రవ్వ, రట్టు గంగానమ్మపాలు చేయునట్లు ఉద్యోగములు, అధికారములు అన్నియు తమ పిడికిట పెట్టుకొనియున్న అరవలు ఆంధ్రులను రవ్వ, రట్టు పాలుచేయుచున్నారు. శ్రీ సంతానము ఇదియొక పనిగ పెట్టుకొనినట్లు కనిపించుచున్నది.

ఆంధ్రరాష్ట్రవిషయమై, ఆంధ్రరాష్ట్ర రాజధాని విషయమై శ్రీసంతానము ఎంతగ సంతాపించినను ఇక లాభములేదు. అచిరకాలముననే ఆంధ్రరాష్ట్ర మేర్పడగలదు; దానికి మద్రాసే రాజధానియు కాగలదు.

ఈలోగా ఆవిషయమై శ్రీసంతానమువంటివారు సంతాపించుట పట్టరాని తమకడుపు ఉబ్బును బయలుపఱచుటయే యగును.

ఇట్లు కడుపు ఉబ్బుతో కళపెళయగుట్కకంటె సంతానమువంటి అరవలు జగన్నాథస్వామి రథమువలె సాగుచున్న ఆంధ్రోద్యమరథపు త్రాటిని లాగుటలో ఆంధ్రులతో చేతులు కలుపుట భారతదేశమున వివిధజాతి సామరస్యమును కూర్చుటయగును.

Saraswata Niketanam,
VETAPALEM.

ఆహవపతాక మెత్తుమీ యాంధ్రపుత్ర!

రచయిత :

కొమరవోలు వెంకటసుబ్బారావు, బి. ఏ.

౧

సీ. పండ్రెండు దేశాల పలుకుఁబళ్లకు మానికమ్ము నిన్నన్న తెన్గమ్ము పలుకు,
ఆర్యర్షిగోత్రమర్యాదలం జవదేరి పూతమైనది నీదు జాతి ప్రోది,
దునక పండును వీసమునకు రూకగునట్లు పంటపైరుల నీదు భాగ్యసీమ,
గౌతమీప్రభృతిసాగరవధూటులకు నర్తనశాల నీవున్న తెనుఁగు నేల

గీ. యేల నీవిట్లు పోడిమి మాలి తిరుగ
నేల యన్యుల యెదుట నీ కేలుసాపఁ
బరులు నీహక్కు నీకీయ వనర నేల,
యాహవపతాక మెత్తుమీ యాంధ్రపుత్ర !

౨

గీ. ఆంధ్రజాతీయగీతారహస్యసమితి
నోటి మాటలు వాడుకనుడులు నీకు,
నాంధ్రశౌర్యగానామృత మాడుఁకొన్న
బడలికలు దీర్చు దివ్యాసవంబు నీకు.

౩

సీ వనధులేడింటి కావల మంచు గుహలందు కునుకు దయ్యాలు మేల్కొనెడి దాఁక
మనసులోని భ్రమప్రమాదమాంద్యము వాసి జ్ఞానభానోదయం బైన దాఁక,
తుంగభద్రానదీతోయమ్ము మర్మరధ్వనుల రాయలనాడు వినెడి దాఁక,
తెనుఁగుబాసను బట్టుకొనినట్టి పెనుచీడ మొదలంట నణగారి పోవుదాఁక

గీ. స్వేచ్ఛ రెక్కలు విప్పి వ్యాపించు దాఁక
పారతంత్ర్యపిశాచంబు పారు దాఁక
దేశదారిద్ర్య మెల్లను తీరు దాఁక
నెత్తిన పతాక డింపకోయీ ! కుమారా!

౪

గీ. తెలుఁగు వారల కీర్తిచంద్రికలఁ బట్టి
త్రావి దగ దీర్చికొను చకోరమవు నీవు,
తెలుఁగు వారల సాహసోత్తేజములను
దలఁచి దివమేని క్రుంగింపఁగలవు నీవు.

౫

సీ. అఖిలమ్ము త్యజియించి యైహికమ్ము జయించి యాత్మ నర్పించు మహర్షి దలఁచి
తంత్రీధ్వనుల భారతక్షోణి మ్రోయించిచన్నట్టి వైణికాచార్యు దలఁచి,
అంత ద్వీపాంతఖండాంతరాంతము లందు తనకీర్తి నాటు వేదాంతి దలఁచి,
దేశసేవాత్యాగదీక్షావిధులఁ జేసి ఖ్యాతి నొందిన విశ్వదాతఁ దలఁచి,

గీ. కూడు లేకేడ్చు బీదలఁగోడుఁ దలఁచి,
పరుల కెగుమతి యగు తెన్గుపైఁడి దలఁచి,
నేఁడు గాకున్న వచ్చెడు కీడుఁ దలఁచి,
యాహవపతాక మెత్తుమీ యాంధ్రపుత్రి!

౬

సీ. రాజరాజనరేంద్ర రత్నరాజికిరీటదివ్యదీధితులలో దేలివచ్చి,
శ్రీనాథకవిరాజు చేసిన మంగళాశీర్వచనంబుచేఁ జెన్ను మిగిలి,
కృష్ణరాయల దివ్యకీర్తిసుధాశరచ్చంద్రికాతతుల నైశ్వర్య మొనసి,
చేమకూరకులానఁ జిన్ని ముచ్చటలతో నవనాగరికపుఁ జందములు దెలిపి,

గీ. కలికితనమున విలసిల్ల వలసినట్టి
భాగ్యవీచుల నూగాడ వలసినట్టి
తెలుఁగునకుఁ బట్టినట్టి దుస్థితినిఁ దలఁచి
యెత్తిన పతాక డింపకోయీ! కుమార!

౭

గీ. కలదు నీలోన లోలోనఁ దెలుఁగుఁదనము
కలవు వెలలేని తులలేని తలఁపులెన్నొ
కలదు కడివోని సుడివోని కడిమిపెంపు
నీ వొనర్పఁగ రాని దింకేమికలదు!

౮

మ. సకలోర్వీవలయాధినాథఘనశీర్షస్థాపితస్ఫూర్తిమ
న్మకుటాంశుప్రతిబింబితాంఘ్రియయి యాంధ్రశ్రీ విరాజిల్లెఁదా
నొకనాఁ డయ్యది నేఁటి కిక్కరణి స్వాప్నోదంత మైపోయె నాం
ధ్రకుమారా! యిఁక నారిపోనిదగు జ్యోత్స్నాజ్యోతి వెల్గింపుమా!

౯

చ. తనరఁ బ్రయత్న మప్రతిహతమ్ముగ దేవత లెల్ల నీకు దీ
వనల నొసంగినారలు; శుభమ్ము ఫలించు నటంచు భావిసూ
చనలును దోఁచుచున్నయవి; సార్వజనీనమనోబలమ్ము నిన్
వెనుకొని వచ్చుచున్నయది; నిక్కము పుత్రి! జయమ్ము నీకగున్.



శ్రీ కూచి నరసింహం పంతులు గారు

“నాపత్రాలు పఱచిన చిన్న గది. అందు శుభ్రముగ వెల్ల వేసిన గోడలపై శ్రీరామచంద్రమూర్తి యొక్కయు, శ్రీ వివేకానందుని యొక్కయు, శ్రీ గౌరాంగ దేవుని యొక్కయు పటములు. ఒక గోడపై మరల ప్రత్యేకముగ “శిష్య పరమాణువు” దేవరపల్లి కృష్ణ శాస్త్రి వ్రాసిన పద్యముతో గౌరాంగ దేవుని చిత్రపటము. కృష్ణాజినము పరచిన పడకకుర్చీపై పద్మాసనమువైచుకొని, చేత తులసితావళము త్రిప్పుచున్న కూచి నరసింహముపంతులవారు నాకు ప్రథమ సందర్శనమున గోచరించిన దృశ్యము లివి. ఆముఖమండలమున శాంతరసము మూర్తీభవించియున్నది. విశాలములగు నాకన్నుల నుండి శ్రీరామచంద్రుని పాదారవిందముల నభిషేకించు బాష్పధార లెంత సమృద్ధిగఁ బ్రవహించియుండునో! పచ్చని దబ్బపండువంటి దేహచ్ఛాయతో పద్మాసనము వైచుకొని కూర్చున్న వారిని చూడఁగనే రామకృష్ణమఠమందలిసన్న్యాసులు జ్ఞప్తికి వచ్చిరి, కాని ప్రాకృత పురుషు లెవ్వరును జ్ఞప్తికిరాలేదు ఆగదియందు మందపవనముల వలె నొకవిధమగు పవిత్రత, భక్తి సౌరభ్యము సంచరించుచుండెను.”

జ్యోతిషశాస్త్రమున జాతకభాగమున సాటిమేటిలేని పండితప్రకాండుడు.

కీ. శే. శ్రీధర వెంకయ్య

తన 83 ఏండ్ల జీవితకాలములో
64 ఏండ్లు షష్టిఘడియలు జ్యోతిషశాస్త్ర
గోష్ఠిలో నిమగ్నుడై జాతకభాగశాస్త్ర
మున నిష్ణాతుడైన సిద్ధాంతి జీవిత కథ.

రచయిత :

చాగంటి అన్నప్పశాస్త్రి

కోనసీమలోని అమలాపురం తాలూ
కా వేదునూరు గ్రామము శ్రీధర వెంక
య్య సిద్ధాంతిగారి నివాసము.

వీరు 1856 సంవత్సరమున అనగా
స్వస్తిశ్రీ నలనామసంవత్సర పుష్యశుద్ధ
సప్తమినాడు రాత్రి జననమొందిరి.

వీరి కుమారు లందరును ప్రాజ్ఞతగల
జ్యోతిషశాస్త్ర నిపుణులే. సిద్ధాంతిగారి
పౌత్రము వీరికి మూడేండ్లముందు నిర్యా
ణమునొందెను.

వీరికి జైమినిఅన్న మిక్కిలి అభిమా
నము. సూత్రములన్నియు కంఠస్థము.

వీరు దక్షిణదేశమంతటను పర్యటనము
చేసి మహారాజులయు, విద్వాంసులయు
మెప్పును బడసిరి. వేంకటగిరి, పిఠాపురం,
విజయపురం, విజయనగరం మొదలగు సం
స్థానాధీశ్వరులు వీరిని సన్మానించిరి.

జ్యోతిషశాస్త్రవిఖ్యాతులగు బ్రహ్మ
శ్రీ దండిభట్ల రామమూర్తిశాస్త్రిగారికి
వెంకయ్యశాస్త్రిగారియందు గొప్ప గురు
భావము. చిరకాలముక్రిందట ఇవటూరి
అయ్యన్నగారి సంపాదకత్వమున వెలు
వడిన 'జ్యోతిష' పత్రికకు సిద్ధాంతిగారు
సహాయసంపాదకులుగా ఉండి అపూర్వ
వ్యాసములు వ్రాసి ప్రచురించిరి.

వీరిమధ్యనే అమూల్యమైన జ్యోతిష
గ్రంథమొకటి వ్రాసి అచ్చువేయించిరి.
ఈశాస్త్రమునందు మహోత్తరగ్రంథములు
పెక్కింటిని వ్రాసిరి. అవి అచ్చుగావలసి
యున్నవి.

1935 సంవత్సరమున అక్టోబరు 13
తేదీన తణుకుపురమునందు 'జ్యోతిష
నికేతనమున' పుర్లాంసంస్థానాధీశ్వరు
లును, బ్రాహ్మణప్రభువులును అగు
మ-రా-రా-శ్రీ రాజా యిజ్జితాసార్
పండిత కందుకూరి లక్ష్మీప్రసాదరావు
పంతులు బహద్దరు జమీందారువారి
అధ్యక్షతను, మహావైభవమగు సభను
జరిపి వెంకయ్యసిద్ధాంతిగారికి 'జ్యోతిష
సార్వభౌమ' యను బిరుదము సమర్పిం
చిరి. ఆసందర్భమున వెంకటశాస్త్రిగారు
జ్యోతిషశాస్త్ర ప్రాముఖ్యతనుగూర్చి అ
పూర్వవిషయములతో విపులముగా గం
భీరోపన్యాసమును గావించి ప్రేక్షకుల
హృదయములను రంజింపజేసిరి.

సముద్రము ఎంత విశాలమైనదియో
వీరిశాస్త్రానుభవములు అంత విశాలమై
నవి. ఇక్కాలమున జ్యోతిష శాస్త్రము
వీరివలె అభ్యసించిన వారు ఎచ్చటను
కానరారు.

వీరు తమ జీవితమును జ్యోతిషశాస్త్ర
సేవకై వినియోగించిరి.

ఎన్నడో కొన్ని ఏండ్లనాడు తాత్కా
లికముగా చూచిన జాతకము అట్టివారి
పేరు మరొక సందర్భమున ఎక్కడనై
నను జ్ఞాపకముచేసినచో తమ అత్యద్భుత
మేధాశక్తిచే లగ్నము, గ్రహములు, మహా
దశాశేషము, జననకాల తిథి వార నక్షత్ర
ములు, ప్రస్తుత మహాదశ అంతర్దశా విదశ
లతో భూతభవిష్యత్తు వర్తమానములు
చెప్పెడి మేధావంతులు వీరు.

మహాత్మా గోస్వామీ తులశీదాసు
తన హింధీ తులశీరామాయణఘట్టము
నందు ఇష్టదేవతాపరిపూర్ణానుగ్రహము
లేనిదే జ్యోతిషవిద్య, కవిత్వములు పరి
పూర్ణసిద్ధి గలిగి లోకమున విరివిగా వ్యా
ప్తిచెందనేరవని ఉదాహరించినాడు. మన
సిద్ధాంతిగారి సిద్ధాంతముకూడ అట్టిదే.

వీరు జాతకులు సన్మానించరేమో
యని భావించక జాతకఫలములు నిర్ణ
యమునందు చెడుగులే మున్ముందు చెప్పు
చుండెడివారు. చాతుర్లక్ష్య మహాశాస్త్ర
మనంబడు ఈ జ్యోతిషమున అసమానమైన
వీరి పాండితీప్రతిభ నిరూపమానము.

1938 మే 25 తేదీ ఉదయం 6 గం
టలకు పరలోకమునకుచేరిరి. వీరు గతిం
చుటతో జ్యోతిషశాస్త్రమున జాతక
భాగపాండిత్యమునకు తీరని లోటు ఏర్ప
డిన దనుటకు సందియములేదు.

వీరివలె 83 సంవత్సరములు జీవించి
అందు 64 సంవత్సరములు జ్యోతిషశాస్త్ర
మభ్యసించి జాతకుల భావిఫలములు నూ
టిగ నిర్ణయించి వేలకొలది పర్యాయ
ములు నవగ్రహపారాయణముచేసి మహా
మహుడైన మరియొకవ్యక్తి పుణ్యభూమి
అయిన ఈ ఆంధ్రభూమిలో లేడనుట
అతిశయోక్తికాదు.

శాలభోజనము అతిలఘువుగా నుండును. మత్తు పదార్థములను దరికి రానీయడు. కాలము వ్యర్థముచేయడు. క్రీడారతుడు కాడు. గ్రంథపఠనమునందు ఆశక్తి మెండు—

స్వదేశాభివృద్ధికి గృహపరిశ్రమలు ముఖ్యమని నమ్మినవాడు. కావున ప్రభుత్వసహాయమున గృహపరిశ్రమలను వృద్ధిచేయించెను. ఎగుమతి దిగుమతులపై ఎక్కువ పన్నులు విధించెను. అతడు ఎన్నడును పరదేశములనుండి వచ్చు దుస్తులను ధరించువాడు కాదు. స్వచ్ఛమైన, గాఢమైన స్వదేశాభిమాని. తన ప్రభుత్వోద్యోగులందరును స్వదేశీబట్టలనేగాని ఇతరములను ఉపయోగింపకూడదని శాసించెను. అది సుగ్రీవాజ్ఞ.

తివాసీలు; కుండలు; యిత్తడి, వెండి పాత్రలను తయారుచేయు గృహపరిశ్రమలకు ప్రభుత్వప్రోత్సాహమును కల్పించినాడు.

దేశములో విద్యాలయములను విరివిగా స్థాపించెను. ఇతర దేశములకు ప్రభుత్వపు బాధ్యతమీద విద్యార్థులను పంపి వేరు వేరు శాఖలలో నిపుణులుగా తయారుచేయించెను. కాని నేడు ధనికులు కొందరు తమ పుత్రులను సొంతఖర్చుల మీదనే యితర దేశములకు పంపుచున్నారు.

కొత్త రైలుమార్గములను, రోడ్లను, బస్సు ప్రయాణములను వృద్ధిచేసి ప్రజకు ప్రయాణసౌకర్యములను సమకూర్చెను. ఆ దేశములో ౧౮ ది జిల్లాలలో విరివిగా తయారగు నల్లమందు వర్తకమును మంచి మార్గమునకు తీసుకొని వచ్చెను. అమెరికన్ ఎకనమిక్ కౌన్సిల్ వారి సహకారమున కొన్ని ప్రదేశములను సస్యశ్యామలముగా చేసి రాజ్యముయొక్క ఆదాయమును వృద్ధిచేసెను.

అతనికి మతమునందు గౌరవమధికము. అతడు మహమ్మదీయుడు. అటులని యితర మతస్థులను హింసించు క్రూరుడు కాడు. సర్వమతములను సమానముగానే చూచును. అతని చేతికి అధికారము రాగానే దేశదౌర్భాగ్యమునకు మూలకందమైన త్రాగుడును రూపుమాపినాడు. సారాకొట్లను మూయించినాడు. ద్యూతశాలలను ధ్వంసము చేయించినాడు.

అతనికి మహమ్మదీయుల నందరిని ఒక్క జండాక్రిందికి తీసుకొని వచ్చి మతమును పునరుద్ధరింపవలెనని అభిలాష. పూర్వ మొకప్పుడు మహాసముద్రమువలెనున్న మహమ్మదీయమతము నేడు చిన్నచిన్న చీలికలై పోయినందుకు ఖేదపడును. మహమ్మదీయులందరు సంఘీభావమున ఉండవలెననియే టర్కీ, ఆఫ్ఘనిస్థానములతో సంధులు చేసుకొన్నాడు. కెమల్ పాషా గ్రీసుల నోడించినప్పుడు వాని విజయమునకు సంతసించుచు వాని వీరత్వమునకు బహూకృతిగా వజ్రఖచితమైన కైదువ నొకదానిని కానుకగా పంపినాడు.

అక్టోబరు 9_వ తేదీని

శిష్యకోటిచే సన్మానింపబడిన ఆచార్యసత్తముడు

శ్రీ కూచి నరసింహము

ఉత్తముడైన ఉపాధ్యాయుడు;
భవ్యావేశముగల భక్తుడు;
చెప్పదగిన గ్రంథములకు కర్త;
విశేషించి, 72 ఏండ్ల జ్ఞానవృద్ధుడు.—

శ్రీ కూచి నరసింహముగారు పశ్చిమగోదావరిజిల్లా, కుంచెనపల్లియను గ్రామమునందు 1866వ సంవత్సరములో డిశంబరు 17 వ తేదీని నొక సద్బ్రాహ్మకుటుంబమున జన్మించిరి. తండ్రి వెంకనార్యుఁడు, తల్లి పేరు పుల్లమాంబ. వెంకన్నగారు 1873 వ సంవత్సరములో స్వస్థలమునువిడిచి కుటుంబ సహితులై పిఠాపురమునకు వచ్చి రాజాశ్రితులైరి.

నరసింహముగారికి బాల్యమునుండియుఁ గవిత్వమునందేగాక సంగీతమునందుఁ గూడ నభిరుచి మెం

॰. పురాణములు చదువుచుండెడి
ారు. పిఠాపురములోనున్న 'సం
ానపుస్కూలు'లోఁ జదివి, పిమ్మ
రాజమహేంద్రవరములో ను
్నత విద్యనభ్యసించిరి. ఆయన
882 వ సంవత్సరమున మిడిల్
్కూల్ పరీక్షలోను, 1884 లో
మెట్రిక్యులేషన్ పరీక్షలోను, 1886
ఫ్.యే' పరీక్షలోను మొదటి
రగతిలో జయముగాంచిరి.

వీరి విద్యాభివృద్ధికిఁ గారణ
మేమి? దృఢసంకల్పము, పరమో
త్సాహము, నిరంతరకృషి, జ్ఞాపక
్తి, కుశాగ్రబుద్ధి మొదలగు
ంచి లక్షణములు వీరి సొమ్ముగు
ంయే. నరసింహముగారు 1888
ో 'పట్టపరీక్ష' లోన కృతార్థు
3రి వారి యభిమానవిషయము
ేదాంతము. సుప్రసిద్ధులైన 'మె
్ కాఫ్' దొరగారును, 'విలియంస్
ల్లీ' గారును, సి. సుందరరావు
ారును, కందుకూరి వీరేశలింగ
ముగారును కళాశాలలో నరసింహ
ముగారికి గురువులు.

వీరు హూణాంధ్రభాషావిశార
ులై 'బి.ఏ' యగుసరికి సంసార
ారము వహింపవలసివచ్చెను. కా
ున నుద్యోగము చేయఁబూనిరి.

నరసింహముగారు 1889 వ సం
త్సరములో —అనఁగా నిరువది
మూడేండ్ల వయసున- ఎలమంచిలి
ో బోర్డు హైస్కూలు ప్రధానో
ాధ్యాయపదవి స్వీకరించి రమా
మి మూడువత్సరముల వఱకు
్లాఘనీయముగఁ బనిచేసిరి.

వారు 1892లో హెచ్చుజీత
ముమీఁద నరసాపురమున కేగిరి.
రెండుసంవత్సరము లచ్చోటయున్న
తపాఠశాలలో బ్రధాన సహాయో
పాధ్యాయులుగ నుండి, పిమ్మటఁ
బ్రధానోపాధ్యాయులై యారేండ్ల
అసాధారణప్రజ్ఞతో నుద్యోగ
ధర్మములు నిర్వహించిరి, "మెట్రి
క్యులేట్లను తయారుచేయు యం
త్రము" అను కీర్తి వ్యాపించుటకు
బ్రారంభమైనది. రాత్రింబవళ్లు వి
సుగు విరామములేక బాలురతోఁ
బోయి తానుగూడఁ గష్టపడుచుం
డెను. వారు నరసాపురమునందొక
హేమపతకము బహుమానముగా
నొంది, 1900 సం॥ జాన్యుయరి
నెలలో నూజివీడు హైస్కూలు
నకుఁ బ్రధానోపాధ్యాయులుగాఁ
బోయిరి. కాని వారికీర్తి వారికన్న
ముందే యచ్చటి కేగియుండెను.
ఇఁక గౌరవమున కేమిలోటు?

వారాయూరిలో మూడేండ్లు
పనిచేసి, యథాప్రకారము తమ
యధికారులను, సహాయోపాధ్యా
యులను, శిష్యులను గూడ మెప్పిం
చిరి. మెట్రిక్యులేషను పరీక్షా ఫలి
తములు పరమాశ్చర్యమును గలిగిం
చినవి. ఎక్కడవిన్నను నరసింహము
గారిపేరే. నూజివీడి జమీందారు
లైన శ్రీరాజారంగయ్యప్పారావు
బహద్దరుగారు ఆమందా నందము
నొంది, నరసింహముగారిని "గుఱ్ఱ
పుబండి"లో నూరేగించి సభలో
'సింహతలాటపు మురుగులజోడు'
బహుమతిచేసి, ప్రశస్తములైన
"శాలువ"లిచ్చి సన్మానించిరి.

నరసింహముగారు 1903 సం॥
మార్చి నెలలో తాపురములో యు
న్నతపాఠశాలకుఁ బ్రధానోపాధ్యా
యులుగా వచ్చిరి. పిఠాపురములో
నుద్యోగమగుట నరసింహముగారి
కెంతయు సంతసమును గలిగించెను.

నరసింహముగా రిచ్చటకుఁ బ్ర
ధానోపాధ్యాయులుగా వచ్చినది
మొదలు పిఠాపురము 'ఆర్. సి.
హెచ్' హైస్కూలు, శుక్లపక్ష
చంద్రుని మాడ్కి దినదినాభివృద్ధి
జెంది చెన్నపురి రాజధానిలోగలయ
త్యుత్తమవిద్యాలయములలో నొ
క్కటియని ప్రసిద్ధిగాంచెను అనేక
దూరప్రదేశములనుండి విద్యార్థులు
చాలమంది యిట జదువుకొనుటకు
వచ్చెడివారు. ఒకభాగములోనే
నూటయిరువదిమంది యుండెడివా
రు. బోధనవిధానము పరిపాలనా
పద్ధతి శిక్షావిధానము సర్వజనస్తోత్ర
పాత్రములయ్యె. శ్రీ కూచి నరసిం
హముగారి ప్రధానోపాధ్యాయత్వ
ము, కవిత్వము, పాండిత్యము, దై
వభక్తి, మాతృభాషాభిమానము
సౌజన్యతయును గడుంగడు ప్రశం
సనీయములు. ఆయన యాంధ్ర
మహాపురుషులలో నొకరు.

శ్రీ పంతులుగారి శిష్యకోటి
యు, ఆరాధకులును అక్టోబరు 9 వ
తేదీని పిఠాపురములో వారిని
సమ్మానించి, అయిదు నూటపద
హార్లు సమర్పించి తమ భక్తిని
వెల్లడించారు.

నరసింహముపంతులుగారు స
న్మానసందర్భమున విజ్ఞానదాయక
మగు సందేశమున్ను అందజేయుచు
కృతజ్ఞతను తెలిపిరి,

ఆంధ్ర కోకిల.

రచయిత :

భాగవతుల పూర్ణయ్య, ఎం.యే.

౧

(పుత్రులెందరో దిగ్గజాలని
పొంగిపోయిన దాంధ్రదేశము-
కానిదిక్కుల పట్టినారని
కన్ను తుడిచినది!-)

౨

"తొలి వసంతదినాల నీ తెలుగుతోటఁ
గొసరి సాగించితివి కుహూకూజితముల-
నాకులలములు మేసి యెందణగినావో
కాని నిన్నొక్కరైన కాంచరైరి !

౩

ఉదయరాగాన పాడుచునుండు నిన్ను
వెక్కిరించిరి కాని వివేకరహితు
లట్టికూతల కీ విసుమంతయైన
జంకు చూపక కురిసితి చల్లదనము !

౪

ఇది వసంతవిలాస సంపదలబొదలి
పూవులను విఱ్ఱవీగిన పుష్పవాటి !
నేటి పొగమంచుచే నిది మాటునడియె,
కోకిలారావములు లేక గొడ్డువోయె.

౫

పాడియలసితివో పికవర! త్వదీయ
మానసావేశమంతయు మట్టువడెనొ ?
నీమృదులగీతి నేడు కన్నియలపెదవు
లాలపించెడి గాని నీహాయి రాదు !

౬

పైకములపీడి, జరతాంధ్రవనమువీడి
రెక్కపారించితివి దూరదిక్కులకును,
మధురజీవన-యాత్ర నీమతమొ యేమొ
సతతగాయక! నిత్యవసంతజీవి!

౭

జన్మవనమును వీడి వసంతుతోడ
సఖ్యమెడలక దూరరాష్ట్రాలకేగి
యచటనే క్రొత్తప్రియురాండ్ర ననువుపరచి
సౌఖ్యజీవన మొంటివో స్వైరజీవి !

౮

కాని, నీపాట తెలియని కాకిమూక
లచట నిన్నేమిగౌరవ మందనిచ్చు ?
మూతిముడుచుక కూర్చుండ ముచ్చటగుని
అట్టిపని కిచటనేయుండ హాయికాదె !

౯

నే నెఱుగుదీవు పాడుట మాన వెందు—
పరులు మెచ్చనీ మెచ్చక వదరనిమ్ము—
దూరమునుండి పాడు నీ దోహములకు
ముదముమీరగ 'నాంధ్రి' మాఱ్మ్రోయుచుండు !

౧౦

నేటి నీపాటవారు మన్నింపకున్న
పోయె,—నీపైకముల వారు పొదిగి, పెం
వారిరాగాల నవి నేర్చి వంద్యమగును—
పచ్చగా నీకడుపు ఫలింపనలెగాని !

౧౧

కాని తుది నొక్క కోరిక కలదు వినుము,
తిరిగి మధుమాస మెన్నడో తెనుగుతోట
దోపకుండునె! అపుడు నీదుహితసుతుల
గూడి చనుదెంతువా! ఆంధ్రకోకిలంబ !"

౧౨

(ఆంధ్రకోకిల యనుమాట హాస్యపదము
వశముదప్పిన యానదే వంగపికము !
లేక మారు మహారాష్ట్రకోకిలముగ !
కాక కన్నడ తమిళ పికంబొ యగును !)

ప్రేమభంగం!

"చెయ్యివిసిరి అటూ ఇటూ చూచాను. ఎవ రయినా చూచారేమో! అని. ఎవరూ కనబడలా! ....మళ్లీ ఆవిడవైపు చూచాను. ఆవిడ నవ్వి తలకాయ వంచుకుంది."

రచయిత:

మోతుకూరు వేంకటేశ్వర్లు

నేనప్పుడే వెళ్ళాను రూంలోకి, నా ·యణ - వెంకటేశ్వర్లు - దుర్గయ్య, యే · ఆలోచిస్తూ కూచున్నారు. పుస్త ·లు- కొన్ని పత్రికలు- చెల్లాచెదరుగ ·వున్నాయి. వారదేమీగమనించకుం ·, సిగరెట్లు పీలుస్తూ, రూమంతా ·కాకు, అసహ్యము చేస్తూ- ఏదో ఆలో ·చేస్తూ కూచున్నారు. 'ఏమిట్రా? ·దో ఆలోచిస్తూ కూచున్నారు?' అ ·న్నాను నేను.

·మానారాయణ, నామాట వినిపించు ·కుండానే, 'మంచిపని జరిగింది, మొ ·ంమీద—రామిగాడివల్ల యేమాతుం ·! ప్రతిపనికీ నేనని జొరబడతాడు- ·ంచి శృంగభంగమయింది- యిక యె ·డూ యిట్లా స్వతంత్రంగా బయలు ·డు, యిక వీడిమీద విరక్తిపుట్టే వుం ·ంది దానికి!......వయిగా మనం ·క్కడనుండి మకాం యెత్తేయాల్సొ ·ందేమో!'

'అరే! యేంటిసంగతి—అసలు యి ·తేమయింది?' అంటూ చాపమీద చ ·కిలబడ్డాను.

'ఇంకేంకావాలి? మనరామిగాడు ·డూ! వాడికీ,- మనకెదురుగా ఆయిం ·వున్న—నర్సింహులు భార్యకూ— గ్రంథం నడుస్తున్నదటే!'

'ఎవరన్నారు'... నీకట్లా తెలిసింది?' అన్నాను ఆశ్చర్యపోతూ!

'యిడుగో! మన రామంగాడే,... ఏడీ వీడూ?'

'యిప్పుడే వెళ్ళానులే, పనివుండి! బయటకు - నువ్వేచెప్పు ఫర్వాలేదు - చెప్పు!' అని అంటూ రామంవచ్చి కూచున్నాడు.

'యేంటిరా రామం—యేంజరిగిందేమిటి!' అని నేనన్నాను.

'మనం యీరూంనుండి- మకాం యెత్తేయాల్సిందే!' అన్నాడు నవ్వుతూ దుర్గయ్య.

'నర్సింహులు నీకు మంచి స్నేహితుడు కదా!' అన్నాడు నారాయణ.

'ఇప్పుడుమాత్రమో!' అన్నాను నేను.

'యికనుండి, తిరిగి విరోధంపడవలసి వస్తుంది' అన్నాడు తిరిగి నారాయణ.

'అసలు నర్సింహులుకు నేనంటే—యెంతో ప్రేమ. యెక్కువస్నేహంతో చూస్తుంటాడు. వాడు నాకు క్లాసు మేటు—నాకంటే రెండు సంవత్సరాలు పెద్దయినా, యిద్దరము ఒక క్లాసులోనే, నేను ఫస్టుగనో, వాడు ఫస్టుగనో, మార్కులు సంపాదిస్తూ!—చదువుకున్నాం!

......తరువాత వాడికి, శారదాబిల్లులో పెళ్ళిచేసారు. కొద్దిగ తలతిక్కమనిషి- గడుసరి- రెండు సంవత్సరాలయిందేమో కార్యంచేసి,...అప్పుడప్పుడు మన ప్రేమావిషయంగురించి, నాతో మాట్లాడుతూ వుంటాడుగూడా! ... అటువంటి వాడితో, విరోధమా!' అన్నాను నేను.

'రామం మూలకంగా పడాలి' అని అంటున్నాడు వెంకటేశ్వరులు.

మేం, యిట్లామాట్లాడుకుంటుంటే! పెద్ద హీరోలాగా కూచున్నాడు—తన నుగురించి—యెప్పుడు యేంవచ్చి మీద పడుతుందను భయంతో—యిట్లా మాట్లాడుకుంటున్నా! యేమీ చలించకుండా రామం!

'ఏమిటిరా? అసలు.' అని రామం వేపు తిరిగి నేనన్నాను. 'ఒరేయ్! చెప్పేసి—అంతా ఒప్పుకో!' అన్నాడు ఒకడు. 'అంతా చెప్పిందాక, ఒదిలిపెట్టొద్దు' అన్నాడు ఇంకోడు. 'వొరే!,రామం -యిహ లాభంలేదు. అసలుసంగతి చెప్పాలిసిందే!' అన్నాడు మరొకడు.

అప్పుడు రామం—మీరందరూ నేను చెప్పేది, పరమరహస్యంగా వుంచుతామని నాచేతిలో చేయివేస్తే జరిగినదంతా చెపుతాను.' అన్నాడు.

అందరూ ఒప్పుకొని చేతులో చేయి వేసారు. అప్పుడు రామం—యిట్లా చెప్పాడు.

'......—అనకూడదనుకొనీ, ఆయనకు స్త్రీవ్యసనం జాస్తీ! అందువల్ల ప్రతీ ఆడదానితో,—ఆఖరుకు మాలదికూడా! తెలియల్లా?- అంతకన్నుర్తి పడతాడు. యిదిఅంతా, నర్సింహులు భార్యకు, చాలాకష్టంగా తోచింది-అసలే వాళ్ళది పెద్దకుంటుంబం, కావాల్సన్నప్పుడల్లా, యింతదగ్గిరగా కూచుని, భార్యాభర్తలు మాట్లాడుకోవటాని వీలేదు.

యెప్పుడయినా అవకాశం చేసుకుందామని అయినా ప్రయత్నంచేయడు.

[కొరవ ౧౪౯ పుటలో.

ఒకప్పుడు గుఱ్ఱములకుమాలీసు చేసిన వాని చేతులలో ఇప్పుడురాజ్యఖలీనం

ఆలీ రిజా ఖాన్ పహ్లావి

పారశీక మయూర సింహాసనాధిపతి:

అతని ఆధిక్యత, అలవాట్లు.

రచయిత:

కొత్తపల్లి శ్రీరామమూర్తి, యల్. యం. ఇ.

పూర్వము ఒకప్పుడు పెరిష్యా ఔన్నత్యము మిన్నుముట్టినది. హిందూ దేశమును కూడ జయించి నెమిలిసింహాసనమును పట్టుకుపోయిన పరాక్రమశాలురు ఒకప్పుడు దానిని పరిపాలించిరి. కాని ఇటీవల అహమ్మదుషా అవినీతిపాలనవల్ల దేశము అధమస్థితికి వచ్చినది.

అహమ్మదు పారిస్ పట్టణపు పడుచులనేగాని, ప్రజల కష్టములు పరికించువాడుకాదు. భరింపరాని పన్నులు గుంజి పట్టుకుపోయి పారిస్‌లోనిపడతులపాలు చేయువాడు.

దానితో దేశములో అశాంతి ప్రబలినది. ప్రపంచమహాసంగ్రామమునకు పూర్వము రష్యావారొకమూల, యింగ్లీషువారొకమూల ఆ దేశమును కొల్లగొట్టువారు. ఈ పరిస్థితులలో దేశములోని సామంతులు షా అధికారమును ధిక్కరించి స్వతంత్రముగా రాజ్యములను పాలింప యత్నించిరి.

సంగ్రామములో ఏకక్షకు చెందకపోయినను, పెరిష్యా దేశము నలిగిపోయినది. అట్టి స్థితిలో దేశమును తనహస్తగతము చేసికొని దరిద్రదేవతను తరిమి విజయలక్ష్మిని నెలకొల్పినాడు 'ఆలీ రిజా ఖాన్ పహ్లావి.'

రిజాఖాన్ బాల్యమందు గుఱ్ఱములకు మాలీసుచేయువాడు. నేడో! పెరిష్యాకు రారాజు—పాదుషా—సుప్రసిద్ధగాయకులకు, మహామునులకు, విజ్ఞానసంపదకు నిలయమైన పెరిష్యా మహాసంగ్రామానంతరమున అవిద్యకు, అజ్ఞానమునకు ఆలయమైనది. అట్టి పెరిష్యాను పునరుద్ధరించు ఏకఛత్రాధిపతి అయినాడు రిజాఖాన్.

రిజాఖాన్ ౧౮౭౭ లో 'అలషట్' అను గ్రామములో జన్మించినాడు. ఆగ్రామము మజెన్‌దరన్ రాష్ట్రములోని ఉత్తరభాగమున రమ్యమగు కొండల ప్రాంతములో ఉన్నది.

తల్లితండ్రులు నిరుపేదలు. నేటి విశ్వవిఖ్యాత పురుషులవలె ఇతడును సామాన్యుడే. ధూళిలో పుట్టి తుదకు గుటుయ్యాలెక్కినాడు. తండ్రి ఒక యుద్ధభటుడు. తల్లి విద్యావిహీన కాని అకలంక దేశభక్తురాలు.

రిజాఖాన్ బాల్యమునందు తండ్రిపనిచేయు సేవాదళములో గుఱ్ఱములను కడిగి, తుడుచుచుండువాడు. పదునైదేండ్ల ప్రాయమందే గుఱ్ఱములకు మాలీసుచేయుపనికి కుదురుకొనెను. తరువాత ఆదళమందే భటుడైనాడు. తననైపుణి వల్ల పలుకుబడి సంపాదించినాడు. పలుకుబడి హెచ్చినకొలది పెద్ద ఉద్యోగములు వచ్చిపడినవి.

౧౯౨౦ నాటికి 'గిలాన్'లోని 'కొసాల్' దళమునకు దళవాయిగా నియమింపబడినాడు. అప్పుడు అక్కడ గొప్ప విప్లవము చెలరేగినది. తన బుద్ధికుశలతచే దానిని అధఃపాతాళమునకు అణగత్రొక్కినాడు.

తరువాత అతనిదృష్టి దేశసేవపై బడినది. కాగా ఉద్యోగము నుండి సెలవుతీసుకొని తన స్వగ్రామమునకు పోయినాడు. టర్కీలో

రుగుచువినమార్పులు అతనిదృష్టి నాకర్షించిన- ఆమార్పులను జాగ్రత్తగా పరిశీలించి పరమానంద భరితుడైనాడు- తన దేశమును గూడ ముందుకు తీసుకురావలెనని దృఢసంకల్పము కలిగినది- దానికై కృషివహించినాడు- అదేసమయములో పెరిష్యా రాజధానియగు 'టెహరాన్'లో పత్రికాసంపాదకుడుగా నున్న జైయాద్ ఉడ్డీన్ అనేవాడు అతని ఆశయములకు తోహదముచేసినాడు- దానితో అతని మనోనిశ్చయము మరింత బలీయమైనది.

మహాయుద్ధానంతరము ఇంగ్లీషువారికి పెరిష్యాపై నధికారము వృద్ధిఅయినది- దాని ఫలితముగా ఆంగ్లో పెరిషియన్ ఒడంబడిక చేసుకున్నారు. ఆ ఒడంబడిక ప్రకారము ఇంగ్లాండు పెరిష్యా ప్రభుత్వమునకు రెండు మిలియన్ పౌనులు అప్పుయిచ్చుటకును దానికి ప్రత్యామ్నాయముగా పెరిష్యాప్రభుత్వమువారి రైలుమార్గములను, సైన్యమును, ఎగుమతి దిగుమతి పన్నులను వసూలుచేయు అధికారమును ఇంగ్లీషువారి హస్తగతము చేయునట్లు షరతు లేర్పడినవి.

ఈ సంధిపత్రము దేశస్వాతంత్ర్యమునకు గొడ్డలిపెట్టు అని కొందరు దేశములో అలజడి ప్రారంభించిరి- ప్రజలకు షాపైని అసంతృప్తి కలిగినది- రాజు తిండిపోతు, విలాసపురుషుడు. అగుటవలన తమ దేశము పరహస్తములలో పడిపోవలసివచ్చినదని వారు పరితపించినారు.

కాల మనుకూలించినది. రిజాకు తరుణము వచ్చినది. వెంటనే మేలుకొని తన సైన్యమునంతను కూడ దీసుకొన్నాడు. ౧౯౨౧ లో అమాంతముగా ఒక రేయి సైన్యముతోవచ్చి 'టెహెరాన్' నగరమును ముట్టడించినాడు. నగరములోని ప్రజల కావార్త చిచ్చరపిడుగైనది. అతనిని ప్రతిఘటింపవలెనని షా తలచినాడు. కాని సాయుధులైన 3000 సైన్యము గుఱ్ఱముల మీద కోటగుమ్మములో నుండుట చూచి షా తోకముడిచినాడు.

రిజాఖాన్‌ను విజయలక్ష్మి వరించినది. అధికారము అతని హస్తగతమైనది. అతనికి సహకారిగానుండిన డాక్టర్ జైయాఉద్దీన్‌ను ప్రధానిగా నియమించినాడు. తాను యుద్ధశాఖమంత్రిగానుండి సర్వసైన్యాధిపతి అయినాడు. దేశదౌర్భాగ్యమునకు దారితీసెడు ఆంగ్లో పెరిషియన్ సంధిపత్రమును రద్దుకావించినాడు.

ప్రధానమంత్రి జైయాఉద్దీన్ తన ఉద్దేశముల ప్రకారము రాజ్యాంగమును నడుపుటకు ధన మత్యావసరమైనది. ఆధనమును ప్రజలను కోరుటకుబదులు తిరిగి బ్రిటిషువారిని కోరినాడు. రిజాకు అది గౌరవహానిగా తోచినది. వెంటనే ఆర్థికశాఖను తన వశముచేయుమని హుకుంము జారీచేసినాడు. ఆర్థిక సైనికశాఖలను తన అరచేత పట్టుకొని నిరంకుశముగా పరిపాలించునను భీతిచేత జైయాఉద్దీన్ రాజీనామానిచ్చి పరారిఅయినాడు; ఇంగ్లీషువారి శరణుచొచ్చినాడు.

ప్రధాని పలాయనముచూచి ముషీర్ ఉద్‌దౌలాను ప్రధానిగా నియమించినాడు. అతడుకూడ ఖానుకు అనుగుణముగా రాజ్యతంత్రమును నడుపలేక రాజీనామా ఇచ్చినాడు.

తరువాత ఖావమ్‌యెస్‌సాల్తెనానిని ప్రధానిగా నియమించినాడు. అతడుకూడ పూర్వులు పోయిన దారినే అనుసరించినాడు. అప్పటినుండి ప్రధానులను నియమించుటన్న విసువుచెంది, ఖాను తానే స్వయముగా పరిపాలనకు కడంగెను.

౧౯౨౩ లో ప్రధానమంత్రిత్వము స్వీకరించినాడు. అతని ప్రధానత్వమునకు భీతిచెంది అహామదు షా పారిస్‌నగరమునకు పారిపోయినాడు.

పానుషా పరదేశమునకు పోయినాడని తెలిసి సామంతులు మరింత విచ్చలవిడిగా ప్రవర్తించిరి. మొహమెరాహ్‌నకు షైక్‌గానున్న 'ఖజాల్' అనువాడు సింహాసనమును ఎక్కజూచెను. ప్రజాప్రభుత్వము నెలకొల్పజూచు రిజాకు యీతిరుగుబాటువల్ల తలతిరిగింది, తిరుగుబాటును మొగ్గలోనే తుంపినగాని విజృంభించునని వెంటనే 'ఖజాల్'ను

ఖైదుచేసినాడు.

రష్యాలో జారుప్రభుత్వము అమలులోనున్నతరి పెరిష్యాలో వారి అధికారము బాగుగ చెలామణి అగునది. ౧౯౧౭ నాటి రష్యావిప్లవములో జారు ప్రభుత్వము జారిపోయినది. ౧౯౨౧ లో సామ్యవాదులు అధికారము వహించినారు. అదే సంవత్సరములో పెరిష్యా వారికిని, వారికిని ఒకసంధి జరిగినది మాస్కోలో. దానిప్రకారము పెరిష్యాప్రభుత్వము రష్యాకు ఇవ్వవలసిన ఆరుమిలియన్ పౌనుల అప్పు రుద్దు కాబడినది. అంతవరకు రష్యాప్రభుత్వము అనుభవించుచున్న హక్కులను వదలుకొన్నది. రష్యావారు నివసించు యిళ్ళు వాకిళ్ళు మొదలైనవి కూడ పెరిష్యాకు దఖలుపరిచినారు. జుల్ఫానుండి టాబ్రిజ్ వరకుగల రైలుమార్గమును సైతము పెరిష్యా ప్రభుత్వమునకు స్వాధీనముచేయబడినది. యురేనియా సరస్సులో తిరుగు స్టీమర్లు పెరిష్యాప్రభుత్వమునకే ఒప్పజెప్పిరి. గతమునుమరచి ఇంతటనుండి వారు, వీరు స్నేహముగా నుండుట యిప్పటి కోరిక. కాని సామ్యవాదసిద్ధాంతములను అమలుజరుపుమని రిజాను బలవంతపెట్టలేదు. ఇంతవరకు రష్యావారి అండచూసుకొని ప్రభుత్వముపై తిరుగుబడుచుండెడి టర్కోమన్‌లను ఈసారి ఖాన్ సులభముగా అణచివేసెను.

రిజా అధికారము వహింమసరికి సైన్యము చెల్లాచెదరై యుండెను. దేశములో శాంతి నెలకొల్పుటకు బలవంతమైన సైన్యమావశ్యకమని సైన్యమును వృద్ధి చేసినాడు. పూర్వము దక్షిణ పెరిషియన్ రైఫిల్‌సు ౬౦౦౦ సైన్యము ఇంగ్లీషు సేనాపతుల చేతిలోనుండెడిది. పెరిష్యా సైన్యములో నిపుణులైన ౧౦ వేల సైన్యము రష్యా సేనాపతుల చేతిలో చిక్కువడినది. ౮౪౦౦ సైన్యము స్వీడన్ అధికారుల హస్తగతమై ఉండినది.

స్వతంత్రప్రియుడైన రిజా అన్యదేశీయుల అదుపాజ్ఞలలో సైన్యము ఉండుట దేశసౌభాగ్యదాయకముకాదని తలచి వెంటనే వారిని ఉద్యోగములనుండి తొలగించినాడు. సైన్యమునంతను ఏకముఖము చేసినాడు. నిపుణులైన స్వజాతీయులను సేనాపతులుగ నియమించినాడు. సర్వసైన్యమును ఆరుభాగములుచేసి దేశములో నలుమూలల సర్దుకొని ఉండునట్లు ఏర్పరచినాడు. సైన్యమునకు ఆధునికయుద్ధపరికరములను సమకూర్చినాడు. ప్రతిపట్టణములోను సైనికులను, సైన్యాధిపతులను తరిఫీదుచేయు విద్యాలయములను నెలకొల్పినాడు. ప్రతి సంవత్సరము ౬౦ మంది కాడిట్సును పారిస్‌నకు పంపి ప్రభుత్వపుఖర్చుమీద వారికి ఉన్నతసైనికవిద్యను నేర్పించుచుండెను. సైనికులకు తగు జీతములను ఏర్పాటుచేసెను. వారికి ప్రతినెల జీతములు సకాలమందు

ముట్టునట్లు కట్టుదిట్టము గావించెను.

అహమ్మదుషా రాచరికములో సామంతులు పన్నులు ఎగవేయువారు. తిరుగుబాట్లను లేవదీయువారు. ఇప్పు డవి కట్టుబడిపోయినవి. గిలాన్‌లో కుచిక్‌ఖాన్ స్వాతంత్ర్యమును ప్రకటించగా వానిని చావగొట్టి రిజా లోబరచుకొన్నాడు. మెసపటోమియాలోను, అరేబిస్థాన్‌లోను, మెహరాన్‌లోను వచ్చిన తిరుగుబాట్లను తీవ్రముగా ప్రతిఘటించి శాంతి నెలకొల్పినాడు.

౧౯౨౫ లో ప్రజాస్వామికప్రభుత్వమును అమలులో పెట్టినాడు. దేశమును దోపిడిగాండ్రపాలు చేసి పారిపోయిన షాను మార్చి ౩౧-వ తేదీని పదభ్రష్టునిగాచేయుచు ఒక తీర్మానము ప్రతిపాదించిరి. దానితో షా అధికారము అంతరించినది.

అదే సంవత్సరమున డిసెంబరు ౧౫-వ తేదీని రిజాఖానును షాగా చేయుటకును వాని తదనంతరమున అతని మగసంతానమునకు రాజ్యభారము సంక్రమించునట్లును ఒక తీర్మానము ప్రజాప్రతినిధిసమితి ప్రతిపాదించినది. ౧౯౨౬ ఫిబ్రవరిలో మహామహులు అధిష్ఠించిన నెమిలి సింహాసనమును రిజాఖాన్ పహ్లావి అలంకరించెను.

సింహాసనము చేజిక్కినది కదా యని సంతసించువాడుకాదు. ప్రజలఔన్నత్యమే అతని పరమావధి. నిరాడంబరుడు. నిగర్వచూడామణి. ఆజానబాహుడు, బలిష్టుడు. మార్దవముగా మాట్లాడుట అతనికి చేతగాదు. నిశితదృక్కులు బరపును. స్వదేశీయులవలె కలలుగాంచి సంతసించువాడు కాదు; కార్యదక్షుడు. తుమ్మెదలజంటవంటి కోరమీసములు అతని పౌరుషమును ప్రకటించును. జీవితసర్వస్వమును దేశసేవకై ధారపోయుటే అతని ఆశయము. గుఱ్ఱపుస్వారియందు బహుప్రీతి. యుద్ధవీరుడే కాక పరిపాలనాదక్షతకల ధీరుడు. భోగలాలసుడు కాడు. కాని బహుభార్యాప్రియుడు. అయినను పవ్వళించుటకు హంసతూలికాతల్పము లక్కరలేదు.

అతనికి పదునైదేండ్లప్రాయమందే వివాహమైనది. ప్రథమభార్య సామాన్యకర్షకబాలిక. అతడు సైనికుడుగా ఉండగానే ఆ ఆభాగిని చనిపోయినది. తరువాత ఒక ఉన్నతోద్యోగి కుమార్తెను పెండ్లియాడెను. ఆమెయే పట్టమహిషి. ఆమెకుమారుడే యువరాజు. ఆమెకొక ప్రత్యేకసుందరభవనము కలదు.

పాదుషాలు బహుభార్యాప్రియులుకదా! ఎంతవారైనా- మన కథానాయకుడు కూడ ఆవ్యామోహములో రాజకుటుంబములోని బాలికను పెండ్లియాడినాడు. తరువాత కొంతకాలమునకు మనుకారము మాయముకాగానే ఆమెను విడిచిపెట్టినాడు.

ఈముసలితనమున పదియునొమ్మిదేండ్లబాల నొకతెను పెండ్లియాడినాడు. ఆమెపై షాకు అమితప్రేమ. పడుచుపెళ్లాముకదా! ఆమె అతని భవనమందే యుండును. బహుభార్యాప్రియునకు బహుళసంతానముకూడ సంక్రమించినది. అందులో చాలమంది ఆడపిల్లలే. పిల్లలపై మక్కువ మిక్కుటము. దాదులచేతిలో పూర్తిగా వదిలివేయుట అతనిమతముగాదు. వారి అవసరములను స్వయముగానే కనుగొనును. ఎంత ఓపికగలవాడో కదా! పెద్దకుమారుని తగిన రాజుగా తయారుచేయవలెనని ఎన్నో పురాకలు పడుతున్నాడు. అతనికి స్వారిచేయుట స్వయముగా నేర్పువాడట.

బహుభార్యాప్రియుడే కాని రాజు భోగముల నేవగించును. నిలుచునియుండుట వాని కలవాటు. సంఘములలో మసలినప్పుడుకూడ నిలుచునియే యుండును. నడకచాల యిష్టము. ప్రతిరోజు చాలదూరము నడచును. రాజకార్యములను చర్చించునప్పుడుకూడ తన గులాబీతోటయందు తిరుగుచునే మాటలాడును. ఎంత అందమైన సామగ్రియున్నను అతడు స్వప్రయోజనము కోసము వినియోగింపడు.

భోజనప్రియుడు కాడు. దినమునకు రెండుసారులు మాత్రమే భుజించును. ఉదయముననే ప్రథమభోజనము ముగించును. అదియే అతనికి ముఖ్యభోజనము. సాయం

మనపప్పు-అరవలపొట్టు కలుపుకు ఊదుకుతినుచున్న యేకకుటుంబము.

ఆంధ్రమహాసభలు : భావికర్తవ్యము

వకీలువృత్తిమాని మునివృత్తి నవలంబించి ముక్కుమూసికొని కూర్చుండియూ ఆంధ్రులనూలముగా ప్రధాని పదవి వహించిన రాజాజీగారిప్పుడాంధ్రమాతకు శస్త్రచికిత్సచేయుటకై శస్త్రవైద్యముగూడ నభ్యసించుట నాంధ్రులు గమనించిరా?

ఆంధ్రమహాసభలో ప్రధాని సమ్మోహనాస్త్రము

రచయిత :

మల్యాల వెంకటశివరామకృష్ణ

చెన్నపురిలో నీమధ్య నాంధ్రత్వము వెల్లివిరిసినది. అక్టోబరు 5 తేదీ మొదలు 11 తేదీ వరకు ఆంధ్రసప్తాహమును- 8,9 తేదీలలో నాంధ్రమహాసభలును అత్యంతవైభవోపేతముగ జరగినవి. ఆంధ్రచిత్రకళాప్రదర్శనము, ఆంధ్రనాట్యగానకళాప్రదర్శనాదులును ఆంధ్రౌన్నత్యమును లోకమునకు మచ్చుజూపినవి.

ఖండాంతరఖ్యాతివహించి యాంధ్రమాతగర్భమును ధన్య మొనరించిన శ్రీరాధాకృష్ణపండితుని యాధ్వర్యమున ఆంధ్రు లందరును ఆంధ్రాభివృద్ధికిని, సత్వరాంధ్రరాష్ట్రప్రాప్తికిని యనువగు తీర్మానములను చేసిరి. ఆంధ్రరాష్ట్రము వచ్చుటయే తరువాయిగాని చేయవలసినదేమియు లేదని పలువురు తలంచుచున్నట్లున్నది.

సరే, ఇల్లలుకగనే పండువైనదా? ఆంధ్రప్రతిభ చాటవలసిన దినము లింకను ముందేయున్నవి. అందులకై యాంధ్రులు పట్టుదలను వీడక, 'ఆంధ్ర'నామమహామంత్రజపము మరువక కర్తవ్యనిర్ణయము చేయవలయును. ఈసందర్భమున మనమహాసభలయందు మిక్కిలి ప్రీతివహించి స్వయముగా నేతెంచి మన కిచ్చిన ప్రధానామాత్యునిసలహా నొక్కపరి గమనిం[చ]వలయును. మరియు మనసభలన[ు]జూచి భయమందిన తమిళనాడ[ు]కాంగ్రెసుసంఘమువారి తత్తరప[ా]టును గూడ గుర్తింపవలయును.

ఆంధ్రరాష్ట్రమునుగూర్చి ప్ర[‌]ధాని శ్రీరాజగోపాలాచారిగార[ు] చెప్పుచు 'మద్రాసుప్రభుత్వం చేయ[‌]వలసిన దంతయు చేసింది. తిరి[గి] మీారు సరిహద్దుసమస్యలు వగైర[ా]లను గూర్చి వితర్కించేస్తే అసల[ు] ఉద్యమానికే భంగంవస్తుంది. మీా[‌] ఉద్యమం ఉద్యోగాలవ్యామోహ[ం] క్రింద చేయకండి. మీారు కార్య[‌]వాదులైతే ఇతరులతో విరోధ[ం] పుట్టించు ఇట్టిసమస్య లన్నియు[‌] నిప్పుడు తేవద్దు మనం నిశ్చయ[ం] చేసిం తరవాత కాలమే దీని ఫ[లి]తాలు నిర్ణయించేస్తుంది' అంటూ[‌] ఇంకా ఏమేమో చాలదూరం చె[ప్పి]ప్పేరు. బాగానేవుంది.

బియ్యం కడిగి ఎసట్లో పోసేము[‌] విస్తరిపరుచుకు కూర్చోండి; అన్న[ం] అదేవస్తుంది, సమయం వచ్చినప్ప[‌]డు ఉడికి, —అన్నట్లుంది, కా[ని] కొంచెం సూక్ష్మదృష్టితో విచా[‌]రిస్తే విస్తరివేసుకు కూర్చుంటే[‌] చాలదు. తగిన వేడి వుందో లేదో[‌] అన్నివైపులా మంట సరిగాతగుల[‌]

...ంధ్రులుకోరే ఆంధ్రరాష్ట్రం మద్రాసుప్రధాని రాజగోపాలాచారి పిడి...

...ందో లేదో చూచుకుంటూ, ...మిపలుకు రాకుండాను, అదు ...ంటకుండాను, జాగ్రత్తపడితేగాని ...జ్యయుక్తమైన అన్నము లభిం...ను. అట్లే ఆంధ్రరాష్ట్రోద్యమం

లోకూడా వేడి చల్లారక సర్వతోముఖముగా నుద్యమము వికసించుచు రాష్ట్రప్రాప్తికి తగిన హంగులన్నియు సమకూర్చుకో నక్కరలేదా? ఆంధ్రులు కోరెడి యాంధ్రరాష్ట్రము ప్రధానిగారు పిడికిలి మూసి చేతిలో పెట్టగా కండ్లు మూసికొని పరిగ్రహించు గుప్తదానము గాదే. అట్లు మాట్లాడక కాలమే ఫలితాలను నిర్ణయించునని ఊరుకుంటే వచ్చే ఆంధ్రరాష్ట్రము తల, కాళ్లు, చేతులు తెగగొట్టబడిన మొండెమే యగునని మాభయము.

అసలు ఆంధ్రరాష్ట్రము కావలెనని మనము కోరుటే మనపొరుగువారికి కష్టముగా నుండును. ఏమనగా ఇంతవరకు మనపప్పు— వారిపొట్టు కలుపుకుని ఊదుకు తినుచున్న ఏకకుటుంబమునుండి మనము మనపప్పుతో విడివడుటచే వారికి మిగులునది పొట్టుమాత్రమే గదా! అందుచే మనప్రధానిగారు సెలవిచ్చినట్లు మనపొరుగువారసంతృప్తులగుటకు వేరు సమస్యలు లేవదీయవలసిన యవసరములేదు. అంత్యనిష్ఠూరముకంటె నాదినిష్ఠూరమే మేలు గదా! అదిగాక ఆహారవ్యవహారములపట్ల మొగమాటము పనికిరాదు. ఆంధ్రరాష్ట్రము ఆహారసమస్యతో కూడిన వ్యవహారము. ఆంధ్రుల కందరకు వారు సంపాదించుకొన్న ధనముతో కడుపునిండ తిండియు, కట్ట గుడ్డయు లేక ఇప్పుడున్న యీతన్నుమాలిన ధర్మము కూడదనియేగదా యాంధ్రులకోరిక? మన మెవ్వరిని దయాధర్మబిచ్చ మడుగుటలేదు. మేము సంపాదించుకొన్న డబ్బుతో మీరు విందుగుడుచుచు మమ్ము పస్తుబెట్టుట పూర్వమువలె నికమీదట సాగిరాదని చెప్పుచున్నాము.

ఆంధ్రరాష్ట్రోద్యమం ఉద్యోగాలవ్యామోహ మగునేమోయను రాజాజీగారి శంక చాలవిచారణీయము. ఆంధ్రులు వారిజన్మహక్కులనే కోరుచున్నారు; అది ఉద్యోగాల విషయము గాని ఊళ్లేలు విషయము గాని ఏమైనను సరే. ఏకకుటుంబమునుండి ఇద్దరు సోదరులు విడివడేటప్పుడు ఇల్లుమాత్రం పంచుకొని ఊరుకోరు. ఇతర స్థిరచరాస్థులు, పాత్రసామానులు, నగనాణెములు, ఋణాదులు అన్నియు పంపకమునకు రావలసినదే. 'మీ ఆంధ్రజిల్లాలను ఎలాగా వేరుచేస్తాం గాని ఉద్యోగాలవిషయము, సరిహద్దులవిషయము ఏమీ ఎత్తకండి అని ముందరికాళ్ళకు బందము వేయుచు ఆంధ్రుల పేరోలగమున ప్రధాని గడుసుదనపుకబుర్లు పలుకుట నిజముగా సాహసము గదా! ఆసభలో ప్రధానిగారి మధురవాక్కులకు నాంధ్రు లందరు జయజయధ్వానములతో తప్పెటలు చరచిరే గాని యందలి నిగూఢార్థ

కిలిమూసి చేతిలోపెట్టగా కండ్లుమూసికొని గ్రహింపదగ్గగుప్తదానమా!

మెవ్వరైన పరికించిరా? వకీలువృత్తి మాని మునివృత్తి నవలంబించి ముక్కుమూసికొని కూర్చుండియు ఆంధ్రులమూలముగా ప్రధానిపదవి వహించిన రాజాజీగారిప్పు డాంధ్రమాతకు శస్త్రచికిత్సచేయుటకై శస్త్రవైద్యము గూడ నభ్యసించుట నాంధ్రులు గమనించిరా? మాటలలో నెంతటి తీయదన మున్నను కడుపులోని యాకలిదయ్య మేపనిచేయించలేదు?

సరిహద్దు సమస్యవిషయ మాంధ్రమహాసభలో చర్చింపబడవలసి వచ్చుటకు గల కారణము తమిళనాడు కాంగ్రెసుసంఘమువారి యవకతవక తీర్మానమేయని మనప్రధానిగారు గుర్తెరింగిరా? తమరు జన్మించిన సేలంజిల్లాలోని హోసూరుతాలూకా ప్రక్కనున్న కృష్ణగిరితాలూకాల ప్రజల స్వభాషయాంధ్రమని యెరిగి, తమతండ్రిగారివరకు ఆంధ్రముననే సర్వవ్యవహారములును జరుపుకొన్న కుటుంబములోని శ్రీరాజాజీగారికి మాత్రము, తమిళనాడుకాంగ్రెసుకమిటీవారు తిరుపతికొండలవరకును, నెల్లూరుజిల్లాలో సగమును తమిళరాష్ట్రము చేరునని చేసిన తీర్మానములోని యసందర్భము తెలియదా? అట్టి యసందర్భపు తీర్మానమునకు నోరెత్తని రాజాజీగారు మనకు మేలుగూర్చుటకై, సరిహద్దు, రాజధానివిషయమై యెత్తి ఇరుగుపొరుగువారితో పేచీపెట్టుకొనవలదని సలహాయిచ్చుట హాస్యాస్పదముగదా!

ఆంధ్రమహాసభలో ఉపన్యసించిన శ్రీశ్యామసుందరరావుగారిని విమర్శించుచు ప్రధానిగారు అంధ్రరాష్ట్రసమస్యాపరిష్కారానికి గాని లేక సరిహద్దుపరిష్కారానికి గాని మనకు హిట్లరు లక్కరలే దనిరి. కొంచెము సూక్ష్మదృష్టితో చూచినచో మొన్నటి జెక్కుసమస్యలో హిట్లరుమాటపట్టుదల చెల్లినట్లు యుద్ధమే తటస్థించినచో నాతని సైన్యములు గూడ నంతపాటి పని చేయగలిగియుండవేమో యనిపించకమానదు. నోరున్నవానిదే రాజ్యమైన ఈదినములలో మన నోరు కట్టివైచుటకై ప్రయోగించిన ప్రధానిగారి సమ్మోహనాస్త్రవాక్యముల కాంధ్రులు మోసపోరని నాయూహ. బ్రిటిషువారి ఇండియా స్వతంత్ర్యవాగ్దానమువలె తనవాగ్దానమున కెగవేయు నుద్దేశము లేదనియు, ఆంధ్రరాష్ట్రము విషయమై తనవాగ్దానము తప్పక చెల్లించెదననియు ప్రధావిగా రభయ మొసగుచున్నారు గాని మాకు సిద్ధింపబోవు ఆంధ్రరాష్ట్రస్వరూప మేదియని యడుగబోయిన ఆవిషయమై మాట్లాడుట కిప్పు డదను కాదని నోరుమూయింప జూచుచున్నారు. ఆంధ్రసోదరులారా! జాగ్రత్త! బహుజాగ్రత్త!!

ఇక తమిళనాడు కాంగ్రెసుసంఘ
మువారో మద్రాసునగర మాం
ధ్రులదని విన్నంతనే కళవళపడి క
గారుగా ప్రత్యేకసభను సమావే

రచి ఆంధ్రమహాసభ చేసిన తీర్మాము లన్యాయములనియు, అట్టి ర్మానము లనవసరముగా మనస్ఫలకు కారణము లగుననియు అంపచే మద్రాసుప్రభుత్వమువారు శ్రద్ధబూని ఆంధ్రమహాసభవా రీతీర్మానము నుపసంహరించుకొనునట్లొత్తిడిచేయవలెనని మద్రాసుప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి. తమిళనాడుకాంగ్రెసుసంఘము గాని, తదితర తమిళసోదరులు గాని ఆంధ్రులు తమిళరాష్ట్రములోని భాగముల నన్యాయముచేసి యాక్రమింతురని భయపడ నవసరములేదు. ఆంధ్రు లధికసంఖ్యాకులుగ వశించు ప్రదేశమంతయు నాంధ్రులహక్కు; ఆంధ్రరాష్ట్రములో చేరవలసినదే! అట్లే తమిళు లధికసంఖ్యాకులగు ప్రదేశము తమిళులహక్కు; దానినాంధ్రు డెవ్వడు నాశింపబోడు. చెన్నగర మాంధ్రులదా, తమిళులదా, యన్న సమస్యకూడ పైజనసంఖ్యసూత్రముపై ననే యాధారపడియున్నది. దానికి 1931 సంవత్సరము జనాభాసంఖ్యలు ప్రమాణముగావు. నిష్పాక్షికమగు సభ్యులుగల సరిహద్దుసంఘము తిరిగి జనసంఖ్య తీసికొని సరిహద్దులను నిర్ణయించును. ఒక్కసంగతి; మద్రాసునగర మాంధ్రులదని తీర్మానించిన యాంధ్రమహాసభాతీర్మానము సప్రమాణమనియు, సమయమువచ్చినప్పుడు రుజువుచేయబడుననియు మాత్రము తమిళులు గ్రహింతురుగాక! ఆంధ్రు లన్యాయపరులు గారనియు, తమిళప్రదేశములకేమియు భంగము లేదనియు ఆంధ్రులందరితరఫునను ఆంధ్రుడనగు నేనభయప్రదాన మొసగెదను.

తమిళనాడుకాంగ్రెసుసంఘతీర్మానమును ఖండించి జవాబుచెప్పుట ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘమునకు విధి. కాని వారేలనో—ఇట్టి యవకతవకతీర్మానములకు సమాధాన మనవసరమని గాబోలును—ఊరకున్నారు. కాని మనమౌనమే తమిళులకు లోకువనిచ్చును గావున వెంటనే తమిళనాడుకాంగ్రెసుతీర్మానమును ఖండించుచు తీర్మానించి ఆంధ్రులగౌరవమును నిలబెట్టవలసినదని శ్రీపట్టాభిగారిని కోరుచున్నాను. డాక్టరు పట్టాభిగారి సీవిషయమై శ్రద్ధబూనునట్లు ప్రతియాంధ్రుడును వత్తిడిచేయవలెను.

ఆంధ్రసోదరులారా! ఆంధ్రమహాసభ లంతమయ్యెననియు, రాజాజీ రాష్ట్రమిచ్చుననియు నమ్మి మీరందరు గాఢనిద్రలో బడకుడు. గ్రామగ్రామములకు నేగి ఆంధ్రులందరిని రాష్ట్రదీక్షితులను చేయుడు. రాష్ట్రము వచ్చులోపున మనము చేయవలసిన పని చాలగలదు. సరిహద్దుజిల్లాలలో తాలూకాతాలూకాకు నేగి గ్రామవారీగా జనసంఖ్యలను తయారుచేసి యాంధ్రులసంఖ్యల నిర్ణయింపుడు. ఆంధ్రులపరిశ్రమల నన్నిటిని పునరుద్ధరింపుడు. రాష్ట్రేతర, ఖండాంతరాంధ్రులతో మైత్రినెరపి యాంధ్రభావము పెంపొందింపుడు. ఇతరప్రదేశములలో నెక్కడనైనను సరే ఆంధ్రులకు గల్గు నిక్కట్ల దొలగింప బద్ధకంకణులు గండు.

ఆంధ్రసప్తాహాంతిమదినమున శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారాలపించిన జోలపాట ఆసమయమున మిమ్ము విడచి దూరముగాపోయి నిద్రించిన సోమరితనమునకు శాశ్వతనిద్ర కల్పించుటకు గాని, మీలో రేకెత్తిన యాంధ్రోద్యమోత్సాహము విశ్రమించుటకు గాదని గుర్తెరుంగుదురుగాక! సంపూర్ణాంధ్రరాష్ట్రసిద్ధి యగువరకు నాంధ్రులకు నిద్రింప నవకాశమే లేదు. పరులు మీ కుపకారము సల్పెదరని నమ్మి మీరు మోసపోకుడు, స్వశక్తిపై నాధారపడుడు. లెండు! మీవిధిని దీర్చి రాష్ట్రనిర్మాణ మొనర్పుడు. ఆంధ్రత్వమును నిల్పుడు!

ఆంధ్రత్వం

ఆంధ్రసుతులమందరం– ఇది
ఆంధ్రమాతమందిరం
సాంద్రమగుముదంబుతోడ–
జయముగొనుటసుందరం–'ఆంధ్ర'
భాషయనెడి సూత్రము– పరి–
పాలనకు పాత్రము
బల– వంతముగను పడెడి అన్య–
భాష అపవిత్రము– 'ఆంధ్ర'
ఇంగిలీషు భరతజాతి–
కెంగిలాకు లాంటిది
అన్యదేశ కార్యములకె–
అదియు తప్పనట్టిది– 'ఆంధ్ర'

—గరిమెళ్ల సత్యనారాయణ

40 ఔన్సుల నెత్తురు

40 ఔన్సుల రక్తమునుండి కాని ఒక ఔన్సు శుక్లము ఉత్పత్తి కాదని శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. దీనినిబట్టి శుక్లము ఎంత విలువ యైనదో తెలిసికొనవచ్చును. అట్టి శుక్లము మూత్రములోగాని, స్వప్నములోగాని పోవుచున్నచో ఇక పురుషునకు ఇహలోక సుఖమెక్కడ? కాబట్టి సుఖానందములపై దృష్టియున్నచో

శుక్లనష్టమును

ఎంతమాత్రమును అశ్రద్ధచేయక వెంటనే చికిత్సచేసి శుక్లరక్షణము గావించుకొనవలయును. పలుచబడిన వీర్యమును గట్టిపఱచి అమితముగా వీర్యవృద్ధిని కలిగించు వనమూలికలకు రాజైన రత్నపురుష ప్రధానద్రవ్యముగా చేయబడిన

రత్నపురుషలేహ్యము

క్రమముగా సేవించుటచే తప్పక శుక్లరక్షణము జరుగును. మరియు ఈరత్నపురుషలేహ్యసేవనమువలన

కండపుష్టి	:	కాయపుష్టి
బలము	:	ఆరోగ్యము
శరీరబింకం	:	జీవితసౌఖ్యం

పొందుదురు. రత్నపురుషతో అమోఘవీర్యములగు పెక్కు ఇతర వనమూలికలుచేర్చి తయారుచేయబడిన తియ్యని రసాయనము. శుక్లనష్టమును సూటిగ కుదుర్చు మధురమగు మందు. మేహరోగుల పాలిటి వరప్రసాదము.

నెలకు ఒక పౌను. వెల రూ. 3-0-0. తపాలాఖర్చులు ప్రత్యేకము.

రత్నపురుష డిపో,
2/40 పెద్దినాయునివీధి,
మదరాసు.

ఽగర్భ శ్రీమంతుడయ్యును దేశముకొరకుగాను సర్వమును త్యజించిన

జవాహర్లాలు నెహ్రూ

(నవ్యభారత భాగ్యవిధాత)

దేశదాస్య విముక్తికై విజయయాత్ర సాగించుచుండ కన్నతండ్రి, కన్నతల్లి, కట్టుకున్న భార్య మరణించినను వికలచిత్తుడుగాక, విచారపరవశుడుగాక చేయుచున్న కార్యమును నిర్విచారముగా నిశ్చలచిత్తముతో నిర్వచుచున్న స్థితప్రజ్ఞుడు.

అతడు

తండ్రితత్వమును మార్చిన తనయుడు.

తండ్రిని అన్నిట మించినను తనయుడు.

జవాహరు భారతమాత గర్భమున జన్మించినందుకు మనమెంతయు ధన్యులము.

మన దేశమున ప్రతిమానవుని దృక్పథమున గోచరించు మహావ్యక్తి జవాహర్లాలు నెహ్రూ. అతడు తండ్రితత్వము మార్చిన తనయుడు. చరిత్రపత్రమును పరికించితిమేని సాధారణముగ మహాపురుషులు సామాన్యమగు పూరిగుడిసెలలో జన్మించి రాజభవనములలో విజయముచేయుట గాననగును. అట్టివారే నేటి యిటలీ నియంత ముసోలిని, జర్మనీ నియంత హిట్లరు, రష్యా నియంత స్టాలిన్, జెకోస్లావాకియా రాజ్యనిర్మాత మేజరిక్. కాని వారివలె గాక జవాహరు హంసతూలికాతల్పమును వీడి కటికి రాళ్ళపైన కాపురముచేయుటకు సంసిద్ధుడైనత్యాగి. ధనమున్నదికదా యని గర్వపడక తోటి మానవులయిక్కట్లు చూచి సర్వమును త్యజించి బాధాకరమగు జెయిలు జీవనమును కోరుకొన్న దేశారాధకుడు. దేశదాస్యవిముక్తికై విజయయాత్ర సాగించుచుండ కన్న తండ్రి, కన్న తల్లి, కట్టుకున్నభార్య మరణించినను వికలచిత్తుడుగాక చేయుచున్న కార్యమును నిర్విచారముగా నిర్వర్తించుచున్న ధీరుడు.

అట్టి త్యాగశీలుని, దేశారాధకుని, ధీరుని జీవితరహస్యమును కూడినమట్టుకు గ్రహించి ధన్యులమగుదము.

పావనమైన గంగాయమునలు సంగమించు దివ్యస్థలమగు గయ (అలహాబాదు) యందు ఆనంద భవనమున ౧౮౮౯-వ సంవత్సరము నవంబరు నెల పదునాలుగవ తేదీని జవాహర్లాలు జననమొందెను.

అతనితండ్రి లోకప్రఖ్యాతపురుషుడగు మోతీలాల్ నెహ్రూ. స్వచ్ఛమైన బ్రాహ్మణుడు. అతని వంశము కాశ్మీరరాజ కౌలవంశము. ఆజానబాహుడు. గంభీరస్వరూపి. ఉదారస్వభావుడు. ఆంగ్లవిద్యలో బి ఏ ప్యాసు కాకపోయినను న్యాయవాదివిద్యనభ్యసించి విశేషద్రవ్యమును గణించెను. ద్రవ్యముతోపాటు యశమునుకూడ అద్వితీయముగా గణించెను. అతడు కాంగ్రెసులో గొప్పస్థానమును పొందినాడు.

జవాహర్లాలు తల్లి నామము స్వరూపరాణి. ఆమెయు కాశ్మీర బ్రాహ్మణియే. ఆమె అనుకూలవతియగు సహధర్మచారిణి. విశేషించి విద్యావతి. దయకు, ఉదారభావమునకు పుట్టినిల్లు. ఆమెది రత్నగర్భము. కావుననే ఆమె గర్భమున జవాహరులాల్‌వంటి రత్నము జన్మించినది—ఆరత్నమును సానపట్టినవాడు గాంధిజీ—ఆశాణవిఘృష్టరత్నకాంతి నేడు భారతదేశమునేగాక ప్రపంచమునెల్ల మిరుమిట్లుగొల్పుచున్నది.

జవాహరు మోతీలాలుని ఏకైకపుత్రుడు. స్తవనీయయగు సాధ్వి విజయలక్ష్మి అతని సహోదరి.

జవాహరు జననసమయమున తండ్రియగు మోతీలాలు అఖండ విభవముతో తులతూగుచుండెను. కాగా జవాహర్లాలు నెహ్రూను పూవులలో పెట్టి ఆంగ్లసంప్రదాయమున పెంచిరి.

కాని ఎంతమత్తు సువాసన యిచ్చినను మధుపము సంపెంగ పూవుచెంతకు పోనట్లే జవాహరు మనస్సు ఆంగ్లసంప్రదాయము నెడ విముఖమైయుండెను. ఎవరైన స్వదేశీయుల విదేశీయులమధ్య కలుగు తగవులను చెప్పుకొనుచుండుచో అతికుతూహలముతో చెవియొగ్గువాడు. ముక్కోపియగు తండ్రియన్న నెహ్రూ భయపడువాడు. కాని ఓర్మికి నిధియగు తల్లివద్ద సర్వము చనవుగా నేర్చుకొనువాడు.

ఆంగ్లసంప్రదాయము గనక జవాహరునకు యింగ్లీషు దాదులు ఆంగ్లాక్షరములను నేర్పిరి. మాతృభాష మంటగలసి దాదుల బాష తలకెక్కినందుకు కించపడినాడు జవాహరిలాల్ జ్ఞానముకలిగిన తరువాత. అతనికి ప్రధమగురువు బ్రూక్సుఅను ఆంగ్లవిద్వాంసుడు. బ్రూక్సుయొక్క ప్రోత్సాహమున అతడు మంచి మంచి గ్రంథములను పఠించినాడు. బ్రూక్సు అనంతరము ౧౯౪౦ లో గార్డను అను నతడు జవాహరిలాల్‌నకు ఉపాధ్యాయుడాయెను.



నవ్యభారత భాగ్యవిధాత జవహారు



జవాహర్ రత్నమును సానపట్టిన మహాత్ముడు.

స్వేచ్ఛాపరులగు పురుషులను, దేశములను తలచినమాత్రమున బాల్యమునందే వానిచిత్తము చివు క్కుమనునది. అట్టి స్వాతంత్ర్యము నకు, తన దేశమునకు ఎప్పుడు లుగునాయని అతడు కుందువా ం. ఏదేశమైన స్వతంత్రతకై పో ంచున్నదని వార్తాపత్రికలలో వా ర్తవచ్చినచో అతడు దానిని ఉత్సాహముగా చదువువాడు.

జవహరునకు పదునైదు వత్సరములు నిండువరకు సుకుమారముగా ఇంటివద్దనే విద్య నభ్యసించినాడు. ఉన్నతవిద్య నభ్యసింప తరుణమువచ్చినది. గొప్పచదువుచదివి తన పండితపదమునకు పసిడిపూత పూయునని ఆశించినాడు తండ్రి. అందుచే అతనిని ఇంగ్లండుపంప నిశ్చయించినాడు. కాని ఏకైక పుత్రునిపై మమకార మతడుకూడ కుమారునితో ఇంగ్లాండు పోవునట్లు చేసినది.

౧౯౦౫ మే నెలలో మోతీలాలు కుటుంబముతో ఆంగ్లదేశమునందలి 'హేరో' నగరమునకు వెళ్లెను. జవాహరిలాల్‌ని ఆనగరమందలి 'పబ్లికుపాఠశాల'లో చేర్చెను. కొమారుడు అక్కడ కొంత స్థిరపడెనను ధైర్యము చిక్కినతరువాత మోతీలాలు తిరిగి యిండియాకు వచ్చివేసెను.

జవాహర్లాలు అద్భుతప్రజ్ఞతో విద్య నభ్యసించెను. తోటిబాలురకన్న ఉపాధ్యాయుల ఆదరాభిమానములను అతడు హెచ్చుగ పడయువాడు. విద్యార్థిగానుండియు అతడు ప్రతిదినము వార్తాపత్రికలను చదువువాడు. పరాధీనజాతులు స్వాతంత్ర్యముకై పోరాడుచున్నట్లు వార్తలు వచ్చినట్లయిన అతడు పులకితగాత్రుడగువాడు. పాఠశాలలో అతని ప్రావీణ్యతకు బహుమానముగా అతినికి ఇటలీరాజ్యమును ఆస్ట్రియా భల్లూకపు పట్టునుండి విడిపించిన దేశభక్తుడు గారిబాల్డీ వ్రాసిన గ్రంథములను బహుమతిగానిచ్చిరి. స్వాతంత్ర్యప్రియుడగు జవాహరిలాల్‌నకు ఆగ్రంథములు నూతనాదర్శముల నుపదేశించినవి.

అట్టి సమయముననే హిందూదేశమున స్వాతంత్ర్యపు వెల్లువ బయలువెడలినది. 'దాదాభాయి నౌరోజీ' ౧౯౦౬ లో కాంగ్రెసు

అధ్యక్షుడయినాడు. జాతీయవిద్య యం దభిమానముండవలెననియు, విదేశవస్తువు బహిష్కరింపవలెనని యు సిద్ధాంతములు చెలరేగినవి. ౧౯౦౭ లో తిలకు, లజపతిరాయి మొదలగు సుప్రసిద్ధనాయకులు తీవ్ర ప్రచారము సాగించిరి. ఇవి అన్నియు స్వాతంత్ర్య పిపాసకుడగు జవాహరును ఆకర్షించినవి.


కాని స్థిరచిత్తుడగు జవాహరు కలవరపడక చదువుసాగించినాడు. హైస్కూలువిద్య పూర్తికాగానే 'కేంబ్రిడ్జిలోని' ట్రినిటీ విద్యాలయములో ప్రవేశించెను. అందులో ప్రకృతిశాస్త్రమును అభిమానముతో నభ్యసించెను. ౧౯౧౦ లో ఎం. ఏ బిరుదమును పొందెను.

ఎం. ఏ. బిరుదము పొందగానే ఐ.సి.యస్. చదువుచదివింపవలెనని తండ్రి తలంచెను. స్వేచ్ఛాజీవితముపై నిచ్ఛకలిగిన నెహ్రూకు అది నచ్చలేదు. విధి వానిని తండ్రులు పోయిన దారినే పొమ్మని శాసించినది. కాగా అతడు ఇన్నర్ టెంపుల్‌లో న్యాయవాదిపరీక్షకు చదివెను. ఆకాలమందు అతడు రాజ్యాంగతంత్రగ్రంథములను పెక్కింటిని చదువుచుండెడివాడు.

విదేశమునుండి ౧౯౧౨ లో స్వదేశమునకు తిరిగివచ్చెను. అలహాబాదు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించెను. తండ్రికి సహాయముగా పనిచేయువాడు. అమితమగు ధనమును, పలుకుబడిని సంపాదించెను.

కాని జవాహరుకి న్యాయవాది వృత్తియందు లేశమైనను ఆశక్తి లేదు. ధనమున్న అతనికి పెనుభూతమువలెనుండెడిది. అతని పవిత్రహృదయములో జాతీయతాబీజములు మొలకలెత్తి ఏపుగ ఎదిగి పంట ముఖమునకు వచ్చినవి.

అదేసమయములో దక్షిణాఫ్రి



జవాహర్ వంటి శాణవిఘృష్టరత్నమును భారతమాత కర్పించిన మోతీలాల్.

కాలో ౧౯౧౩ లో గాంధీ సత్యాగ్రహసమరముచేసి విజయుడాయెను. ఆతరుణమున జవాహరు ఉత్సాహముతో ఉపన్యాసములనిచ్చి అమితధనమును సంపాదించి దక్షిణాఫ్రికాకు పంపించెను.

మహాసంగ్రామము ౧౯౧౪ ఆగస్టులో ప్రారంభమైనది. యుద్ధానంతరము తప్పక భారతీయాశయములను తీర్చెద మనియు, బట్టి భారతీయులు తమకు స్వ... ముల సాయముచేయవలయుని... యు ఇంగ్లీషురాజ్యాంగ వే... కోరిరి. గాంధీజీ అందుకు ... బడెను.

ఆతరుణములోనే ౧౯౧... బిసెంటమ్మ, తిలకుహోంరూలు... గు స్థాపించిరి. దానికి జవాహ... కార్యదర్శిగానుండి అద్వితీయ... గా ప్రజలలో చలనము కలి... చెను.

అదేసంవత్సరమున జవాహ... లు కాలు అను కాశ్మీరబ్రా... ణుని కుమార్తెను వివాహము... కొనెను. ఆమె పేరు కమలాదే... సూర్యకాంతికి కమలము విక... నట్లు కమలాదేవి కీర్తి... ర్లాలు సహచరమున దిగ... వ్యాపించినది. ఆమె స్త్రీ... భూషణము. ఆమె దేశ... క్తికై జైలు జీవనమును ... చుకొన్నది. అందులోనే ... రోగ్యము చెడినది. ౧... ౨౮ తేదిని తుదకు ... దేశమున కర్పించి ... చేరినది.

సిద్ధాంతములను ప్రజ... చుటకు వార్తాపత్రిక ... తలంచినాడు నెహ్రూ. ... 'లీడరు' పత్రిక డైరెక్టరుగా ... ను తనుహోదా చలా... దున తండ్రి, కొడుకు ... వదలి ఇండిపెండెంటు పత్రిక... పించిరి. ఆపత్రికలో జవాహర్లా...

ప్రాణ అగ్నికణములను రాల్చు గంభీర శైలిలో దేశీయసమస్యలను నేకచక్యముగా సమాలోకనము చేయువాడు. స్వతంత్రతా వాయువును పీల్చు పత్రికకు ప్రభుత్వమె సన్మానము నిచ్చునో అట్లే దాని బహుకరించినది. కాని సంపాదకుడగు సి. యస్. రంగయ్యరుకు శిక్ష పడెను. ఆపత్రిక ౧౯౧౯ నుండి ౧౯౨౩ వరకు ఎట్లనో జీవముతో నుండెను. ౧౯౨౩ లో జరిగిన సత్యాగ్రహములో నెహ్రూలిద్దరు శ్రీకృష్ణజన్మస్థానము అలంకరించి నానికో పత్రిక అంతరించినది.

౧౯౧౯ లో 'రౌలటుచట్టు' అమలులో పెట్టి జనుల స్వాతంత్ర్యమును అరికట్ట ప్రభుత్వము జూచినది. ఆ చట్టమును రద్దుచేయించుట కేవలము కర్తవ్యమైనది, గాంధీవంటి దేశీయనాయకులకు. దానికిగాను సత్యాగ్రహసంఘము నొకదానిని స్థాపించిరి. జవాహరు అందు సభ్యుడాయెను. ఏకైక పుత్రుని విడిచిపెట్టుటకు అతని తండ్రి మధనపడియెను.

జలియనువాలాబాగ్ హత్యాకృత్యమును బయట పెట్టు భాగ్యత నాహార్వాలుపై బడినది. ప్రాణములు గడ్డిపోచవలె చూచి భీతిఅన్నది ఎట్టిదో ఎరుగక అసందర్భముగ మోతిలాల్ న్యాయవేత్తల సంఘమునకు కార్యదర్శిగానుండి జరిగిన దుండగములను విశదపరచెను

౧౯౨౦ లో సత్యాగ్రహసిద్ధాంత ప్రకారము అసహాయోద్యమారంభించిరి. ఆవెల్లువలో జవాహరు పూర్తిగ మగ్నుడయ్యెను.

౧౯౨౧ లో విసువు విరామములేకుండ జవాహరు గ్రామసంచారముచేసి కర్షకుల కష్టములను స్వయముగా చూచెను. అప్పుడు అతడు సామ్యవాదమును అవలంబించెను. సామ్యవాదమే ప్రజల బాధలు తీర్చునను నిశ్చయము జవహరులాలునకు అప్పుడే కలిగెను.



దేశభక్త విజయలక్ష్మి కారాగార జీవనము గడపుచుండుటకు కారణముగా ఆరోగ్యమును, సుమను పుత్రులను కోల్పోయిన జవహరు అర్ధాంగి శ్రీమతి కమలా నెహ్రూ.

౧౯౨౨ లో పికెటింగు చేసినందుకు నెహ్రూకుటుంబమునంతను జైలులో పెట్టిరి. వారి నివాసగృహమైన ఆనందభవనములోని వస్తువులను జరిమానా ధనమునకుగాను వేలము పెట్టిరి. కాని ఆ దేశభక్తుని ధన మాశించు దరిద్రులు పెద్ద నగరమందు ఒక్కడుకూడ లేకపోయిరి. కాగా ఒక్కడును వేలముపాటకు రాలేదు.

ఆ సంవత్సరాంతమున ప్రజలలో కలహములు అధికమైనవి. అందుచే కాంగ్రెసుకు కొంత బలము తగ్గినది. క్షీణించినదనుకుని ప్రభుత్వము వారు నెహ్రూనువదలినారు. అతడు వెంటనే నివురు కప్పిన నిప్పువలెనుండిన కాంగ్రెసు సంస్థను ప్రజ్వరింపజేసెను. ౧౯౨౩ కాకినాడ కాంగ్రెసులో జవాహరు కార్యదర్శి అయినాడు. ఆ దేసంవత్సరములో నాభాలో జరుగు ప్రభుత్వపు దౌర్జన్యము చూడవెళ్ళెను. అక్కడ అతనిని బంధించిరి. మోతీలాల్ వైసురాయికి తంతినంపెను. దానికి ఫలితముగా నెహ్రూను వదలిపెట్టిరి.

౧౯౨౩ లో నాయకులు మునిసిపాలిటీలోను, లోకల్ బోర్డులలోను అధికారము వహింపవచ్చుననుటవల్ల జవహరు అలహాబాదుకి చైర్మనుగా ఎన్నుకోబడెను. అతని అమృతహస్తములలో ఆనగరము చాల అభివృద్ధిపొందినది.

౧౯౨౪ లో గంగాపుష్కరము వచ్చినది. అప్పుడు గంగనొద్ద లప్పుకుగా నుండుటవల్ల త్రివేణీ సంగమమున స్నానము చేయరాదని ప్రభుత్వము నిషేధించినది అనునాదయమున గంగలో తప్పక స్నానముచేయవలెనని కోట్లకొలది జనులువచ్చిరి. మాళవ్యా సత్యాగ్రహముచేసినైనను స్నానముచేయ నిశ్చయించి గంగబడ్డుచేరెను. అది చూడవలెనని ఆ నగరము చైర్మన్‌గానున్న నెహ్రూగూడ

వచ్చినాడు. సైనికులు గుర్రముల పైనెక్కి అడ్డుగాకట్టిఉన్న తడకలను కాపాడుచుండిరి.

అపరాహ్ణము తిరిగినది. జనులు కిటకిటలాడుచున్నారు. గంగ కిలకిలలాడు చున్నది. మాళవ్యా పెద్దవాడగుటచే నిదానించుచున్నాడు. అతరుణమున జవహరులాలు స్నానముచేయవలెనను ఇచ్ఛలేకపోయినను ప్రభుత్వశాసనమును నిరశింపవలెనను వారిలో ఒకడు కనుక ధైర్యముగా జెండా చేతపట్టి తడకను దాటి గంగలోనికి ఒక్కమాఱు మునిగి కుకువెట్టి బయటికి వచ్చినాడు. తోడనే మాళవ్యాకూడ గుర్రపుకాళ్ళక్రిందనుంచిదూరి గబగబ గంగలో దిగినాడు. ఇక ఒడ్డు తెగిన గంగవలెజనము బిలబిల గంగలోనికిదిగి పుణ్యము ఆర్జించినది.

౧౯౨౫ లో పురపాలకసంఘాధ్యక్షతను వీడినాడు.

భార్య ఆరోగ్యమునకై యూరప్ వెళ్ళి అక్కడ హిందువుల స్వాతంత్ర్యవాంఛను వెల్లడిచేసి తిరిగి ౧౯౨౭ డిసెంబరులో హిందూదేశముచేరెను. మదరాసు కాంగ్రెసులో పాల్గొనెను. భారతయువకసమితిని స్థాపించి యువకులలో ప్రబోధముగలిగించెను. ఆసంవత్సరము సైమను కమిషన్ బహిష్కారము జయప్రదముగ సాగించినాడు. ౧౯౨౯ లో లాహోరు కాంగ్రెసు సమావేశములో కాంగ్రెసుసభకు అధ్యక్షుడైనాడు.

౧౯౩౦ లో ఉప్పుసత్యాగ్రహము జరిగెను. అందులో మోతీలాలును, జవాహరులాలును జైలులో పెట్టిరి. రాజీకుదురకపోయినను. ౧౯౩౧ లో విడుదలచేసిరి. జైలులోనే మృత్యుదేవతహస్తములచే స్పృశింపబడి మోతీలాలు నెహ్రూ విడుదల అయిన కొలదికాలమునకే పరమపదించెను. ౧౯౩౧ ఫిబ్రవరి ౬-వ తేదీని భారత ప్రముఖులలో



గంగాపుష్కర సందర్భమున జవాహరునిచే సత్యాగ్రహము చేయించిన వృద్ధనాయకుడు మాళవ్యా.

నొకడగు మోతీలాలు అస్తమించెను.

తరువాత రౌండుటేబిల్ కాన్ఫరెన్సు. మహాత్ముడు వెళ్ళినను అది నిష్ఫలయోజనమైనది. తిరిగి సత్యాగ్రహము. నాయకుల అరెస్టులు. అందులో జవహరును కూడ బంధించిరి. గాంధీమహాత్ముని ఉపవాసదీక్షాఫలితముగా ౩౦-౮-౩౩ న జవాహరును, యితర నాయకులను విడుదలచేసిరి.

౧౫-౧-౧౯౩౪ తేదీని బీహరులో భయంకర భూకంపమువచ్చినది. జవాహరు అప్పుడు సర్వశక్తులు ధారపోసి ప్రజలకు సాయముచేసినాడు.

౧౯౩౫ లో ఆయనభార్యకు జబ్బు అధికమాయెను. ఆరోగ్యము కొరకు స్విట్జర్లాండు వెళ్ళినారు కాని కార్యము లేకపోయినది ౨౮-౨-౩౬ తేదీని ఆమె పరమపదించినది. అర్ధాంగలక్ష్మి అస్తమించినను జవాహరు స్థితప్రజ్ఞుడగుటచే విచారపరవశుడుగాక యథాస్థితిని దేశసేవకు గడంగినాడు.

అతడు ౧౯౩౬ లక్నో కాంగ్రెసు సమావేశమునకు అధ్యక్షుడైనాడు. క్రొత్త రాజ్యాంగమును భగ్నముచేయుటకుగాను తీవ్రప్రచారము గావించినాడు.

౧౯౩౭ లో కూడ తిరిగి అతనినే రాష్ట్రపతిగా నెన్నుకొనిరి అతని తీవ్రకృషికి ఫలితముగా ఏడు రాష్ట్రములలో కాంగ్రెసురాజ్యము ఏర్పడినది. తరువాత హరిపుర కాంగ్రెసులో భారమును యువకుడైన సుభాసుపైనపెట్టి కాంగ్రెసు ప్రచారము కావింప అతడు యూరపు వెళ్ళినాడు.

ఈ భారతభాగ్యవిధాతకు రచనయన్న ప్రీతిమెండు. గ్రంథములు చదువుటలో విసుగులేదు. తం కన్న పొట్టి. తల్లికన్న పొడ

ల్లి ౧౯౩౦ జనవరిలో పరమపదిం
నది. ఈతకొట్టుటలో, స్వారిచే
ుటలో అతనికి అమితమైన అభి
ానము. బక్కపలుచగానున్నను
క్తివంతుడు. జైలునందుండగానే
నేక గ్రంథములను వ్రాసినాడు.
తనేయుటయందు, నూలు వడు
టయందు అభిరుచి ఎక్కువ.
ాలదూరము నడచుటన్న ప్రీతి.
ద్యమాంసములు తినడు. (బ్రా
హ్మణులైనను కాశ్మీర బ్రాహ్మణు
మాంసముతిందురు) శాకాహారి.
సంచోదనమునందు కుతూహ
ము అధికము. అతనిమతము సా
్యవాదము. కాని రష్యాసామ్య
ాదమతనికి గిట్టదు.

త్యాగమూర్తి. దేశభక్తి ధు
ంధరుడు, దరిద్రులపాలిటి కల్ప
రువు అయిన జవాహరు భారత
ాత గర్భమున జన్మించినందుకు
ునమెంతయు ధన్యులము.

అనితరలభ్యమైన త్యాగశీలత
అతనిలో మూర్తీభవించినది.

జోనాముఖంలో ఆనందము ఉన్నదిగాని సంతృప్తి కనబడలేదు

భార్యను సంతోషపెట్టేందుకు

"—'జోనా! ఎమిలీని నాభార్యకాకుండ చేసి నీ వామెకు మహోపకారం చేశావు. నా బారినుండి తప్పించి నీ వామె నొక ధనవంతుని చేతుల్లో పెట్టావు.' అన్నాడు. ఈ మాటలు జోనాకు పిచ్చెత్తించినవి."

రచయిత:

పురాణం కుమారరాఘవశాస్త్రి, బి.యే.

౧

నాడు ఆదివారం. మధ్యాహ్నసమయం. హావెన్‌పూల్ పట్నంలోని సెంటు జేమ్సు చర్చిలో సమావేశమైన క్రైస్తవభక్తులంతా, ప్రార్థన ముగిసి వెళ్ళిపోయేందుకు లేచారు.

అంతా నిశ్శబ్దంగా ఉన్నది. దూరాన సముద్రపు అలల చప్పుడు తప్పమరి అలజడిలేదు. అప్పుడు నావికి దుస్తుల్లో ఉన్న ఒక నూతనుడు తలుపుతోసుకుని లోనికి వచ్చినప్పుడు ఫాదరీ కొంచెము ఆశ్చర్యపడ్డాడు.

వచ్చినవాడు ఫాదరీకేసి చూస్తూ అన్నాడు. "ఆసమయమున వచ్చినందుకు నన్ను క్షమించాలి; మేము ఎక్కివస్తోన్న నావ సముద్రంలో మునిగి పోయింది. ఎట్లో నేను మాత్రం బతికి వచ్చాను. నన్ను రక్షించిన భగవంతునికి నాకృతజ్ఞతాసూచకమైన ప్రార్థన చేసుకొని పోతాను."

ఫాదరీ అభ్యంతరపెట్టలేదు. మోకాళ్లమీద నిల్చుని, చేతులు కట్టుకుని, కన్నులు మూసుకున్నాడు ఆగంతుకుడు. అతని పక్కనే ఉన్నది అతని టోపీ. క్రైస్తవులంతా మళ్లీ ఒకసారి మోకాళ్ళమీద నిల్చుని కన్నులు మూశారు.

నావికుని ప్రార్థన ముగియటంతోనే అందరూ బయటకు వచ్చేశారు. కొంతమంది ఆనావికుని జోలిపి అని గుర్తించారు. తల్లి దండ్రులు చనిపోగానే అతడు న్యూఫౌండులాండు వర్తకవ్యాపారమున ఒక నావికుడైనాడు; అందుచేత చాలకాలంనించీ హావెన్‌పూల్ పట్నంలో కనిపించటములేదు.

ఎరిగి ఉన్న వాళ్ళతో మాట్లాడుతూ నడుస్తోన్న జోలిపీ దృక్కులు ముందు పోతోన్న ఇద్దరు బాలికలమీద పడ్డవి. వాళ్లు చర్చిలో అతన్ని చూచారు; ఇప్పుడతన్నిగురించే ప్రసంగించుకుంటూ న చున్నారు. ఒకతె పొట్టిగా ఆమాయ రాలువలె ఉంటుంది; మరొకతె క చెం పొడగరి; ప్రపంచము తెలిసినద వలె కనిపిస్తుంది. వాళ్లనల్లనిజుట్లూ, జములూ, నడుములూ- నీలమండళ్లవ చూచాడు జోలిఫి. వెంటవస్తోన్న ఒక అడిగి తెలుసుకొన్నాడు వాళ్లెవ పొట్టిపిల్ల ఎమిలీ; పెద్దది జోనా. జో ఫీకి జ్ఞాపకంవచ్చింది. చిన్నప్పటి ని రాళ్లే. త్వరగా నడచివెళ్లి కొన్నాడు.

'ఎమిలీ! నీవు నన్నెరగవూ!' పలుకరించాడు, తన విశాలనేత్రాల ఆమెను అవలోకిస్తూ.

'నీవు జోలిపీ కదూ! గుర్తించా సిగ్గుతో ఎమిలీ జవాబిచ్చింది.'

అప్పుడా రెండోబాలిక తన నల కన్నులతో అతన్ని సూటిగా చూచిం

'జోనాను మాత్రం మొదట గు చ లేక పోయాను' అన్నాడు జోలిఫి.

దారిలో జోలిఫి వాళ్ళకు తననౌ భంగము విషయమంతా చెప్పేడు. కొ దూరము పోయాక, ఒక చిరునవ్వు సెలవుతీసుకుని ఎమిలీ పక్క స గుండా యింటికి పోయింది. మరికొ సేపటికి జోనాను కూడ విడువవలసి చ్చింది. కాని, ఏమీ తోచక జో వెనక్కు తిరిగి ఎమిలీ యింటికి వెళ్లా

ఎమిలీ ఓక ఎకౌంటెంటు కూత ఒక చిన్న స్టేషనరీ షాపుకూడ ఉ వాళ్లకు. షాపు వ్యవహారమంతా ఎ చూస్తుంటుంది. జోలిఫి ఆమెయిం

ద్చివప్పుడు తండ్రీ, కూతురూ టీతాగు న్నారు.

అక్కడ జోలిఫి బాగానే ఆదరింపడాడు. టీ తాగుతూ తాను నావికుగా ఉన్నప్పటి అనుభవాలన్నీ కథలలె చెప్పాడు. అవి వినేందుకు ఇరుగురుగు వాళ్ళు కొందరు వచ్చారు. ఏలాతే నేమి ఆనాటి రాత్రికల్ల ఎమిలీ లుసుకుంది- తన హృదయాన్ని జోలిఫి ంగిలించేశాడని. మరి రెండు వారాలు సరికి ఇద్దరు పరస్పరప్రేమతో కట్టుడ్డారు.

మరుసటి నెలలో ఒకనాటి సాయంమప్పుడు ధనికులు నివసించే వీధిగుండా తున్నాడు జోలిఫి. అతనికి ముంగా ఎవరో యువతి వెళ్లుతోంది. మె ఎమిలీ అనుకొన్నాడు మొదట. గ్గరకు రాగానే ఆమె జోనా అని లిసింది. గౌరవముగా సంబోధించి డుగా నడుస్తున్నాడు.

'నీవు ముందు వెళ్లిపో, మనిద్దర్నీగా చూస్తే ఎమిలీ అసూయ పడుతుంది న్నదామె. అది విని. విన నట్టుగా, లిఫి ఏదో సంభాషణ పెంచాడు. ప్పుడు వాళ్లేమి మాట్లాడుకున్నారో, ు చేశారో తరువాత జోలిఫీకి ఏమీ పకంలేదు. అప్పుడే ఆ నావికుని హృయాన్ని పూర్తిగా తన వేపుకు తిప్పి కుంది ఆపిల్ల. నాటినుంచీ అతడు మిలీని ఎక్కువసార్లు, ఇదివరకు వలె, సికోవటములేదు. జోనాతో పరిచ మెక్కువౌతోంది. కొన్నాళ్ళయే స అందరూ అనుకోవడం మొదలు ట్టారు: ''మొన్న మొన్ననే స్వదేశా తిరిగి వచ్చిన జోలిఫి జోనాను పెండ బోతున్నాడు' అని. ఈ వార్త ఎమిలీ చెవులో కూడ పడ్డది.

ఒకనాటి ఉదయం జోనా పరిశుభ్రమైన దుస్తులు వేసుకుని ఎమిలీ యింటికి బయలు దేరింది. ఆ అమాయకురాలి చేతుల్లోనుంచి జోలిఫీని తాను లాగికొనిపోయి ఆమెకు విచారం కలిగించటము జోనా మనస్సుకు బాధ కలిగించింది.

అసలు జోనాకు నావికునిమీద గాఢమైన ప్రేమ లేదని చెప్పవచ్చు. అదికాక, ఆమె ఆశయాలు పెద్దవి. జోలిఫీకన్న ధనవంతుడైన యువకుణ్ణి ఆకర్షిస్తే తన జీవితం సౌఖ్యంగా ఉండదూ! కనుక ఎమిలీ అతన్ని విడిచి పెట్టలేకపోతే, పోనీ, జోలిఫీని ఆమెకు తిరిగి ఇచ్చివేయటానికి జోనాకు అభ్యంతరం లేదు. అందుకోసమే అమె జోలిఫీకి ఒక ఉత్తరం రాసి ఉంచింది. దాన్ని మొదట ఎమిలీకి చూపించేందుకే ఈ రాతకు కారణం.

సాధారణంగా ఎమిలీ తండ్రి ఉదయంపూట ఇంట్లో ఉండడు. జోనా వెళ్ళినప్పుడు ఎమిలీ కూడ కనిపించలేదు. బహుశః, ఏదో పనిమీద బయటకు వెళ్ళి ఉంటుంది, మళ్లీ తిరిగి వస్తుందిగదా అనే ఉద్దేశంతో జోనా షాపులో కూచుంది. కొంతసేపటికి బైటనించి పక్కకిటికీ వద్ద ఎవరో తొంగి చూడ ప్రయత్నిస్తున్నట్లుకనిపెట్టిందామె. ఎవరో కాదు, జోలిఫియే. ఎమిలీ ఏకాంతంగానే ఉన్నదేమో తెలిసికోవాలని అతనికోర్క.

ఎమిలీ యింట్లో అతన్ని కలసికోవడం జోనాకు ఇష్టంలేదు అందుచేత అతనికి కనిపించకుండా ఇంటి లోపలి భాగంలోనికి పోయిందామె, జోలిఫి షాపులోకి ప్రవేశించాడు. ఎమిలి అక్కడ లేకపోవడంచేత అతని ముఖంలో కళ తగ్గినట్టు వెనుక కిటికీలోనుంచి చూస్తోన్న జోనా కనుకుంది. అప్పుడే తిరిగి వెళ్ళిపోబోతున్నాడు. ద్వారం దగ్గర ఎమిలీని చూచి మళ్లీ ఆగిపోయాడు. జోలిఫీనిచూచి ఎమిలీ ఒక అడుగు వెనక్కు వేసింది. తిరిగిపోయే దేమో కూడా.

'పారిపోతా వేమిటి, యెమిలీ! భయమా!' అన్నాడు జోలిఫి! 'భయపడ లేదు, జోలిఫీ! లేదు - లేదు - అతాత్తుగా కనిపించావు కదూ! అందుచేత—' ఆమె హృదయం వేగంగా కొట్టుకుంది.

'నీకోసమే పని ఉండి వచ్చాను.'

'కౌగితాలు కొనుక్కు పోదామనా!'

'కాదు. ఎమిలీ! అదేమిటి, దూర దూరంగా ఉండి మాట్లాడుతున్నావు? నేనంటే అంత నిరసనభావమా?'

'యెబ్బే, లేదు. నేను నిన్ను నిరసించలేను.'

'అయితే దగ్గరకు రారాదూ! మాట్లాడుకుందాం.'

ఎమిలీ తీపిగా నవ్వుతూ షాపులోకి వచ్చి అతని దగ్గరే నిల్చుంది.

'నీవు నాకు మిక్కిలి ప్రియమైన దానివి' అన్నాడతడు.

అలాగనవద్దు. ఆమాట అన్వయించవలసినది మరొకతెకు; నాకుగాదు.'

'తెలిసిందిలే నీ మాటల అర్థం, యెమిలీ! నిన్నటి వరకూ నీకు నామీదగల ప్రేమను తెలిసికోలేక పోయాను. తెలిసికొని ఉంటే ఇలా ప్రవర్తించేవాణ్ణి కాదు. జోనా అంటే నాకు మంచి ఉద్దేశమే ఉంది. కాని, నేనంటే ఆమెకు

రవంత స్నేహభావము తప్ప మరి యెక్కువ ఉన్నట్టు లేదు. నేను మీ యిద్దరిలో భార్యగా యెవర్ని యెన్నుకోవలసిందీ ఇప్పుడు తెలిసికొన్నాను. సముద్రయానము చేసి వచ్చిన నాకేమి తెలుస్తుంది చెప్పు! ఏ స్త్రీలు యెలాంటివారో! మొదటినించీ నీకేసి మొగ్గి ఉన్నాను. నీవేమో సిగ్గుపడుతూ నాకు దూరమౌతున్నట్టు కనిపించావు. అప్పుడు జోనాకేసి తిరిగేను.'

'తరువాత ఇక చెప్పనక్కర లేదు. జొలిఫీ! వచ్చేనెలలో జోనాను పెండ్లాడబోతూ ఇలాగ ఇప్పుడు నాతో—'

అర్ధోక్తిలోనే 'యెమిలీ!' అంటూ ఆమెను సందిట పట్టుకున్నాడు జోలిఫి.

ఇంటి లోపలిభాగంలో ఉండీ సర్వమూ వింటూ చూస్తూన్న జోనా ముఖం వెలవెలబారింది. తనకండ్లు మరలించుకోవాలని ప్రయత్నించింది. కాని మరలించుకో లేకపోయింది.

'ఔను యెమిలీ! నిన్నే నేనీ ప్రపంచంలో ప్రేమించవలసినది. జోనాకు పెద్ద పెద్ద సంబంధాలు చేసుకోవాలని ఉన్నట్టు తోస్తుంది, ఆమె మాటల ధోరణి చూస్తే. నన్ను నీకు వదలివేయటానికి ఆమె కేమీ అభ్యంతరం ఉండదని కూడా చెప్పింది. చక్కని- పొడుగైన జోనాలాంటి పిల్ల నావంటి ఒక సాదా నావికుడికి జోడుకాదు. నీవే నాకు తగినదానివి'' మళ్లీ మళ్లీ ముద్దుపెట్టుకున్నాడు యెమిలీని. అతని బిగి కౌగిలింతలో నలిగిపోతున్నదా పిల్ల.

ఆశ్చర్యంతో యెమిలీ అన్నది. 'నిజమేనా? జోనా నిన్ను వదలుకుంటుందా? ఇది నిజమేనా?'

'ఆమె కిష్టంలేదు నిన్నూ, నన్నూ విచారంలో ముంచడము.'

'మంచివార్త తెచ్చావు. జొలిఫీ! ఇక దబ్బున వెళ్ళిపో. యెవరన్నా వస్తువులు కొనుక్కుపోయే వాళ్ళు వస్తారు.'

మరి నాలుగు నిమిషాలు ఉండి జొలిఫి వెళ్ళిపోయాడు.

ఈ జరిగిన రంగమంతా జోనా హృదయంలో అసూయ నిండుకోవటానికి కారణమైంది. ఆమె అటూ, ఇటూ, చూచి యెమిలీకి కనిపించకుండానే వెనుకద్వారం దాటి వీధిలోకి జారింది. జొలిఫీ వెళ్ళిపోయినప్పటికీఆసమయంలో ఎమిలీని కలసికోవడంకూడా ఆమెకు సమంజసంగా కనిపించలేదు.

జోనాహృదయం బాగా అసూయాపూరితమై పోయింది. జొలిఫీని ఎమిలీకి వదలివేయకూడదని నిశ్చయించుకుంది. ఇంటికిపోయి అతనికి రాసిన ఉత్తరాన్ని చింపి పారేసి తనగదిలో పడుకుంది పోయి. 'ఒకవేళ జొలిఫీ నాకోసమని వస్తే సుస్తీగా ఉన్నానని చెప్పి పంపివేయ' మని తల్లితో చెప్పింది.

కాని జొలిఫీ జోనాయింటికి రాలేదు. ఒక చిన్న ఉత్తరంమాత్రం పంపించాడు తన హృదయాన్ని తెలుపుతూ.

కాని ఆఉత్తరానికి జోనావద్దనుంచి చాలరోజులవరకూ ప్రత్యుత్తరంరాలేదు. అందుచేత చివర కొకనాడు జొలిఫి ఆమెయింటికి వెళ్ళాడు.

జోనాతల్లి బయటకువచ్చి అతనితో మాట్లాడింది: 'మా అమ్మాయి అస్వస్థతగా ఉంటోంది; ఇప్పుడామె నిన్ను కలిసికోజాలదేమో. అయిదారురోజులకింద నీవద్దనుంచి వచ్చిన ఉత్తరమే ఆమె మనస్సుకు చాల బాధకలిగించినట్టుంది.'

జోలిఫీ యేదో గొప్ప అపరాధం చేసినవాడువలె చలించాడు: 'నేను రాసి ఉత్తరం జోనాకు కష్టంకలిగించిందా నన్ను వదలుకోవడ మామెకు [illegible] తోషదాయకమే ననుకున్నానే. అం తే, అమ్మా! నేనా ఉత్తరం అసలు [illegible] యనట్టుగానే భావించుకోమను [illegible] తుర్ని. నన్ను క్షమించమనిచెప్పు. [illegible] రొకసారి వచ్చి ఆమెతో మాట్లాడుత[illegible] ను' అని పలికి అతడు ఇంటికివెళ్ళాడు

మర్నాడు ఉదయమే అతనికి కబు[illegible] వచ్చింది జోనావద్దనుంచి: సాయం[illegible] మప్పుడు టౌన్‌హాల్లోవచ్చి కలసికొమ్మ[illegible]

నాటిసాయంత్రం టౌన్‌హాలు వ[illegible] నుంచి జోనాను ఆమెయింటికి తీసుకు[illegible] పోతున్నాడు జొలిఫీ. ఆమె చేయి[illegible] చేతిలో మృదువుగా పట్టుకుని.

'అయతే, జొలిఫి! నీ వా ఉత్తర[illegible] పొరపాటున రాశావు కదూ! మన[illegible] యథాపూర్వముగా ప్రేమదంపతు[illegible] మేనా?'

'ఔను. నిస్సందేహంగా.'

కొలది రోజుల్లోనే ఇద్దరికీ పెం[illegible] అయిపోయింది. జొలిఫి ఒకనాడు ఎ[illegible] లీని కలసికొని చెప్పాడు: తా నిదివర[illegible] జోనాను అపార్థం చేసుకున్నాననీ జరిగి[illegible] దానికి ఏమీ అనుకోవద్దనీ.

౨

వాళ్ళవివాహమైన ఒక నెల రో[illegible] లకు జోనాతల్లి చనిపోయింది. దం[illegible] తులు జీవనోపాధికై ఒక షాపు పెట్ట[illegible] కున్నారు. కాని భార్యాభర్తలిరువురు వ్యాపారంలో అనుభవం కలవాళ[illegible] కాదు. షాపును ఎంత అభివృద్ధికి తీసుక[illegible] రావాలని ప్రయత్నించినా లాభం లే[illegible] పోయింది.

కొన్ని సంవత్సరాలు గడచినై. ఇ[illegible]

కుర్రవాళ్లుకూడ పుట్టుకొచ్చారు. భ
మీద ఎక్కువ ప్రేమ లేకపోయినా
నాకు ఈ కుమాళ్ళమీద అపేక్ష
క్కువ. వాళ్ళను దేవతలవలె చూచు
టుంది; ఎప్పుడూ వాళ్ళ అభివృద్ధి
కుకుంటుంది. పెద్దపెద్ద చదువులు
ప్పించాలని కుతూహల పడుతుంది.
ని, షాపుమీద వస్తోన్న ఆదాయం
స్తే తృప్తికరంగాలేదు. కుర్రవాళ్లు
స్తుతం వీధిబడిలో చదువుతున్నారు.
ముద్రపు ఒడ్డున ఉన్నారేమో, ఈతా,
, బాగా నేర్చారు.

ఒక ఎమిలీ పరిస్థితు లెలాగ ఉన్నా
చూద్దాం. ఆమె ఇప్పుడొక గొప్ప
వంతుడైన వర్తకునిభార్య. లెస్టర్
దటిభార్య చనిపోయిన తర్వాత ఎమి
చూచి మోహించాడు. కొంతకాలం
కూ, తానెవర్నీ పెండ్లిచేసుకోజాల
చెబుతూ వచ్చింది ఎమిలీ. లెస్టర్
కపట్టి కాలము గడవగా ఆమె ప్రే
కు సంపాదింపగలిగేడు. అది రెండవ
బంధమైనా లెస్టర్ వయసు చెల్లిన
డుకాదు. ఎమిలీకి కూడ ఇద్దరు పు
లు కలిగేరు. వాళ్లు దోసపండ్లవలె
ట్లో దోగాడుతూంటే ఎమిలీ అను
డేది: 'నా జీవితంలో ఇంతసౌఖ్యం
సిపెట్టి ఉందని నే నెప్పుడూ అనుకో
దు' అని.

ఎమిలీ నివసిస్తోన్నది మూడంతస్తుల
డ. జోనా చిల్లరదుకాణానికి ఎదు
గా ఉంటుంది ఆవతలవీధిలో. కేవలం
ర్ష్యచేత ఎమిలీచేతుల్లోనించి పూర్వం
జోలిఫీని లాక్కున్న జోనాకు ఇప్పు
ంతో కష్టంగా ఉంది మనస్సులో.
నకంటే తన స్నేహితురాలు మరీ ఉచ్చ
తిలో ఉన్నది. ఎమిలీ తన మేడలో
నిలువుటద్దాలముందు అలంకరించుకుంటూ
వుంటే జోనా తన చిన్నదుకాణంలో
'ఏమీ అమ్మకంలేదే' అని జుగుప్సతో
కూచోవాలి. ఎమిలీ కనుసన్నల మెల
గుతూ పరిచారికలున్నారు. జోనా కెవ
రున్నారు? ఆమో రెండుమూడు పెన్నీల
సరుకుకోసం వచ్చేవాడికల్లా నచ్చబలు
కుతూ వుండాలి. ఎంత తలవంపు! ఇదా
జోలిఫీని ఎమిలీకి వదలివేయకుండా ఈ
ర్ష పడ్డందుకు ఫలం.

జోలిఫి చాలా మంచివాడనాలి. భా
ర్యయెడల ప్రేమగా—ఆమె మనస్సు
నొవ్వకుండా ప్రవర్తించాడు. రానురాను
అతనికి ఎమిలీపట్ల వుండిన పూర్వప్రేమ
అంతా మామూలు స్నేహభావమునకు
దిగిపోయింది. ఎమిలీకిని అంతే. జోలిఫి
ఆమె కిప్పుడొక మిత్రుడుమాత్రమే. తన
చేతుల్లోనించి జోలిఫిని ఎత్తుకుపో
యిన జోనామీద ఆమెకు కోపము కలిగి
వుంటే జోనాకు కొంత శాంతి కలిగేదే.
అలాగ కాక ఎమిలీ, జోలిఫీ—ఇద్ద
రూ తమ పూర్వప్రేమ మరచి వుండ
టము ఆమెకు అసంతృప్తి చేకూర్చింది.

జోలిఫీకి వర్తకంలో ఏమీ అనుభవం
లేదు. షాపుమీద యెక్కువ లాభమేమీ
రావడంలేదు. ఒక వసంతకాలపు వుద
యాన జోనా, ఆమెభర్త షాపులోకూ
చుని ఉన్నారు. బాలసూర్యుని కిరణాలు
ఎమిలీ మేడమీది కిటికీలగుండా చొర
బారుతున్నవి. జోనా అటువేపే చూ
స్తోంది.

'జోలిఫీ! నీకు వర్తకంలో అనుభవ
మెక్కువగా లేదు. మన కేవిధంగానూ
అదృష్టము పట్టే అవకాశాలెక్కడా
కనిపించడము లేదు' అన్నది జోనా
విచారసూచకంగా.

అందుకు జోలిఫి ఒప్పుకున్నాడు. అస
లామె చెప్పిన దానికల్లా ఒప్పుకోవడమే
అతనిపని. 'జోనా! గొప్పధనవంతుణ్ణి
కావాలనే ఆశ నాకు లేనేలేదు. నాకు
జీవితం సుఖమయంగానే ఉన్నది. ఎలా
గో రోజులుగడవకపోవు' అన్నాడు.

'రోజులు గడవటమా కావలిసింది?
ఎమిలీ చూడు—ఒకప్పుడెంత బీదపిల్ల?
ఇప్పుడెంత పైకెక్కి నిక్కుతోందో!
ఆమె పిల్లలు కాలేజికి వెళ్ళుతారు చదు
వుకు. నీపిల్లలసంగతి ఆలోచించు; వీధి
బడి చదువుతో ముగింపు చెప్పవలసిం
దేగా! అంటూ జోనా కటువుగా మా
ట్లాడింది.

భార్యమాటలతో జోలిఫికి ఎమిలీ
పరిస్థితులు ఒకసారి మనోగోచరమైనవి.
'జోనా! ఎమిలీని నాభార్యకాకుండాచేసి
నీ వామెకు మహోపకారం చేశావు. నా
బారినుండి తప్పించి; నీవామె నొకధనవం
తుని చేతుల్లో పెట్టావు' అన్నాడు. ఈ
మాటలు జోనాకు పిచ్చెత్తించినవి.

విచారంగా అన్నది జోనా: 'అలాన
కటిగొడవ యెత్తవద్దు. జోలిఫి! కొంచె
ము ఆలోచించు. మనము పిల్లలకోసమై
నా ఒకమార్గం వెతకవలె—ఔను,
మనం ధనవంతుల మయ్యేమార్గం!'

'అయితే, మళ్ళీ నావయెక్కడమే
నాబుద్ధికి తోస్తున్న ఉపాయం. ఈ
చిల్లరవర్తకం నాకు తగిందికాదు, నిజ
మే.' అన్నాడు జోలిఫి.

మళ్ళీ నావయెక్కటమా? భర్తను
పరదేశాలకు పంపి ఇంట తానొక్కతె
వుండటము కష్టంకాదూ? అయినా, ధ
నాపేక్ష మిక్కుటంగా వుండటముచేత
జోనావద్దనలేదు. 'మరి వేరేమార్గమేమీ
లేదా?' అని మాత్రం అడిగింది.

'లేదు' అన్నాడు జొలిఫి.

'అయితే, వెళ్ళుతావా జొలిఫీ!'

'వెళ్ళడము నాకు సంతోషమని కాదు. ఈ మన చిన్నయింట్లో లభ్యమాతూన్న సుఖంకంటే సముద్రంమీద నాకెక్కువ వుండదు. కాని, నీ కోసమూ, పిల్లలకోసమూ పోవలసివస్తే పోతాను. అంతకంటే ధనమార్జించే మార్గం నాకింకొకటి లేదు.'

'మళ్ళీ తిరిగి రావడానికి చాలా కాలం పట్టుతుందనుకుంటాను.'

'పట్టవచ్చు.'

మర్నాడు వుదయమే ప్రయాణానికి సిద్ధమయ్యాడు జొలిఫి. ఇన్నాళ్ళనించీ యెక్కడో పెట్టెఅడుగున పడియున్న సైనికదుస్తులను బయటకుతీసి, బ్రష్‌తో శుభ్రపరచి, ఇల్లువిడిచాడు. పూర్వమువలె అభివృద్ధిలో లేకపోయినా న్యూఫౌండులాండు వర్తకం సాగుతూనే వుంది. ఒక ఓడలో భాగస్థుడయ్యాడు జొలిఫి.

జోనా ఇంటివద్ద పిల్లలతో రోజులు గడుపుతోంది. పిల్లలు ఇష్టంవచ్చినట్లు సముద్రపు ఒడ్డునా, హార్బరులో తిరుగుతూంటేవాళ్లు. 'పోనీ, తిరుగనీ' అనుకుంటేది ఆ తల్లి. జొలిఫి ధనవంతుడై తిరిగి వచ్చాక చక్కగా చదువుకుంటారు, యెమిలి పిల్లలవలెనే గణితశాస్త్రం, లాటిన్ భాషా, నేర్చుకుంటారు అనుకుంటేది.

కొన్నాళ్ళకు ఒకసాయంకాల మప్పుడు జొలిఫీ తిరిగివచ్చాడు. అప్పుడు పిల్లలెక్కడో ఆడుకు నేందుకు వెళ్ళివున్నారు. జోనా ఒక్కతే కూచునివుంది ఇంట్లో భార్యాభర్తలు మళ్లీ సంతోషంతో కలసికొన్నారు.

కొంతసేపు కులాసాగా మాట్లాడుకున్న తర్వాత జొలిఫీ సంతోషంతో ఒక పెద్దసంచీ తీసి, అందులోనించి పౌనులూ, గినీలు, జోనా ఒడిలో కుమ్మరించాడు. 'చూచుకో, జోనా! నీ కోర్కె నెరవేరిందా?' అన్నాడు.

జోనాముఖంలో ఆనందము వున్నది గాని సంతృప్తి కనబడలేదు. 'ఈ బంగారు నాణేలు చాలవున్నవి; కాని ఇంతేనా నీవు తెచ్చినదంతా!' అని అడిగింది.

'ఇంతేనా అంటున్నావా? జోనా! లెక్కించుకో; మూడువందల పౌనులున్నవి; చాలదూ?'

జోనా డబ్బునుగురించిన ప్రసంగం పెంచలేదు. అంతలో పిల్లలువచ్చారు. మర్నాడు ఆదివారం. చర్చికిపోయారు అందరూ. జోనా భగవంతునికి కృతజ్ఞత తెలుపుకుంది. కాని ఆమెకు సంతృప్తి కలుగలేదు. ఒకనాడు జొలిఫీ భార్యనడిగేడు: 'జోనా! నేను తెచ్చినధనంతో నీవు తృప్తిపడ్డట్టులేదే' అని.

అందుకు జోనా చెప్పింది: 'ఔను, జొలిఫి! మనం వందలు లెక్కించుతున్నాం! వాళ్లు వేలులెక్కిస్తారు' అంటూ అవతలవీధిలోని మేడకేసి తలయెగురవేసింది. 'నీవు వెళ్ళినతర్వాత ఒకబండీ, రెండు గుర్రాలూ కొన్నారు వాళ్ళు' అని కూడ చెప్పింది.

'అలాగా?'

'జొలిఫీ! నీకు ప్రపంచము యెలాగు తిరుగుతున్నదో తెలియటము లేదు.—పోనీలే, మనకున్న దే చాల్లే. కాని యెలాగైనా వాళ్ళు భాగ్యవంతులు; మనం బీదవాళ్ళం.'

ఒకసంవత్సరం తిరిగిపోయింది. జోనా
ఏదో విచారంగానే వుంటూంటేది. పిల్ల
లు యధాపూర్వంగా హార్బరుచుట్టూ,
సముద్రపుఒడ్డునా, తిరుగుతూనే వుంటే
వాళ్ళు.

ఒకనాడు జొలిఫి అడిగేడు: 'జోనా
నీవేమీ సంతోషంగా వుండటము లేదు.

'ఔను. ఒకప్పుడు యెమిలికంటే భా
గ్యవంతురాలనదగి వున్నాను. ఇప్పుడో—

జొలిఫి సంభాషణ పెంచలేదు. అల
గైతే మరొకసారి న్యూఫౌండులా
డుకు ప్రయాణంతగిలేలాగు వుందని మ
త్రం అనుకున్నాడు. మరికొన్నాళ్లకు
ఒక సాయంత్రం సముద్రపుఒడ్డున షికా
రుచేసి, ఇంటికివచ్చి, జోనాతో ప్రస
గం తెచ్చాడు: 'అయితే, జోనా! మర
కసారి నేను ప్రయాణమై వెళ్ళితే
కోర్కె తీర్చగలను. కాని—'

'నా కోర్కె యెలాగుతీర్చగలవు?

'వందలు కాదు; వేలే లెక్కపెట్ట
కుంటావు కాని—

'కాని? ఏమిటి?'

'పిల్లలను కూడ నాతో పంపాలి.'

జోనా ముఖం రక్తంలేకుండా అయి
పోయింది. 'వద్దు; పిల్లల్నిపంపలేను
అన్నది తొందరగా.

'ఏమి?'

'నా కిష్టంలేదు. సముద్రయానము
పాయాలతో కూడుకున్నది. పిల్లల
పంపలేను.'

'అయితే సరే, వద్దులే.'

మర్నాడు జోనా జొలిఫిసరసనచే
నిమ్మదిగా అడిగింది: 'కుర్రవాళ్ళకూడ
తీసుకువెళ్ళితే యెక్కువ లాభ
వస్తుందా?'

'ఔను. నేనొక్కణ్ణేపోతే యెం
తేగలుగుతానో అంతకు మూడురెట్ల

స్తాం.' కొంచెముసేపు నిశ్శబ్దంగా న్న తర్వాత జోలిఫీ ఇంకా చెప్పేడు: ంనకుర్రవాళ్ళు సముద్రపు ఒడ్డునా, ర్బరుచుట్టూ తిరుగుతూ సముద్రయా నికి తగినంతజ్ఞానాన్ని బాగా ఆర్జించి న్నారు. వాళ్ళను నాతోకూడా తీసుకు ళ్ళితే—'

'చాల అపాయాలు వుంట వనుకుం ను. పైగా ఏవో యుద్ధాలు వస్తవని ండ పుకారుగావుంది' అన్నది జోనా ంతమనస్సుతో.

పిల్లలుకూడ తండ్రికివలెనే మెత్తని ళ్లు. ఓడయెక్కి పోవాలనే సరికి ంతో వుత్సాహపడ్డారు. జోలిఫీ ్యపొండులాండు ప్రయాణానికి సిద్ధం నే వున్నాడు. ఇక జోనాఒప్పదల క్కటే తరువాయి. చాలరోజులవరకు ల్లలను పంపటమామెకు ఇష్టం లేక యింది. కాని, యెమిలీ వుచ్చదశను గాన్తూ యెలాగ సహించటము? చివ ప పిల్లలతో సహాజోలిఫీ ప్రయాణమవ నికి ఒప్పుకుంది. జోలిఫీ చాల ఆనం ంచాడు. ఈవరకు రెండుసార్లు వెళ్లిరా దూ! భగవంతుడతన్ని రక్షించలేదూ?

జోనా ఒక్కతే మిగిలిపోయింది ంట్లో. పాపం! ఈసారి పిల్లలుకూడ రు తనకు తోడు,

3

ఒక శీతాకాలపు సోమవారంనాడు డ ప్రయాణమైపోయింది. ఆనాడు ోనా ఉదయాన్నే లేచిందిగాని, చాల పటివరకూ తనగదిలోనే పడుకుంది చారంగా. జోలిఫీ ఇద్దరు కుమాళ్ళ ోకూడ ప్రయాణానికి సిద్ధమాతున్నా ు. వెనుకటిసారి—జోలిఫి ఒక్కడే ళ్ళినప్పుడు తొమ్మిదిగంటలకు ఇంటి నుంచి బయలుదేరాడు. ఈసారికూడ ఆ సమయానికే వెళ్ళుతారనుకుని సరిగ్గా తొమ్మిదింటికి తనగది వెడలివచ్చింది జోనా. అక్కడెవరున్నారు? భర్త లేడు; పుత్రులూలేరు. తలుపుచక్క మీద సుద్దముక్కతో రాసిన అక్షరాలే వో ఉన్నవి: 'అమ్మా! వెళ్ళిపోతు న్నాం' అని.

వేగంగా హార్బరువద్దకు పరుగెత్తుకు పోయింది జోనా. కాని, అంతకుమును పే ఓడ రేవువిడిచి పయనమైపోయింది. దూరాన ఓడ పైభాగంమాత్రం కనబడు తోంది. అందులోని మనుష్యులెవరూ ఆ మెకు కనిపించలేదు. 'నేనేవాళ్ళను ఇం టినుండి తోలేశాను' అన్నమాటలు ఆమె నోటివెంట అప్రయత్నముగా వెలు వడ్డవి. కన్నులనిండా నీళ్లు కమ్మినవి. 'అమ్మా! వెళ్ళిపోతున్నాం' అని కుర్ర వాళ్లు తలుపుచక్కమీద తనకుద్దేశించి రాసి పోయినమాటలు తలపుకువచ్చి హృదయం చించుకుపోతోంది.

చివరకు ఇల్లుచేరింది. తనషాపులో కూచుని ఎమిలీమేడకేసి చూచింది. అప్పు డామెముఖం కొద్దిగా వికసించింది; తన భర్త తిరిగి వచ్చాక ఎమిలీతో సరితూగ కలుగుతుంది కాదూ!

ఎమిలీ ఎన్నడూ జోనాముందు తన ఆధిక్యత ప్రకటించి ఉండలేదు. జోనా ను ఎప్పుడైనాకలిస్తే స్నేహవాత్సల్య ముతో తన సరిసమానురాల్నివలె ఆద రించేది.

వసంతకాలం వొచ్చింది; పోయింది. షాపుమీదవస్తోన్న కొద్దిలాభంలో జో నా కాలక్షేపంచేస్తోంది. ఎమిలీయే ఆమె షాపులో వస్తువులు చాలాభాగం కొను క్కుపోతూంటేది ధర విచక్షణ లేకుం డానే.

వర్షాకాలమూ వచ్చింది. తలుపు చక్కమీద పిల్లలు రాసిపోయిన వాక్యం చూచినప్పుడల్లా జోనాకు కన్నీళ్లు వె ల్లువలౌతున్నవి.

క్రిస్టమస్ పండుగవచ్చింది; ఎమిలీ కొడుకులు సెలవుల్లో కాలేజినుంచి ఇం టికి వచ్చారు. నీటిలో మునిగినవాడు ఊపిరి బిగబట్టినస్థితిలో ఉంది జోనా. మళ్ళీ వొచ్చే వసంతకాలందాకా ఆగాలి. అప్పుడు జోనాకు ఎంత ఆనందం!

జోలిఫీ తిరిగి రావడానికి ఇంకా రెం డునెలల గడువు ఉంది. కాని జోనా హృదయం ఊరికే ఆరాటపడుతోంది. కొన్నినెలలనించీ భర్తసమాచారమూ, పిల్లలక్షేమమూ—ఏమీ తెలియటంలేదు, ఒక్క ఉత్తరమేనాలేదు వాళ్ళదగ్గర నుంచి. మనస్సు చాల ఆతుర్దాగాఉండి, ఒకనాడు ఎమిలీని రమ్మని కబురుచేసింది. ఆమె వచ్చింది కట్టుకున్న కొత్తపట్టు గౌను కచ్చెళ్ళచప్పుడుతో.

జోనా అన్నది: 'ఎమిలీ! నీవు చాల అదృష్టవంతురాలివి. నిన్ను సంపల్లక్ష్మి వరించింది. నేనో—'

'అలాగ అనుకోవద్దు. నీభర్త తిరిగి వస్తాడుకదా, ధనసంపన్నుడై' ఎమిలీ సానునయంగా అన్నది.

'జోలిఫి తిరిగివస్తాడా! నాపిల్లల్ని మళ్ళీ నేను చూడగలుగుతానా? కొన్ని నెలలనించీ వాళ్ళసమాచారమే నాకు తెలియడం లేదు.'

'జోనా! ఆతుర్దాపడద్దు. వాళ్ళ ఓడ మన హార్బరుచేరటానికి ఇంకా గడువు ఉన్నది కదా!'

'అబ్బ! ఏమోకాని, ఎమిలీ! నాకు భర్తృవిరహం, పుత్రవియోగం, గ స్స

హాముగా ఉన్నవి.''

'అయితే ఎందుకుపంపావు వాళ్ళను?'

'ఔను. నేనేపంపాను. ఎందుకు పంపానంటావా? ఎమిలీ! చెబుతావిను. కోపపడకు. నీవేమో ధనవంతురాలివి. నేనో— నేను ఈర్ష్యావిలబుద్ధిని. ఎమిలీ! నన్ను నిరసిస్తావేమో!'

'జోనా! మనం చిన్ననాటినించీ స్నేహితులం. నీవునాకు సోదరివంటిదానివి.'

నిజంగా సోదరివలెనే ఆదరించింది జోనాను కష్టపురోజుల్లో. తిరిగి చలికాలం వొచ్చింది. ఆనాడే జోలిఫి రావలసినరోజు. చాలా ఓడలు వచ్చినై హార్బరుకు. కాని, జొలిఫిని తెచ్చిన ఓడ ఒక్కటీలేదు. జోనాగుండె తీవ్రంగా కొట్టుకుంది. ఆమెకు సముద్రమంతా ఒక భయంకరరాక్షసివలె కనపడ్డది.

జోలిఫి ప్రయాణమై పోయేముందు జోనాతో చెప్పాడు: తాను కుమాళ్లతో క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, చర్చికిపోయి, భగవంతునికి కృతజ్ఞతాపూర్వకమైన ప్రార్థన చేస్తానని—పూర్వం నౌకాభంగము జరిగి తాను రక్షింపబడినప్పుడు చేసినట్టుగా. ఆమాటలు జోనాకు బాగా జ్ఞాపకమున్నవి. ప్రతి ఆదివారం చర్చికివెళ్లేది. వెళ్లి, ముమ్ముందుగా కూచుని తదేకదృష్టితో చూస్తుండేది. ఇరవైసంవత్సరాల పూర్వంజోలిఫీ అక్కడ మోకరిలి ప్రార్థనగావించిన స్థలాన్ని. టోపీ పక్కనే ఉంచుకుని, మోకాళ్లమీదనిల్చి, ప్రార్థనాశీలుడైయున్న నాటి అతని యౌవన విగ్రహం ఆమె స్మృతిపథంలో బాగా హత్తుకుపోయి ఉంది. భగవంతుడు దయామయుడు. తప్పకుండా తనభర్త మళ్ళీ తిరిగి రావాలి; ఇరుపక్కలా కుమాళ్లు ఆభరణాలవలె మెరుస్తూ, అతడు అదేస్థలంలో మళ్లీ భగవత్ప్రార్థన చేయాలి. ఇది ఆమె కోరిక.

అలాగ తదేకదృష్టితో ఆస్థలాన్నే చూస్తోంటే నిజంగా పుత్రసహితుడై జోలిఫి అక్కడ నిల్చిఉన్నట్టుగానే కన్నులకు పొడకట్టేది జోనాకు. అటు, ఇటు, సుకుమారులైన పుత్రులు, మధ్యన కొంచెము స్థూలమైన జోలిఫివిగ్రహం, ముగ్గురూ చేతులుజోడించుకుని భగవధ్యాన పరులై ఉండటము—ఈ ఆమె భావన కాలక్రమేణా ఒక జాడ్యముగా పరిణమించింది.

కాని వాళ్లు రానేలేదు. భగవంతుడు దయామయుడే; కాని ఆమె హృదయభారాన్ని తగ్గించ పూనుకోలేదింకా. ఆమె వాళ్లను తన దురాశకు బానిసలనుగా చేసినందుకు అనుభవిస్తోన్న పాపానికి నిష్కృతి కాలేదు.

రాను, రాను, ఆమెకు నిరాశ, నిస్పృహకలిగినవి. వాళ్లఓడ రావలసిన దినము దాటిపోయి నెలలు గడచినై. సముద్రం మీద దూరాన దిక్చక్రంవద్ద ఏదైనా నల్లటి మచ్చవలె కనిపిస్తే అదే తనభర్త ఎక్కివస్తోన్న ఓడ అనుకుంటుంది. గృహద్వారంవద్ద ఏమి అలికిడైనా 'వాళ్లేవచ్చారు' అనుకుంటుంది.

కాని వాళ్లు రానేలేదు. ప్రతి ఆదివారమూ చర్చిలో ఆమెకు కనిపిస్తూండే భర్త, కుమాళ్లు, నిజమైనవ్యక్తులుకాదు. ఆ ఒంటరితనంలో, ఆ దుఃఖంలో, పాపం! జోనా తన పాపువ్యవహారమే మాచుకోవటం మానివేసింది.

ఇటువంటి పరిస్థితుల్లో ఎమిలీ జోనాకు చేతనైనంత సాయం చేయాలని ప్రయత్నించింది. కాని జోనా ఆమెను ఏవగించుకుంటూ ఉండేది.

'నీవంటే నాకు అసహ్యం. నీముఖం చూడలేను' అనేది జోనా ఎప్పుడైనా ఎమిలీ తన దరికివొస్తే.

'కాని నీకేదేనా సాయంచేసి, చేతనైనంత ఓదార్పు ఇవ్వాలని నాకోరిక' అనేది ఎమిలీ.

'నీవొక భాగ్యవంతుని భార్యవు. నీకు చక్కని కొడుకులున్నారు. నేను అభాగ్యురాలిని. నాతో నీకేమిపని?'

'జోనా! నీవు నాతోవచ్చి మాయింట్లో ఉండు. ఇక్కడ ఒంటిగా నీ వుండలేవు.'

'ఒకవేళ వాళ్లువచ్చి, నేనిక్కడలేకపోవటంచూస్తే ఏమౌతుంది? నీవు నన్నూ, వాళ్లనూ ఎడబాపేందుకు చూస్తున్నావా! నేనురాను. ఇక్కడే ఉంటాను. నీవంటే నాకసహ్యం. నీదయాదాక్షిణ్యాలు నా కక్కరలేదు.

కాలంగడవగా జోనాకు ఇంటి అద్దె కూడ ఇచ్చుకోలేని పరిస్థితులు వచ్చినై. అప్పుడు ఎమిలీయింటికే చేరక తప్పింది కాదు. ఎమిలీ ఆమెకొక గది ఏర్పాటు చేసింది రెండో అంతస్తు మీద.

పాపం! జోనాకు ముఖమంతా పాలిపోయింది. తలంతా నెరిసింది. ఇంకా వాళ్లెన్నడో వొస్తారనే ఆశ విడువలేదామెను. ఎప్పుడేనా ఎమిలీ ఆమెను చూచేందుకు వొస్తే ఇలాగ అనేది:

'నన్నిక్కడికెందుకు తెచ్చావో నాకు తెలుసునులే. వాళ్లు వొస్తారు. వచ్చి, నేనా యింట్లో లేకపోవటం చూచి తిరిగి వెళ్లిపోతారు. ఈవిధంగా నామీద కక్షతీర్చుకోవాలని నీ ఉద్దేశం కాదూ!'

దుఃఖసంతప్తయైఉన్న జోనా కఠినవాక్యాలన్నీ ఎమిలీ సహించేది. ఆమెకు

నమ్మకమే—ఆమెకేమిటి? ఆ పట్నం లోని వారందరికీ నమ్మకమే: జోలిఫీ పిల్లలతోసహా ఏనాడో సముద్రానికి ఆహుతి అయినాడని. వాళ్లపడవ మునిగి పోయి ఉంటుందని కొన్ని సంవత్సరాల నుంచీ ప్రజ లనుకుంటూనే ఉన్నారు. కాని జోనాకుమాత్రం ఆశఉంది. రాత్రి ప్పు ఏమి అలికిడి అయినాసరే, మేల్కొని, లాంతరుపట్టుకుని, కటకటాలదగ్గర కొచ్చి, పూర్వము తానుఉన్న యింటివేపు చూస్తుంది. అక్కడ ఎవరూ లేకపోవటంచూచి, నిరుత్సాహంతో తిరిగి వచ్చి పడుకుంటుంది.

డిసెంబరునెలలో ఒకానొక చలి రాత్రి. జోనా తన భర్త-పిల్లల క్షేమముకై భగవత్ప్రార్థనచేసుకుని, పదకొండు గంటలయేసరికి పడుకుని నిద్రపోయింది. జోలిఫీ ఆమెను విడిచివెళ్లి నాటికి ఆరుసంవత్సరాలు.

ఒంటిగంటా రెండుగంటల మధ్య జోనాకు మెలుకువ వచ్చింది. వీధిలో ఆమెకు వాళ్ల అడుగులచప్పుడువలె వినిపిస్తోంది. జోలిఫీమాటలూ, పిల్లల పలుకులూవలె ఏమిటో చెవులబడుతున్నై. చివాలున పక్కమీదినించిలేచి, జోనా మేడదిగి వీధిలోకి వచ్చింది. మంచు దట్టంగా కురుస్తోంది. ఆమె తిన్నగా నడిచి వెళ్లింది ఇదివరకు తాను భర్తతో, పిల్లలతో నివసించిన యింటిముందుకు. కాని, ఎవరూ లేరక్కడ. ఆ అభాగిని, పాపం! అటూ, ఇటూ, చెప్పులుకూడ లేని పాదాలతో తిరిగింది వాళ్లకోసం. కాని, ఎవరూ కనిపించలేదు. చివరకో యింటితలుపు గట్టిగా తట్టింది పాపం. వాళ్లువచ్చి, బహుశః ఆయింట్లో ఆరాత్రికి పడుకుని ఉన్నారేమో అనుకుంది.

కొన్ని నిమిషాల అనంతరం ఆయింట్లో కొన్నాళ్ళనించీ అద్దెకు ఉంటోన్న ఒక యువకుడు తలుపుతీసుకు వచ్చి జోనాను చూచాడు.

‘ఎవరైనా ఈయింటికి వచ్చారా ఈ రాత్రి.’

‘నీవేనా! జోనా!’ అంటూ ఆయువకుడు—భర్తకోసం, పిల్లలకోసం, తపించి, తపించి, ఆస్థితికి వచ్చిన ఆమెను ఎరిగి ఉన్నవాడు కావడంచేత జాలిగా మృదువుగా అన్నాడు:

‘ఎవరూ రాలేదమ్మా!’

నియంత ముసోలినీ హావభావములమీద ఇటలీభావి ఆధారపడి ఉన్నది.

బెనిటో ముసోలినీ

అవ్యక్తస్థితిలోనుండిన ఆత్మదేశమును అభ్యుద్ధరించి ఆత్మదేశీయులకు ఆరాధనీయుడై వెలుగొందుచున్న ఇటాలియన్ నియంత జీవిత కథనము.

ప్రజాస్వామిక ప్రభుత్వములందే రాజకీయరంగమున పాల్గొనుచుండు ప్రతి రాజకీయవేత్తయు ప్రజాబాహుళ్యముయొక్క తీక్ష్ణవిమర్శకు గురియగుట మనము తఱుచు చూచుచునే యున్నాము. అట్టియెడ నిరంకుశ పరిపాలనము సాగించుచుండు నియంతల విషయమై వేరుగ చెప్పనక్కరలేదు—ప్రజల విమర్శన మరింత తీక్ష్ణమైయుండుననుట !

నేటి నియంతలలో ముసోలినీ ఒకడు. ఇటలీ దేశమునకు ప్రధాని. అతని హావభావములమీదనే ఇటలీ భావి ఆధారపడియున్నది. ఆత్మజాతి ఔన్నత్యమునకై ఆత్మజీవితమును తృణప్రాయముగా చూచు ఆధీరుని, ఆవీరుని జీవితము ధైన్యమైనది. ఆ దేశభక్తుని, ఆజాతీయ నాయకుని జీవితము మనకు స్మరణీయమైనది.

నేడు ఒక గొప్పజాతికి పాలకుడైయున్న ఆతనికి ఒకప్పుడు తినుటకు తిండిలేదు. పండుకొనుటకు పక్కలేదు. బ్రెడ్జీలక్రింద ప్రకృతిమాత నిర్మించిన యిసుక తిన్నెల పాన్పులపై శయనించినాడు. నేడు ప్రపంచదృష్టిలో అతడొక దేవేంద్రుడు. అవ్యక్తస్థితిలోయున్న దేశమును పట్టిపైకి తెచ్చినాడు. ప్రపంచములో ఇటలీయన్న పరరాజ్యములకు భీతికొల్పునట్లు చేసినాడు. నేటి ఇటలీ ప్రజలకుఅతడు దేవదేవుడు.

ముసోలీనీ ౧౮౮౩-వ సంవత్సరమున జూలై ౨౯-వ తేదీని 'వరానొడికోస్తా' అను పల్లెలో జన్మించాడు.

ముసోలినీ తండ్రిపేరు ఆల్స్సాండ్రో. అతడు కమ్మరిపని చేయువాడు. తాతల తరము నుండియు ముసోలినీ వంశీయులు యుద్ధవీరులని ప్రసిద్ధికాంచినారు. ఆల్స్సాండ్రో బలిష్ఠుడు. అతనికి సామ్యవాదమన్న అభిమానము. సంధ్యాసమయములందు తీరికగానున్న తరి సామ్యవాదసిద్ధాంతములను ప్రజలకు బోధించువాడు. ఉదారస్వభావుడు. అతనిని రోమోగ్నాలో సామ్యవాదమును గూర్చి ఉపన్యసించుచుండగా అరెస్టుచేసి జైలులోపెట్టిరి. జైలు జీవనములో అనారోగ్యము పాలబడి తుదకు మృత్యుదేవత వాతపడినాడు. తండ్రిచనిపోవు సమయమునకు సోషలిస్టుదినపత్రికయగు 'అవంతి'కి సంపాదకుడుగా నున్నాడు ముసోలినీ.

ముసోలినీ తల్లి 'డొనారోశా'. ఆమె శాంతికి దయకు నిధి. ముసోలినీకి తల్లియందు భయభక్తులు మెండు. ప్రేమ అపారము. ఆమె ఒక ప్రాథమిక విద్యాశాల నిర్వాహకురాలు. ఆమెయే అతనికి ప్రథమగురువు.

బాల్యమున ముసోలినీ తన సోదరునితో కలసి ఇంటికి సమీపమందున్న సెలయేరులలో యిసుకతో ఆనకట్లు కట్టి నీటిప్రవాహమును వేరుమార్గమున మరలించువాడు. అది అతనికి వినోదముగానుండునది. నేడురాజ్యాంగప్రవాహమునకు అనకట్టు కట్టి దానిని ఆధీరుడు వేరుమార్గములను పెట్టుచున్నాడు! రెక్కలురాక గూండ్లలో కిలకిలారవము చేయు చిన్నపక్షులను పట్టి నిర్దయుడై చంపునంతటి చపలుడు బాల్యమందు ముసోలినీ.

తల్లివద్ద విద్య పూర్తిఅయినది. తరువాత ఆపల్లెకు రెండు

ళ్ళ దూరమందున్న 'ప్రిడాపి హా' అను పట్టణమునందలి పాఠ లకు అతనిని పంపినారు. అచ్చటి గాలురు. ముసోలినీని 'పల్లెటూరి చ్చా' అని హేళనచేసి, రాళ్లురు వ్వారు. ప్రిడాపియోలోని విద్య గా ర్తి అయినది. తరువాత ఫీన్ లోని బోర్డింగుస్కూలులో ప్ర శ పెట్టినారు. వేకువనే లేచుట, ద్ధగా చదువుట, పెందలకడ నిద్ర వుట మున్నగు విద్యార్థివిధులు లవడు సమయముననే ఆతడచ్చ చదువుకు స్వస్తిచెప్పినాడు.

చదువునకు తిలోదకమువదలిన యువకుడు తండ్రి కమ్మరి కొలిమిలో పనివాడుగాచేరి సమ్మెట కొట్టుచుండువాడు. ఆరోజులలో తండ్రి ప్రచారముచేయు సామ్యవాద సిద్ధాంతములు ఏమియు అర్థముకాలేదు. కాని అప్పటి ప్రభుత్వముయెడల ప్రజలలో అసంతృప్తి యున్నదని మాత్రము గ్రహించినాడు. తల్లిమాత్రము ముసోలినీని చూచి "వీడు యేదో మహాత్కార్యంచేస్తాడు"అని చెప్పుచుండునది భర్తతో. అదివిని ముసోలినీ అప్పట్లో గర్వించువాడు కాదు. తల్లిదండ్రులు అతనికి ఆకమ్మరముపని పనికిరాదని చదువుకొనమని బలవంతముచేసినారు. అతని కిష్టము లేక పోయినను మాతృదేవి ఆజ్ఞ శిరసావహించి ఉపాధ్యాయ వృత్తికి అనువగు డిప్లమో సంపాదించినాడు.

ఉపాధ్యాయవృత్తిలోనుండి రాజ్యాంగవేత్తలైన వారు పెక్కుమంది ఉన్నారు. అప్పుడు ముసోలినీకి ఉద్యోగముకొరకు భగీరథప్రయత్నములు చేయుట తప్ప మరి ఏమియు గోచరించలేదు.

ఆ రోజులలో పలుకుబడియున్న పెద్దలను ఆశ్రయించి సిఫార్సు ఉత్తరములు సంపాదించుటయే అతని కర్తవ్యముగా కనుపించెను. కాని గార్టిరిలో జరిగిన ఉపాధ్యాయుల పోటీపరీక్షలో జయమందుటచే సిఫార్సు ఉత్తరములు సంపాదింపవలసిన అగత్యములేకనే ఉద్యోగము దొరికినది. ముసోలినీ ఉపాధ్యాయుడైనాడు. ఏడాదిపాటు పనిచేసి మంచిపేరు సంపాదించి పైవారి మన్ననల నందినాడు.

సెలవులకు పాఠశాల మూసినారు. స్వగృహమునకు పోవుటకు మనస్కరించలేదు. దేశాంతరమునకు పోవలయునని బుద్ధిపుట్టినది. కాని చేతిలో పైసాలేదు. అంత మాత్రమున అతని సంకల్పము సడలలేదు. ధైర్యమే ధనముగా ముసోలినీ తెగువతో ఇటలీ పొలిమేర దాటి స్విడ్జర్లాండుచేరెను. ఆ విదేశమున ఆనిర్ధనుడు పడరాని ఇక్కట్లు పడెను.

ఆ కష్టములే ముసోలినీ అనంతర కాలమున ఘనుడనుటకు పునా

దుర్తైనవి. అవియే అతనిని దృఢత్వము గలవానిగా చేసినవి. అవియే అతనికి గురువులు అయినవి. ముసోలినీ స్విడ్జర్లాండు ప్రవేశించుసరికి పదియుతొమ్మిది వత్సరములవాడు.

స్విడ్జర్లాండులోని అతని జీవితము దుర్భరమైనది. పొట్టపోసికొనుటకు కూలివాడుగా పనిచేసినాడు. సాధారణముగా తాపీపని చేయువాడు. ఒక్కొక్కప్పుడు మామూలు కూలివానిగా పనిచేయవలసి వచ్చునది. దినమునకు ౧౨౦ సారులు ఇటుకలగంప నెత్తినపెట్టుకుని నిచ్చెన ఎక్కిదిగువాడు. స్విడ్జర్లాండు దేశపు నగరములలోనొకటియగు జినీవాలో అతడొకప్పుడు పండుకొనుటకు స్థలములేక బ్రెడ్జిలక్రింద నిద్రించువాడు, ఆదినములలోనే అతడు ఇటలీభాషనుండి ప్రెంచిభాషలోనికి, ఫ్రెంచి నుండి యిటలీభాషలోనికి వ్యాసములను తర్జుమా చేయువాడు. స్విజ్జర్లాండునకు వలసపోయిన కూలీల హక్కులను గూర్చి వ్యాసములు వ్రాసి, ఉపన్యాసములు ఇచ్చి ఆందోళన చేయసాగినాడు.

ఆరోజులలో ఆకలిబాధయన్న ఎట్టిదో తెలుసుకొనినాడు. అయినను క్షుద్బాధను సహించువాడు. కాని అప్పులకై ప్రాకులాడువాడు కాదు. ప్రక్కవారి దయనైనను కోరువాడుకాదు. యాచించి తినుట అతని మతముగాదు. ఎట్టికొర్కెలు లేకండ చేసుకొనువాడు. అప్పుటప్పుట తండ్రివద్దనుండి వచ్చు డబ్బుతోనె కాలము గడిపేవాడు. ముసోలినీ ఆత్మాభిమానము అట్టిది!

ఆ సమయమున ఇటలీలో నిర్బంధ సైనిక శిక్షణములలో పెట్టబడెను. సైనికశిక్షణ మందుటకు ముసోలినీకి మనస్సు పుట్టినది. అగుట తిరిగి యింటికి వచ్చినాడు. స్వగ్రామమున అతనికి వీరునికి ఉచితమగు స్వాగతసన్మానములు జరిగినవి. వాత 'వెరోనా' నగరమందలి 'బెరసగ్లిర' సేనాదళములో సైనికుడుగా చేరినాడు.

ముసోలినీకి సైనికుని జీవితమన్న ప్రీతికుదిరినది. విధేయత అన్న ఎట్టిదో ఎరుగని అతడు అచిరకాలమునందే విధేయతను నేర్చుకొ న్నాడు. సైనికుడుగా నుండియే సైన్యాధిపతులయొక్క శక్తి సామర్ద్యములను పరీక్షించువాడు. సైనికజీవితము పూర్తికాగానే నా న్ కమిషన్ డ్ ఆఫీసరు చదువు చదువ తలపెట్టినాడు. కాని విధి వేరొక విధముగా నిర్ణయిం చినది.

ముసోలినీ తల్లి మరణశయ్యపై నున్నదని తంతివార్త వచ్చినది. అది అతనికి అశనిపాతమైనది. ఆ మాతృదేవి అంతిమదర్శనము చేయుటకు అతడు ఆతురతతో వెళ్ళి నాడు. ముసోలినీ వెళ్లుసరికి తల్లికి స్పృహలేదు. కాని చూచుచు

న్నది. అతనినిచూచి చిరునవ్వునవ్వి ఆమె కండ్లుమూసినది. భగవంతునిపై నమ్మకము లేకపోయినను ఆ రమయములో తల్లిని బ్రతికించమని ముసోలినీ వేడినాడు.

కాని ఆమె మరణించినది. హృత్పిండము చిదిపినట్లు అయినది. ఎంతమంది ఎన్నివిధముల ఓదార్చినను లాభము లేకపోయినది- మాతృదేవి మరపునకువచ్చునా ? ఆమె ముసోలినీ భావిని జోస్యముచెప్పినది- తన నేటి అభివృద్ధిని ఆమె చూచి సంతసించు భాగ్యము లేకపోయినది కదా అని ముసోలినీ ఇప్పటికిని కుందుచుండును.

తల్లికి చేయవలసిన సంస్కారములు చేసి తిరిగి ముసోలినీ సైనికదళమునకు పోయెను- అక్కడ ట్రెయినింగు పూర్తి చేసుకొనినాడు. ఇకమీదట ఏమిచేయుట ? అతనికి దారి కనిపించలేదు- కాగా చేయునదిలేక ఒపెగ్లియా అనుగ్రామున ఉపాధ్యాయుడుగా ప్రవేశించినాడు. అది అతనికి ఇష్టము లేదు. కాని భుక్తికొరకు చేయక తప్పదు. అక్కడ 'పాప్లో' పత్రిక సంపాదకునితో స్నేహముకుదిరినది. ఒకసారి అతడు ఇటలీ ఆస్ట్రియా సరిహద్దులను గురించి ఒక వ్యాసము వ్రాసినాడు. దానికై ఆగ్రహముచెంది ఆస్ట్రియా ప్రభుత్వము ముసోలినీని తన సరిహద్దుల నుండి తరిమినది, అప్పుడు అతడు ఇటలీలోని 'పోరలీ' పట్టణమునకు వచ్చినాడు.

ఈసారి ముసోలినీకి పత్రికాసంపాదకుడుగా నుండవలెనను ఉబలాటము కలిగినది. విప్లవమువల్లనే ఇటలీయొక్క రాజకీయహతావరణము బాగుపడవలెను గాని వేరు మార్గము లేదనుకున్నాడు. అందుతో ఉద్రేకము పుట్టించు ఉపన్యాసములు యిచ్చుట మొదలుపెట్టినాడు. ఇది గమనించి సామ్యవాదులు అతనిని తమ నాయకునిగా ఎన్నుకున్నారు. ౧౯౧౨ లో రెగ్గియో ఎమిలియాలో జరిగిన సామ్యవాదసభలో అతనిని సామ్యవాద పత్రికయగు 'అవంతి'కి డైరెక్టరుగా నియమించినారు. అవంతి 'మిలాన్' నగరములో ప్రకటింపబడు దినపత్రిక.

అతడు 'మిలాన్'కు పోవుటకు ముందే తండ్రికూడ చనిపోయెను. దానితో అతని సంసారము చీలికలై పోయినది.

ముసోలినీ సోదరుడు ఆర్నాల్డు. చదువు సాగించుచున్నాడు. అతని చెల్లెలు చక్కటి సంబంధము చూచుకొని సంసారము సాగించుచున్నది. ముసోలినీ తానువలచి పెళ్లిచేసుకొన్న 'రాచెలి'తో మిలాన్ చేరినాడు. ఆకుటుంబము తిరిగి ప్రపంచమహాయుద్ధారంభములో రాజకీయపరిస్థితులనుగూర్చి ముచ్చటించుకొనుటకు కలసిరి.

అతడు మిలాన్‌లో అవంతి పత్రికకు సంపాదకుడై దాని అభివృద్ధికై అమితోత్సాహముతో పనిచేసినాడు. ముసోలినీ సంపాదకత్వము వహించిన కొన్నినెలలలోనే 'అవంతి' పత్రిక బ్రహ్మాండమగు ప్రచారము నందినది.

అతనికి బాల్యమునందే వివాహమైనది. భార్య నిరాడంబరురాలు శాంతిమతి, అద్భుతప్రజ్ఞాశాలిని. భర్తపై ఆమెకు అధికమగు భక్తి. ముసోలినీ సంతానములో అతని హృదమును చూరగొన్న బాలిక ఎడ్డా. యుద్ధారంభదినములలోనే ఆమెపుట్టినది. ముసోలినీకి ఎడ్డాఅన్న ప్రాణము.

ప్రపంచ మహాసంగ్రామము ప్రారంభమైనది. ఇటలీలోని సోషలిస్టులు యుద్ధములో కలుగుచేసికొనకూడదని ప్రచారము సాగించినారు. ముసోలినీ ప్రథమములో ఆవాదమునే అవంతిలో ప్రబలముగా ప్రచురించేవాడు. కాని జర్మనీ జయించినచో తమను ఏవిధముగాను క్షమించదని తలచియు, ఫ్రెంచి భాషాభిమానముచు తను యుద్ధములో ఇటలీ తప్పక పాల్గొనవలెననియు తరుణము కోలుపోవద్దనియు, అతడు తనపూర్వాభిప్రాయమునకు విరుద్ధముగా ప్రబోధించినాడు. దానితో సోషలిస్టులు అతనిని తమపార్టీనుండి విరమింపమని కోరిరి. తాను విరమించుచు యుద్ధములో పాల్గొను అవసరమునుగూర్చి వారికి ఉపన్యసింప బోయినాడు. ఉపన్యాసమును వినుపించుకోకుండ సభికులు అల్లరి మొదలు పెట్టిరి అప్పుడు ఆపటుసాహసికుడు మోటుతనము చేయవలెనని

వైనుగ్లాసు బ్రద్దలుకొట్టి దానితో చెయ్యి తెగగోసుకొని రక్తముకారుచున్న ఆచేతిని పైకివెత్తి ఉపన్యాసమును మొదలుపెట్టినాడు. తమ కళ్ళకు నెత్తురు కనబడుటతోడనే సభికులు కిక్కురుమనకుండ అతని ఉపన్యాసమును వినినారు. ఉపన్యాసము ముగించుచు అతడు 'నామీద అధికప్రేమఉండుటచేతనే నన్ను సోషలిస్టు సంఘమునుండి విరమింపుమనినా'రని చెప్పుచు వెడలిపోయెను.

అతడు సోషలిస్టుపార్టీని వదలి యుద్ధములో పాల్గొనుటకు సంసిద్ధుడైనాడు. స్వేచ్ఛగా తన ఉద్దేశ్యములను వెల్లడిచేయుటకును, ఇతరుల విమర్శనములను ఖండించుటకును తగిన ఆయుధము—పత్రిక—లేకపోయిన లాభము లేదని తెలుసుకున్నాడు. కాగా అతడొక దినపత్రికను పెట్టవలెనని ఆతురత పడ్డాడు. వెంటనే కొందరి స్నేహితులను పోగుచేసినాడు.

కాలము సాయముచేసినది. యుద్ధములో ఇటలీపాల్గొనుటయే ఉత్తమమను సిద్ధాంతముపై అభిమానముగల కొందరు స్నేహితులు చేతులుకలిపిరి. అయినను డబ్బు దగ్గర యిబ్బంది తీరలేదు. ఏలాగుననో చీకటికొట్టులు—చిన్నగదులు—రెండు అద్దెకు సంపాదించినారు. అదియే సంపాదక కార్యాలయము. ఆగదులు మిలాన్ నగరములోని ప్యాలోడా కేనోబియా అను సందులోనున్నవి. కార్యాలయము దగ్గరగానే ఒక ముద్రణాలయమున్నది. దానియజమానితో చౌకగా తన పత్రికను ముద్రించుటకు ఖరారు చేసికొనినాడు. ఆయుద్ధసందర్భమున కలిగిన సదవకాశమును ఇటలీ కోలుపోకూడదని ఉద్బోధించుటే ఆపత్రిక ప్రధానోద్దేశము.

వ్యాసములతోడనే మిలాన్ నగరము చుట్టును కోటగోడలు నిర్మించవలెనని ముసోలినీవాంఛ. అతడు వ్రాసెడి ప్రతి సంపాదకీయ వ్యాసము ఇటలీలోని ఇతరపత్రికలు చాలావరకు తిరిగి ముద్రించునవి. అంత చక్కని రచనలతో ప్రజల మనస్సును ప్రలోభపెట్టినాడు ముసోలినీ.

పత్రిక ప్రజాదరణ విశేషముగా పొందినను ముద్రణాలయములో బిల్లులు చెల్లుపెట్టుటకు చాలిన వరుమానము వచ్చుట కష్టముగానుండెను. దినదినగండము నూరేళ్లు ఆయువు అన్నసామెత దానిపట్ల సార్థకమైనది. డబ్బు చెల్లించలేకపోవుటచేత ఒక్కొక్కప్పుడు ముద్రశాలాధికారి పత్రికను బయటపెట్టువాడుకాడు.

ప్రథమసంచిక ౧౯౧౪ సంవత్సరం నవంబరు ౧౫వ తేదీని వెలువడినది; ఆ దినపత్రిక— ఆపత్రిక పేరు 'పాప్లోడిఇటాలియా'— ముసోలినీ హృదయపుత్రిక. నేటి వాని విజయసౌధమునకు పునాది ఆపత్రికయే. ౧౯౨౨ వరకు ముసోలినీ దానికి సంపాదకుడుగా నుండెను. పత్రికతోపాటు ఫాసిస్టుపార్టీనికూడ నిర్మించినాడు.

ప్రతివాడు ఏదిబోధించునో అది తను ఆచరించవలెను—వాడే ధీరుడు అగును. ముసోలినీ అట్టివాడే. తాను యుద్ధములో పాల్గొనవలెనని పత్రికానిర్వహణబాధ్యతను తన మిత్రులకు ఒప్పగించి సైన్యములో చేరినాడు. ప్రథమములో సామాన్యసైనికుడు. తరువాత కార్పొరల్ అయినాడు.

౧౯౧౭ సంవత్సరము ఫిబ్రవరి ౨౨-వ తేదీని జరిగిన ముట్టడిలో ఒకషెల్ పగిలి నానాబీభత్సము చేసినది. దానిలో ముసోలినీ సహచరులు కొందరు మృత్యుగహ్వరము చొచ్చినారు. ముసోలినీ ఒళ్లు చీరుకుపోయినది, ఎముకలు విరిగిపోయినవి. వెంటనే శత్రువులట్రెంచి (యుద్ధముజరుగుచోటులు) సమీపమందున్న రాన్చి ఆసుపత్రికి చేర్చిరి. అతని శరీరమునుండి ౪౪ గుండు ముక్కలను తీసిరి. ఒక్క మాసములో యిరువదియేడు సారులు ఆపరేషన్ చేసిరి. ప్రజాలోకము హృదయపూర్వకముగ అతడు చిరంజీవియై యుండవలెనని అప్పటిలో భగవంతుని ప్రార్థించుటచేతనే అతడు బ్రతికినాడు. ఆరోజులలోనే ఇటలీరాజుకూడ ముసోలినీని పరామర్శించినాడు. రాజునుకూడ ఆకర్షించిన ధీరుడు కదా! ఆదినములలో అతడు కాళ్లమీద నిలుచుటకు ఓపిక లేక కర్రమీద నిలుచువాడు.

ఆరోగ్యము కొంత కుదుటపడి

నది. తరువాత తిరిగి పత్రికకు సంపాదకీయములు వ్రాయ మొదలిడెను. తుదకు జయము యిటలీవారికే సంభవించెను. కాని యుద్ధానంతరమున జరిగిన సంధిప్రకారము ఇటలీకి తగిన లాభము కలుగలేదు. దేశములో దారిద్ర దేవత తాండవమాడసాగెను. సోషలిస్టులు హత్యలు కావించుచుండిరి. ఎన్నియో సమ్మెలుజరిగినవి.

అట్టి దుస్థితినుండి దేశమును సంరక్షించుటకు ముసోలినీ తన ఫాసిస్టుపార్టీతో ముందుకు వచ్చెను. ౧౯౧౯ మార్చి ౨౩ న ఫాసిస్టుపార్టీని సమావేశపరచి దాని సిద్ధాంతములను ప్రజలకు వెల్లడిపరచెను. యుద్ధానంతరమున దేశదుస్థితిని తొలగించుటకు ఫాసిస్టుపార్టీ ప్రయత్నములు సాగించుటతో సామ్యవాదులకు వారిపై వైరమేర్పడినది. క్రమముగా అది హెచ్చినది. కాగా సామ్యవాదులు ఫాసిస్టులను చిత్రవధలు గావించువారు. ముసోలినీనికూడ చంప ప్రయత్నములు చేసినారు. కాని అతడు ఎదుటపడుసరికి అతనిని చంపవచ్చినవారు నిర్వీర్యులగువారు. కష్టములకు ఓర్చి ఫాసిస్టుపార్టీని కట్టుదిట్టముగా దేశమంతయు అలముకొనునట్లు చేసినాడు.

౧౯౨౨ అక్టోబరు పదియవ తేదీని రోమునగరమును ఆక్రమించుకొనవలసినదిగా కొంతమంది జెనరల్సు క్రింద యువకసైన్యమును (బ్లేక్ షర్టులను) పంపినాడు.

అతడు తనపత్రికాముఖమున దానిని ప్రకటించినాడు. ప్రతినగరములోని ఫాసిస్టులును జాగరూకతతో ఇతర పార్టీలను అణచివేసిరి.

అతని విజయమునకు వెరగుపడుచు అప్పుడు ప్రధానిగా నున్న ఫ్యాక్టా మొదలగు నాయకులు రోమునగరముపైన ముట్టడి మాను మనియు, అతనికి మంత్రిపదవి యిచ్చెదమనియు రాయబారము నడిపిరి. ఇతర పార్టీలతో కలసి రాజ్యాంగము నడుపుటకంటె చావుమేలని అతడు నిష్కర్షగా ఫ్యాక్టా ప్రార్థనము నిరాకరించాడు. దానికి కినిసి దేశమున సైనికశాసనమును అమలులో పెట్టుటకు అనుజ్ఞయిమ్మని ఫ్యాక్టా రాజును కోరెను. కాని రాజు సైనికశాసనము అమలుపెట్టుటకు అంగీకరింపక ముసోలినీకి ఆహ్వానమంపినాడు. ౨౯-వ తేదీని రాజు రమ్మనినట్లు జెనరలు 'సిలూాడిన్' ఫోనులో ముసోలినీతో మాట్లాడినాడు. కాని ఫోనుమాటలు ఖాయము కాదని టెలిగ్రాముయిచ్చినచో వచ్చెదనని అతడు జవాబుఇచ్చినాడు. ఆజ్ఞ వ్రాతరూపకముగా ఉండవలెనని అతని ఆకాంక్ష. ౩౦-వ తేదీని టెలిగ్రాము వచ్చినది. ముసోలినీరాకకై ప్రత్యేకముగా రైలు ఏర్పాటుచేసినది- ప్రభుత్వము. కాని ప్రజాధనమును వ్యయముచేయుట కియ్యకొనని ముసోలినీ తన కొక చిన్న పెట్టె చాలుననియు, ప్రత్యేకముగ రైలువద్దనియు తెలిపెను. ఖర్చు తగ్గించుట—ఇదియే ప్రభుత్వమును కైవసము చేసికొనబోవుచున్న ముసోలినీ నిశ్చయము. అప్పటికిని, ఇప్పటికిని అతని ఆదర్శమట్టిదే !

పదిసంవత్సరములుగా తలదాచుకొన్న మిలాన్ వదలి వెళ్లుటకు ముసోలినీ మనస్సు మథనపడినది. తాను ఎంతగొప్పపదవికి పోవుచున్నను తన హృదయపుత్రికయైన పత్రికను, సహవాసులను వదలిపోవుటకు అతడు పడిన వ్యథ వర్ణనాతీతము. కార్యభారము వేగిరింపగా తమ్మునికి పత్రికాబాధ్యతనువదలి తాను రోమునగరమునకు పోయినాడు.

మంత్రిత్వము హస్తగతమైనది ముసోలినీకి. దేశములో శాంతి నెలకొల్పినాడు. కాని తనపై పగయున్నవారిని రష్యానియంతవలె అతడు ఉరులు తీయించలేదు. దేశసౌభాగ్యమునకై దీక్షవహించినవారిని కూడగట్టుకొన్నాడు. అందరు అతనివలె ఉదారస్వభావులుందురా? అతడు తమనే నమ్మియున్నాడని అందులో కొందరు గోతులు తీయ మొదలుపెట్టిరి. వెంటనే స్వదేశాంగమంత్రిత్వము తానే వహించి కఠినచట్టములను అమలులో పెట్టి శాంతి సుస్థిరముచేసినాడు.

అతనిని హతమార్చినచో పార్టీ యుండదను దురూహతో కొందరు అట్టి ప్రయత్నములు చేసిరి. కాని అవి నెరవేరలేదు.

ముసోలినీకి ౧౯౨౬ ఫిబ్రవరిలో

జబ్బుచేసినది. ప్రజలు తహతహలాడిరి. ఆ దేశభక్తుడు నిద్రాహారములు లేక పనిచేయుటవల్లనే అతనికీజబ్బుచేసినదని వగచిరి. ప్రజాదృష్టి అంతయు అతనియందే లగ్నమై యుండినది. కొందరు దేశద్రోహులు, అధికారవాంఛితులు అతడు చనిపోవునని తమ యదృష్టము బయటబడునని చంకలు వేసికొనిరి. వేయి దేవుళ్ళకు మ్రొక్కుకొనిరి. పదిమందిలో భగవంతుడున్నాడు. కాని పాపులలోనుండునా ?

ఫాసిజము ఆరవవార్షికోత్సవ సందర్భమున మార్చిలో అతడు ఆరోగ్యవర్ధేహుడై ద్విగుణీకృతోత్సాహముతో ప్రజలను ఉద్బోధించెను. ప్రజలలో నూతనోత్తేజము కలిగెను.

అంత దేశోద్ధారకుడైనను అతనికి దినదినగండమే! జానిబోరి అనువాడు జెక్సువద్ద ధనముతీసుకొని ముసోలినీని చంప యత్నించెను. ఫాసిస్టు విజయదినస్మారకచిహ్నముగా ఉత్సవము జరుగుచున్నది. ఆ రోజున జానీబోరీ సేనానాయకుని వేషమున ముసోలినీకార్యాలయమైన పాలాజోచిగి ఎదురుగానున్న హోటల్‌లో కాచియుండెను. కాని గూఢచారులు వానిని బంధించి తమనాయకుని ప్రాణములు కాపాడుకొనిరి.

౧౯౨౭ లో వైద్యుల కాంగ్రెసు జరుగుచున్నది. ముసోలినీ దానికి అధ్యక్షుడు. ఆసమయములో ఇంగ్లీషుజాతి యువతి ఒకతె అతనిపై రివాల్వర్ కాల్చినది. ముసోలినీకి చావుతప్పి కన్నులొట్టపోయినదన్నట్టు ముక్కు బొత్తపడినది. అంతజరిగినను అతడు ఆమె ఆడది, ఆమెను చంపుట భావ్యముకాదని ఆమెను దేశమునుండి మాత్రము తరిమివేసెను.

ముసోలినీ ఫాసిస్టుపార్టీ సమావేశములందు ప్రతినిధులను వారి వారి పట్టణములపేర్లతోనే వ్యవహరించును. ఆప్రతినిధులు ముసోలినీయందు భక్తి, భయము, ప్రేమ, నమ్రతకలిగి మెలగుదురు. అతని వాక్యములనువారు వేదాక్షరములుగా గైకొందురు.

ముసోలినీ రాజ్యాంగచక్రమును చేబూని దేశక్షేమకరమైన మార్పులనేకములు కావించెను. విద్యలోనున్న లోపములను తెలుసుకున్నవాడు కావున—ఉపాధ్యాయుడుగా కొన్నాళ్లు—విద్యావిధానము మార్చెను. కార్మిక కర్షక బృందముల ఇక్కట్లను నిర్మూలించు చట్టములను అమలులోపెట్టెను. సామ్యవాదమందలి మంచినంతటిని లోగొని క్రియారూపమున అమలు జరిపినాడు. దేశమందలి రైలుమార్గములను, రోడ్లను, మంచినీటి సదుపాయములను వృద్ధిచేసెను.

అర్థికదుస్థితి తీరుటకుగాను ఇటలీదేశపు నాణెమగు 'లైర్' మారకపు రేటును హెచ్చించెను. ఆర్థికశాస్త్రజ్ఞుల ఆక్షేపణలకు లెక్కచేయలేదు.

దేశములోని ప్రజలకు చాలినంత వసతి లేదను నెపమున దౌర్జన్యముతో బలహీనమగు అబిసీనియాపై ౧౯౩౬ లో దాడి వెడలి వశపరచుకొనెను. కాని పశుబలముచే దానిని ఎంతవరకు వశపరచుకొనగలడో ఇంకను అనుమానముగానే యున్నది. దీనివల్లనే అతని యశశ్చంద్రిక లొక్కింత కళావిహీనములైనవి. తన దేశస్వాతంత్ర్యమునకై ఇంతధారపోసిన వీరుడు ఒక బలహీన దేశమును బానిస దేశముగాచేయుట ధర్మమా ?

అతడు ప్రఖ్యాతమైన ఇటాలియన్ సామ్రాజ్యమునకు నియంత. అట్టివాని వాసగృహమెట్టిది? అతని అలవాట్లు ఎట్టివి ? మున్నగు విషయములు తెలిసికొనుటకు కుతూహలముగా నుండును. అధికారమువహించిన క్రొత్తలో చిన్న హోటల్ నందు మూడుగదులు అద్దెకు తీసికొని వాసముచేసినాడు. తరువాత విల్లాటార్లోనియాలో నివసించుచుండెను. అది చాలసుందరమైన భవనము. దానిని నేడు అతని ప్రత్యేకసైనికులు అహోరాత్రములు కాయుచుందురు. అట్టి ఎడతెగని కావలి అతనికి యిష్టము లేకపోయినను అతని శ్రేయోభిలాషుల బలవంతమున అతడు ఒప్పుకొన్నాడు.

ముసోలినీ నిరాడంబరజీవి. పరిచారకులు చాలతక్కువ. ప్రతిదినము ప్రాతఃకాలముననే లేచును. దేహపరిశ్రమ అతని ప్రథమకృత్యము. గుఱ్ఱపుస్వారి, విమానచోదనము అన్న అతనికి అగ్గలమగు అభిమానము. ఒకపారి ౫౦ మీటర్లఎత్తునుండి విమానము పడిపోయినది. అతనికాయమున గాయములుపడినవి. కాని అవి వానికి లెక్కా! అతడు కారును శరవేగమున చోదనముచేయును. కాని అతని ఆప్తుల మొరవల్ల విమానమును, కారునునడుపుట మానుకొన్నాడు.

ముసోలినీకి గ్రంథపఠనమునం దాశక్తి మెండు. ఇంగ్లీషు ఫ్రెంచి, జర్మన్ భాషలు ధారాళముగా చదవగలడు. సాంఘిక రాజకీయ గ్రంథములే కాక కళా సారస్వతములకు చెందిన పుస్తకములుకూడ పఠించును.

ఆత్మశక్తిపైననే ఆధారపడు దిట్ట అతడు-స్నేహితులు తక్కువ. మితభాషి. సంగీతమునం దాశక్తి మెండు. వీణవాయింపగలడు. రేడియో సంగీతమునం దాసక్తి అధికము. కాలకృత్యములను తీర్చుకొని ఎనిమిదిగంటలకే రాజకీయ కార్యాలయమగు పిజావెనిజియాకు పోవును- అర్ధరాత్రివరకు పనిచేయును. అతడు ఏపనిగాని బద్ధకముతో మరుదినమునకు ఆపడు. ఆతని ఆఫీసు బల్లపై చూడవలసిన కాగితములు ఎదురుచూచుచుండవు. అనగా ఎప్పటికప్పుడు పరిష్కరింపబడుచుండు ననుమాట బీదవారి మొరలు స్వయముగా విని తప్పక వారికి సాయముచేయును.

ముసోలినీ భోజనప్రియుడు కాడు. శాకాహారి. జూదము, త్రాగుడు వ్యసనములు అతనికి లేవు. విందుభోజనములన్న అసహ్యము. పనిచేయుటలో నిమగ్నుడై పోవును. ఆఏకాగ్రత అసదృశము, అనితరలభ్యము.

అతనికి సినిమాపిచ్చి కొంచెమున్నది. అట్లని సినిమాలకుపోడు. అతనికి ప్రత్యేక మొక స్టూడియో కలదు; దానిలోనే మంచి మంచి చిత్రములను ప్రదర్శింపచేయును.

అతడు నేడు హిట్లర్ తో చేతులుకలిపి ప్రపంచశాంతిభగ్నకారకు డగుచున్నాడు. అతనికన్న యింగ్లీషు, ఫ్రాన్సు రాజ్యాంగవేత్తల సామ్రాజ్యతృష్ణయే తిరిగి ప్రపంచము రక్తభూయిష్టము చేయునేమో ?

ఇండియావంటి ఒక పెద్ద జాతి యింగ్లీషుసామ్రాజ్యవాదుల చేతిలో నలుగుటలేదా ! ఏది ఎట్లైనను దేశమును రష్యా సోషలిజమురాకాసినుండి రక్షించి జాతిని ఉద్ధరించిన ధీమంతుడు, మాతృదేవియొక్క ఆశీర్వాదము నిజమని నిరూపించిన ప్రజ్ఞావంతుడు. అతని మాతృదేశభక్తి పూజ్యమైనది——

[నమ్మాళ్వార్సు నూతనముగా ప్రచురించిన 'ప్రపంచవీరులు' రెండవభాగము నుండి.]

(౧౫౨ వ పుట తరువాయి]

అంతకంటే, భార్యకూడా చేయదు. అతడు భోగంకొంపల్లో రాత్రుల్లువుండి ఏ పదిగంటలకో వస్తాడు ఉదయం ఇంటికి! అందువల్ల ఆభార్యకు విసువుపుట్టిది!

ఒకవేళ, భార్య అందంతక్కువది అందామా?...అదీ వీల్లేదు. చూస్తూనే వున్నారుగా ఆఅమ్మాయిని. మరి నర్సింహులు యిట్లావుండటమునకు కారణం చెప్పలేము. ఆఅమ్మాయికి ఆఖరుకి మొగుడిమీద, విరక్తి పుట్టింది.

మనం కొద్దిరోజులకు, నాటకం ప్రాక్టీసుకోసం—యిక్కడ రూంతీసుకున్నాంగదా...తరువాత ఏమయిందంటే!

ఆరోజున రూంలోకి, అంతవరకూ ఎవరూరాలా?- నేనొక్కడినే, కూచుని పాటపాడుకుంటూ వున్నాను. అలాపాడుతూనే, కుర్చీలోనుండి, కిటికీగుండా- ఆయింటివేపు చూచాను. అపిల్ల వాకిట్లోనుండి నావేపుచూస్తూ—నాపాట వింటూ నిలుచుంది.

అప్పుడపుడు వాళ్ళ బయటకిటికీలోనుండి, తాను మనరూంలోకి చూస్తుంటేదట- మనపాటలు, మనరిహార్సల్సు-అన్నీ శ్రద్ధగా వింటుంటేదట- ఒంటరిగవుంటుందేమో! పయిగా కోరం- వుప్పు తింటున్నశరీరమయ్యె! మన్మథుడేమయినా తన పంతం నెగ్గాలని, నారిసారించాడేమో చెప్పలేము...భర్త సరిగ్గా చూడ్డంలేదుగా! అటూయిటూ తిరుగుతూవుంటుంది! ...... మరి మనరూంకెదురుగావున్న మనిషాయెను. కొస్త కొండ పెంచితే,---తెలిసి నువ్వేమయినా చీవాట్లేస్తావేమోనని, భయంతో--మనకెందుకీగోల అని ఆఉద్యమంలో కాలు తొందరగా పెట్టలేదు. రెండునెల్లు గడచినవి అట్లా?

* * *

రూంలో ఒంటరిగ కూచుని పోర్షను చదువుకుంటూ వుండేవాడిని- ముస్తాబై- అపుడపుడు, రూంలో యవరూలేని సమయంలో,---విప్పారినకళ్ళతో చూస్తూ--రూంమీదుగా వెళుతుండేది---ఒకరోజున నవ్విందికూడాను, యింకేం పొదలో వున్న పులిమీద రాయివేసినట్లయింది.

ఆరోజంతా ఆమెమీదకు పరుగెత్తింది నామనస్సు- నిజానికి నర్సింహులు భార్య చాలా అందమయినమనిషి—ఆ...రు ఛాయ, ఆకోమల మొహం - ఆ కాటుక కళ్లు- నవ్వితే గుంటపడే ఆ చెక్కిళ్ళు - ఆ చీనాలరంగు కుంకుమబొట్టూ! - చూస్తే- ఎవరికయినా వ్యామోహం కలక్కతప్పదు. అదివరకు మామూలుగా ప్రతీరోజూ ...స్తుండడంవలన మామూలనుకున్నాను కానీ! - ఆరోజున ఆ అమ్మాయి ...జూచి అట్లానవ్వడం - యింటికి తిరిగి వెళ్ళేటప్పుడు - రూంముందు క్షణం ఆగి, మందహాసంచేయడం - యింట్లోకి వెళ్ళి తిరిగి కిటికీవద్దకువచ్చి ఆగి, కడసారిచూపుగా చూసి లోపలకు వెళ్ళడంతో, నా ఆశలన్నీ అంకురించినయి - పాచికపారిందనుకున్నాను. ప్లానువేశాను యెట్లానా? అని—

సరే!- మళ్లీ సాయంత్రం కిటికీదగ్గరకు వచ్చి నిలుచొని - యింట్లోయవరూ లేరు కాబోలు- కటాక్షవీక్షణాలు పారేస్తూ వుంది మనమీద! అటూయిటూచూచి చెయ్యివిసిరాను నేను.

చెయ్యివిసిరి అటూయిటూచూచాను. ఎవరయినా చూచారేమో! అని. యవరూకనబడలా!...మళ్లీ ఆవిడవైపు చూచాను. ఆవిడ నవ్వి తలకాయవంచుకొంది. యికనాకు ఆ అమ్మాయినిగురించి అనేక ఆలోచనలు కలిగాయి...ఆ అమ్మాయిభర్త నర్సింహులు- ఎప్పుడూయింట్లో వుండడు. పయిగా చాలారోజులు యింటికిగూడా రాడు !......యిది అంతా చూస్తూ నేనువున్నానుగా!...ఇక మాయిద్దరికి సావాసంకలగటానికి అభ్యంతరం యేమిటిక?......అని యిలా అనుకోని ఊటలుమ్రింగాను. కానీ! - ధైర్యం చాలందికాదు. నలుగురువున్నయింటిలో. ఆపిల్లతో స్నేహం...యెట్లా? అనే భయంకలిగింది. గుండెలు టువ్వటువ్వుమన్నాయి. మనసంగతి తెలిసిందేకదా అందరికీ.'

అందరమూ పకాలుమనినవ్వాము.

రామం - ...మాద్చుకొని ప్రారంభించాడు. తిరిగి బ్రతిమాలాం, నవ్వమని......తిరిగి యిలాప్రారంభించాడు.

...నాకు అవకాశాలు బోలెడన్ని కలిగినై - కానీ, - కాళ్లుమాత్రం నాకు ఎదురు తిరిగేయి - మాటవినేవికావు! ఆవిషయంతలిస్తే ఒళ్ళంతా చిరుచెమట పుట్టేది! 'ఆఖరుకు - ఆపిల్లే తనంతతాను చేయివూపి పిలిస్తే - తరువాత మనంతట మనం వెళ్ళొచ్చు'' అనుకున్నాను. నమ్మండి, నమ్మకపోండి- తదుపరి దాదాపు అంతపనీ చేసింది ఆ అమ్మాయి.

నేనూతెగించి- చొరవచేసి వెళ్ళదామనుకున్నానుగానీ- లాభంలేకపోయేది- నాకంటే ముందు కాళ్లు పమ్మెకట్టేవి.

ఆపిల్లరూంముందు రోజుకు అయిదారుసార్లు అటూయిటూ తిరిగేది నావంక చూస్తూ! అట్లాచూస్తూ తిరుగుతుంటుంటే! శరీరం చలికాలంలో బిగుసుకుపోయేటట్టు కొయ్యబారిపోయేది. సరిగ్గా ముఖమున్నా చూపించేవాణ్ణికాను- ఆఖరుకు దద్దమ్మనైపోయాను.

మూడురోజులక్రితం, మీరంతా ఫుల్ రిహార్సుచేసి వెళ్ళిపోయారు. నేనొక్కడినే యింటికివెళ్ళలేక పడుకున్నాను, ఆరోజురాత్రి నేను కునుకుపడితే ఒట్టు!- ఆరాత్రి అనేక ఆలోచనలు కలిగాయి. బైటకువస్తుందేమో! అని----...యీరాత్రికి తప్పకుండా!...అని- తలుపులుతీసి రూంబయటకువచ్చి నిలుచున్నా! ఆరోజున నిజంగా వాకిటిలో నిలబడి, మనరూంవంక చూస్తూ- నావేపుచూస్తూ నిలబడివుంది ఆ యమ్మాయి !

మనసులో యెంత వుబలాట పడుతున్నానో!...అంత విధిగా నాశరీరము ఆ అమ్మాయివద్దకు వెళ్ళేటందుకు భయపడింది......అంతవరకు ఆ మెభర్త యింటిలోకి రాలేదని - యికరాడని - నాకు తెలుసు...మరి ఏంలాభం?...అట్లా పావుగంట...గడిచింది. చివరకు ఆపిల్ల విసిగిలోపలకు వెళ్ళిపోయింది.

తిరిగి నాకు పశ్చాత్తాపంకలిగింది. యిటువంటి ఛాన్సు నాజన్మలో యింతవరకు యెక్కడా దొరకలేదు - వృధాగా పోగొట్టానే - యిహ. యీసారిగాని తిరిగి వస్తే ఛాన్సు పోనివ్వకూడదని- తీర్మానించుకొని, రూంలోకివచ్చి తలుపులు బిగించి పడుకొని నిద్రకు ప్రయత్నించాను.

తిరిగి మళ్ళీ ఆరాత్రి ఆపిల్ల అట్లాగే షుమారు 2 గంటలప్పుడు బయటకు వచ్చింది.నాకంతవరకు ఆ ఆలోచనలతోనే కాలంగడుపుటవలన నిద్రపట్టింది కాదు. నే నది రూంకిటికీలోనుండిచూచి, మెల్లగాలేచి- కిటికీతలుపులు మూసి బయటకు రాకుండా అట్లానే పడుకున్నాను.

ఒక అరగంటఆగి రూంవద్దకువచ్చి - తలుపుమీద మెల్లిగా చిటికెలుకొట్టింది ఆయమ్మాయి. నేను లేవలేదు.

ఒకవేళ ఆయమ్మాయే- తెగించి, కిటికీ తెరచి పిలుస్తుందనుకొని భయపడ్డాను. కాని--ఆవిడ అటువంటిపనేమీ చేయలేదు. నా ఉత్సాహమంతా చల్లారి పోయింది.

ఏదోకాస్త చప్పుడయితే, తలుపు తీస్తాననుకొని మళ్ళీకొట్టింది- నేనెంతసేపటికీ, లేచి తలుపుతీయ్యలేదు. తరువాత విసుగుపుట్టి వెళ్ళిపోయింది ఆ అమ్మాయి.

ఆఅమ్మాయి, అట్లాస్వతంత్రించి తనంతట, తాను పిలుస్తుంటే- నాకేంతోచిందికాదు. ఆడదానివలె భయపడి సిగ్గుతో పడుకొన్నాను.'

'ఓరీ - దద్దమ్మా! ఆకరుకి యిట్లాచేశేవేం! బలేఛాన్సుని పోగొట్టావే! అయినా నీవల్ల ఏమౌతుంది- దద్దమ్మవేగా!' అని దుర్గయ్య అన్నాడు.

'అవునులే, - నీవేగాని అప్పుడు, ఆ రంగంలో వుంటే తెలిసేది——......నాకప్పుడేం తోచిందికాదు......అట్లా పడుకొన్నానేకాని - నిద్రకూ నాకూ ఏమీ సంబంధం లేకపోయింది. అనేక ఆలోచనలు కలిగాయి. 'ఆయమ్మాయి తనంతతాను వచ్చి పిలుస్తుంటే! నాహుషారీఅంతా జారిపోయినట్లయింది!

అట్లా ఆలోచనలమీద ఆలోచనలు- అరగంటసేపు దొర్లిపోయాయి...తిరిగి మళ్ళీఅహం పొడుచుకవచ్చింది.'

'అహం- నీమొహం-అహం- యిట్లా ఆయమ్మాయి. వచ్చి పిలుస్తుంటే - ఆడదానివలె తప్పించుకొని, ఆయమ్మాయి 'ప్రేమంతా - భంగం' చేశావుకదరా! క్రియలో శూన్యమేనువ్వు,' అని. మారావణుడు. (అంటే - వెంకటేశ్వర్లుకి మారుపేరు.) అన్నాడు.

ఆఁ. వుండండి. సాంతం వినిమాట్లాడండి...తరువాత...

'యిట్లా ఆఅమ్మాయివచ్చి పిలుస్తుంటుంటే- యీఛాన్సును పోనీయకూడదనీ- బాగుండదనీ,- అనుకొని వెంటనే లేచాను.

లేచి రూంతలుపులు దగ్గరకువేసి, - వాళ్ళయింటి కిటికీవద్దకు వెళ్ళి కిటికీతలుపులు కొట్టాను మెల్లిగా!- కొట్టి ముఖం కనబరచకుండా పక్కన నిలుచున్నాను. లేచి వస్తుందేమో! అని.

వెంటనే ఆ యమ్మాయివచ్చి కిటికీ తలుపులు కొద్దిగా తెరచిచూచింది. నిజంగా ఎంతబాగుందనుకున్నావు ఆ మెముఖం ఆవెన్నెలలో! చెవులదుద్దులు ధగధగలాడుతూవున్నవి - ఆముక్కుకువున్న ఒంటిరాయి పుడక-, రవ్వపొదిగి వున్నదేమో తళతళా మెరసిపోతూవుంది.

ధైర్యంతో, ముందుకొచ్చి-తొందరగా ఆచువ్వలసందులోనుండి, చేయిపోనిచ్చి - ఆవిడ చేయిపట్టుకోబోయినాను. వెంటనే ఆవిడ రెక్కలు ముయ్యబోయింది.

'అయ్యో! చేయినలిగిపోతుంది-' అని బాధనటించాను. ఆవిడ రెక్కలు కొద్దిగ తెరచింది. వెంటనే చేయిపట్టుకొని - తలుపుతీయ్, పొరబాటయింది- ఇందాక నువ్వవచ్చి పిలచినప్పుడు మేలుకొనే వున్నాను' అని బ్రతిమాలాను.

ఇంట్లో ఇంతలో యేదో అలికిడి అయింది. ఆవిడ వెనక్కుతిరిగి చూసింది - నేను నెమ్మదిగ ఒంటిమీదకు, చెయ్యి పోనిచ్చాను- 'ఆ అమ్మాయి అంతకు ముందే- నేను ఇట్లా చేసినందువల్ల- నామీద కోపంగావుందిగామరి,-' కనుబొమలు ముడిచి - సరేలెండి! - వెళుదురూ యీసాటికి- మీకంటే- ఆసన్నగా యెర్రగావుంటే కుర్రవాడే చాలామంచివాడు.' అని మననారాయణరావుని గురించి చెపుతూ నెమ్మదిగాచేయి, ఇవతలకు నెట్టింది విరక్తితో!

'అయితేపాపం - ఆయమ్మాయిని చాలా దగాచేసి- నీ పైవున్న ప్రేమంతా పాడుచేసుకొన్నావు - ఇంతకూ నీవెప్పుడూ ఇంతేగా! నీదగ్గర సత్తాఏదిరా క్రేక్!' అని దుర్గయ్య నవ్వుతూ అన్నాడు.

'ఆఁ- అదృష్టంపట్టలేదోయ్ మనకు- మరి ఏంచేయను.' మరి విమానం విషయంలో నేనెట్ల చొరవజేసి ప్రయత్నించానో ఆవిషయం మీకందరికీ, తెలిసిందేగా. అన్నాడు. సిగరెట్టుకాల్చి పొగ వలయాలుగా వదుల్తూ.

రాధాకృష్ణుని ఆంధ్ర రాష్ట్ర రాయబారము శ్రీకృష్ణ బారమే ఔతుందా?

దిగ్విజయమో ? సర్వనాశనమో ?

ఆంధ్రుల ఆంధ్రరాష్ట్రవాంఛ ఒక జబ్బా ?
ఆంధ్రమాత ఆర్తనాదము అరణ్యరోదనమా ?
రాధాకృష్ణుని రాయబారం కార్యకారి అవుతుందా ?
అన్యాక్రాంతమైన మన భాగాలు మనకి వస్తాయా ?
రాష్ట్రంకొఱకు ఆంధ్రులు సత్యాగ్రహంచేయాలా ?

దిగ్విజయమో సర్వనాశనమో! తేల్చే బాధ్యత ఆంధ్రయువతీయువకులమీదనున్నది. గత నెలలో జరిగిన ఆంధ్రమహాసభల సందర్భంలో రాధాకృష్ణులు ఆంధ్రమాతస్థితి నేడు సభలోనికి కొప్పుపట్టి యీడ్వబడిన ద్రౌపదిస్థితివలె నున్నదన్నారు. శూరశిఖామణులైన భర్తలు బేలమొఖములు వేసినారు. కడకు శ్రీకృష్ణుడు ఆమెమానము రక్షించినాడు. అతని సహాయమునవే దిగ్విజయము కాంచిరి. నేడు రాధాకృష్ణుడు ఆంధ్రమాత ఆర్తానాదము ఆలించి వేదాంతగ్రంథములను కొంచెం కట్టిపెట్టి ఆమె గౌరవంకాపాడ కంకణం కట్టుకొన్నాడు.

పాండవులు 13 ఏండ్లు అరణ్యవాసం చేస్తే ఆంధ్రజనులు 25 సంవత్సరములుగా తమ హక్కులకై గోలచేస్తూ అరణ్యరోదనం చేస్తున్నారు. వారికి ఎప్పటికి ఆ గౌరవప్రతిష్ఠాలాభమో ఆంధ్రజనులు తేల్చాలి.

ఆసభల సందర్భమున 9 వ తేదీని రాజాజీగారువచ్చి సరిహద్దులను గూర్చిన తీర్మానం చర్చజరిగే సమయంలో పానకంలో పుడకలా లేచి సరిహద్దులను గూర్చి మీరు ఏమీ ఆందోళన చేయవద్దని చెబుతూ జబ్బుకుదుర్చటానికి ముందు మంచిడాక్టరును వెతుక్కోవాలని తరువాత అతడే ఎక్కడ ఏది ఎట్లు కోయాలో కోస్తాడని సెలవిచ్చారు. అయితే ఆంధ్రులకు ఆంధ్రరాష్ట్రవాంఛ ఒక జబ్బా? నిజంగా రాజాజీకండ్ల జోడులోంచి చూస్తే జబ్బులాగే కనపడుతుందేమో ?

నిజంగా జబ్బే ఐతే నన్నునమ్మండి నేను తప్పకుండా మీకు రాష్ట్రం ఇప్పిస్తాను అనే రాజాజీ డాక్టరును నమ్మవచ్చా? కుంభకోణం జరిపే అరవ డాక్టరులను నమ్మితే వచ్చేఫలితం ఆంధ్రులకు తెలిసేవుండాలి.

ఆంధ్రదేశంలో గొప్పడాక్టరులు చాలామంది ఉన్నారు. ఆంధ్రుల జబ్బుకుదర్చటానికి పట్టాభిడాక్టరుగారు చేసే ఆపరేషన్ లే చాలు ఆంధ్రులజబ్బుకి. ఇంక యీఅరవవారు కూడా శస్త్రచికిత్స మొదలు పెడితే అసలుకే మోసం.

మదరాసు [illegible] మనది అని చంకలు ఎగరవేయడమే కాని మదరాసులో ఉద్యోగాలు చలాయిస్తూ ఆంధ్రులకు అపకారంచేస్తూవున్న మదరాసు కార్పరేషనులోని అరవ ఉద్యోగులసంగతి ఎవరైనా గుర్తెరుగుదురా? 1772 మంది ఉద్యోగులలో 151 మంది తెలుగువారున్నారంటే ఆంధ్రులశక్తి తెలియుటలేదా!

ఎది ఎట్లావున్నా రాధాకృష్ణులు ఈ నెలలో రాయబారిగా ఇంగ్లండు వెడతారు. ఆరాయభారం కేవలం శ్రీకృష్ణరాయభారంగానే మారితే ఆంధ్రుల నెత్తిన పెద్దబరువు పడిందన్నమాట. అందుకుగాను ఆంధ్రయువకులు యీవిషయమై తగిన శ్రద్ధతీసుకోవాలి. ఆంధ్రరాష్ట్రములో నుండి వచ్చే ఆదాయమును వచ్చే బడ్జట్టులో వేరుచేయునట్లును, ఆంధ్రరాష్ట్రములో చేరవలసిన పొన్నేరి తాలూకాను, మదరాసును నెల్లూరుజిల్లాలో కలుపునట్లు ప్రభుత్వమును వత్తిడి చేయవలెను. హోసూరుతాలూకా చిత్తూరులో కలుపునట్లు చేయవలెను. రాయభారంచెడి-బడ్జెటు విడతీయక-పైనిచెప్పినవి జరగినప్పుడు 'నీవు నేర్పినవిద్యయే నీరజాక్ష' అని సత్యాగ్రహము చేయుటకు ఆంధ్రులు సిద్ధముగా నుండవలెను. ఈతరుణములో ప్రత్యేకతను నిలుపుకొనకపోతే ఆంధ్రులభావి నాశనము అనేగతిని పొందును.

"ఆంధ్రభూమి" పుస్తకపీఠము

దసరా ప్రత్యేకసంచికలు—దీపావళి ప్రత్యేకసంచికలు—క్రొత్తపత్రికలు.

ఆంధ్రవారపత్రిక దసరాసంచిక

తెనుగు వారపత్రికలలో వయస్సుచేత, వయ్యారముచేత మేటియైనది ఆంధ్రవారపత్రిక. తెనుగువారి పండుగలలో ఆనందమునకు, అలంకారమునకు మేటియైనది దసరాపండుగ. అట్టి దసరాపండుగకు అట్టి ఆంధ్రవారపత్రిక ప్రత్యేకసంచిక ప్రకటించినపుడు అది పండితులకు ప్రమోదమును—పాఠకులకు పారవశ్యమును కలిగింపకుండ నుండునా?

సంపాదకుని తొలిపలుకు సముచితముగ నున్నది. డాక్టరు శ్రీ చిలుకూరి నారాయణరావు దసరాపండుగలు అను వ్యాసము పూజ్యస్థానమునందినది. దసరాపండుగలు ప్రకృతి పూజామహోత్సవములని శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి వ్యాసము సమర్థించుచున్నది. ఈ సంచిక ఐదవపుటలో కీ. శే. నాగేశ్వరరావు పంతులు చిత్రరూపమున దర్శనమిచ్చుచున్నాడు. చిత్రరూపమున దర్శనమిచ్చుటయేకాదు ఆపుటలో వారిదైన మఱియొక చిత్రమున్నది. వారు అక్షరరమ్యరూపమున కవులుగాకూడ దర్శనమిచ్చుచున్నారు. అతనిని ఇంతవరకు వణిక్పుంగవునిగా, పత్రికానిర్వాహకునిగా, నాయకసత్తమునిగా, సంపాదకమహాశయునిగా ఎఱుగుదుము. ఇపుడు ఈ ఆంధ్రవారపత్రిక దసరా ప్రత్యేకసంచికవలన వారు కవులుగాకూడ మనకు పరిచితులగుచున్నారు. ఇది ఆంధ్రులకు అమందానందము కలిగించు విషయముగదా! ఈవిషయముచే ఈసంచిక కలకాలమునకు ఆంధ్రహృదయమున పీటపెట్టుకొని యుండగలదు. కావున ఆంధ్రవారపత్రికలోని ఈ ఐదవపుటకు ఐదుపములు చేయుచున్నాము.

స్థలసంకోచమున అమూల్యములగు ఇందలి ఇతరవ్యాసములను తడవలేక పోవుచున్నాము. ఐనను శ్రీ ఆచార్యఆంధ్రతారామండలమును గురించి వ్రాసిన చక్కని వ్యాసమును పేర్కొనకుండనుండలేకపోవుచున్నాము. ఆ వ్యాసమున సినీమారంగమున సితకాంతితో వెలుగుచున్న ఆంధ్రనటీమణుల గుణగాథలు ప్రస్తరింపబడి ఈప్రత్యేకసంచికకు ప్రత్యేకతనొసగి ఈవారపత్రిక దసరాకు అవియే కొలువుబొమ్మలయినవి.

ఈ రీతిని ఈ సంచిక వెలువరించినందుకు సంపాదకులు అభినందనీయులగుచున్నారు.

గృహలక్ష్మి దసరాసంచిక

ఆడువారి పత్రికఅగు గృహలక్ష్మి ఆడువారిని పూజించుటకేర్పడిన దసరాపండుగ సందర్భమున అనూచానపద్ధతిని ప్రత్యేకసంచిక వెలువరించి ప్రగమనశీలురైన ఆంధ్రప్రజాలోకపు ప్రస్తుతికి పాత్రమైనది. వ్యాసములు రమణీమణుల రచనములగుట ప్రత్యేకరామణీయకతను ప్రతిపాదించుకొన్నవి. ఈ బహుశాంధ్రోక్తిమయప్రపంచమున ఈ రమణుల ఉక్తులు ఉద్భటములై ఉద్భాసిల్లుచున్నవి. వానిని ఒక్కచో చేర్చిన సంపాదకులు సంస్తుతిపాత్రులు.

ఢంకా దీపావళిసంచిక

పునరుద్ధరింపబడిన నాలగవ మాసముననే దీపావళిపర్వమునకు ఢంకా ప్రత్యేకసంచిక ఆంధ్రుల కరకమలములకు నివేదింపబడుట ఎంతయు కొనియాడదగియున్నది. ఇందలి శ్రీ గిరాజా రామారావు దీపాలపండుగ వ్యాసము ప్రత్యేక పఠనార్హము. అగుటనే అది గౌరవస్థానమందినదనుకొందుము. ఇతర వ్యాసములలో శ్రీ నాయని శేషాచలరావు దీపావళిసైదురీలు—శ్రీ ఎస్. జి. ఆచార్య మూడు ముచ్చట్లు-- మునిమాణిక్యం నరసింహారావు ఆపండువెన్నెల్లో—కవికొండల వెంకటరావు పడకగది—శేకుమళ్ల కామేశ్వరరావు ప్రేమలేఖ పేర్కొనదగినవి. పాఠకులకు వినోదమును గూర్చుటలో ప్రజ్ఞామతులైన శ్రీ బి. టి. నరసింహాచారి సంపాదకీయసమర్థత ఈసంచికలో ఈక్షితమగుచున్నది.

ఆంధ్రవాణి.

మహాంధ్రమహనీయాభ్యుదయమే మాన్యాదర్శముగ పెట్టుకొని ప్రత్యేకము సంస్థానప్రజావాణి కావలయునను ప్రస్తుత సంకల్పములో బెజవాడనుండి శ్రీ బి. యస్. శర్మ, బి. ఏ. విశిష్ట సంపాదకత్వమున ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఈ జాతీయ అర్ధవారపత్రికకు మాహృదయపూర్వకస్వాగతము; అభిమానపూర్వకఆశీర్వాదము.

Printed at the Andhrabhumi Printing Works, Vepery, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.


VANDE MATA
ఆనందం! ఆనందం!
ఎక్కడున్నావ్?
వందేమాతరమ్

ఓడబలిజలు ఎవరు?

"ఆంధ్రభూమి" మదరాసు సం
లో "జనాభాలెక్కలు : అర
హ స్తలాఘవం" అనే శీర్షిక
ద ప్రచురింపబడిన వ్యాసము
"మద్రాసు పుట్టినప్పటినుండీ
న్ని కులాలు ఇక్కడ విస్తరించి
టూయున్నవి. ఆకులాలలో ము
ంగా పేర్కొనదగినవి గాజు
జె, లింగబలిజె, ఓడబలిజె, బె
, బోయి, బేరిశెట్టి, గొల్ల,
ంద్ర, ఉప్పరి, ఒడ్డెరి, వెలమ,
గుకుల, యేనాదిమున్నగు" తె
గుకులాలు యున్నట్లు వ్రాసి
యున్నారు.

వారిలో "ఓడబలిజ" కులము
రు యేయే స్తలములో యున్నా
వారు యేయే వృత్తులలో యు
న్నారో వారు యేయే గౌరవనా
ముతోగాని పౌరుషనామము
గాని వ్యవహరింపబడుచున్నా
, మీకు తెలిసియున్నయెడల
ందరిమొక్క యింటిపేర్లున్నూ,
డ్రస్సులతో సహా వ్రాయగలం
కు ప్రార్థిస్తూయున్నాను.

మరియు అరవభాషా వ్యామో
మునకు లోబడిన నెల్లూరు, చి
త్తూరు, చెంగల్పట్టు జిల్లాలలో
ని, ఆంధ్రరాజ్యలాంఛనమున
వైన మధుర, తంజావూరు, రా
నాథము జిల్లాలలోగాని, తదితర
క్షిణాత్య భాగములలోగాని,
క కాకతీయసీమ, రాయలసీమ
లలో వీ రెక్కడయున్నారో వ్రా
య ప్రార్థన.

మరియు వీరినిగురించి యేచరి
త్రకారులైనా తమ గ్రంథములలో
గాని, వ్యాసములలోగాని తడవి
యున్నట్లైన అట్టి గ్రంథముల, వ్యా
సముల పేర్లను వ్రాయవలెను.

నాకు తెలసియున్నంతమట్టుకు
చాలాకాలముక్రిందట మైసూరు
లోనో లేక దాని పరిసరములలోనో
అచ్చుకాబడిన 'గౌరీపుత్రచరిత్ర
ము'లో గాజులబలిజలను హెచ్చుగా
చెప్పి ఈకులమును నీచముగా వ్రా
సియున్నారు. **Mr. Thurston's "Castes and Tribes of Southern India"** లోకూడా ఈలాగు
ననే వ్రాసియున్నట్లు వినియున్నా
ను. కాని సుమారు 40 లేక 30
సంవత్సరముల క్రిందట కోయంబ
త్తూరులో, సేలము పగడాల నర
సింహులు నాయుడుగారిచే అచ్చొ
త్తింపబడిన "బలిజవంశపురాణ
ము"లో మాత్రము కొంచెము
గౌరవముగా వ్రాసియున్నను అన్ని
కులములను గుదిగ్రుచ్చి "అరవ
కదంబము" మోస్తరుగా ఈకుల
ములవారందరునూ కృష్ణదేవరా
యలు వారి విజయనగర రాజ్యము
కాలములో వారివారియొక్క కుల
వృత్తులను విజయనగరము రాజు
లకు చేసుకొనుచూ గౌరవముగా
పరిగణింపబడుచూ వచ్చిన బలిజ
జాతియేయని వ్రాసియున్నారు.

కనుక నావూహ యేమనగా
ఓడబలిజలు అనగా ఓడవ్యాపార
ముచేసి ద్వీపాంతరములవరకునూ
ఆంధ్రపతిభను తూర్పుతీరమునుండి
తీసుకొనివెళ్ళి చాటినవారని యు
న్నూ, వారు ఆకాలములో ఒక
ఉత్కృష్టమైన జాతివారుగా ఉండి
గౌరముగా జూడబడుచూవుండి

[౨౪౦-వ పేజీ ౧-వ కాలం.